31-1Pg1exHMNWJQEV.qxd:31-1Pg1exHMNWJQEV.qxd 1/1/02 7:09 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం fb.com/vaartha Digital

Published from Srikakulam ,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

31-1-2026 శనివారం సంపుటి: 31 సంచిక: 360 పేజీలు: 16 వెల: 6.50

ఇంధనశాఖలో 27 మందికి కారుణ్య నియామకాలు 3లో

శాంతి చర్చలకు జెలెన్‌స్కీని ఆహ్వానించిన రష్యా 5లో

# గ్రీన్ ఎనర్జీలో ఎపి నం.1



శుక్రవారం వార్డు, మండల స్థాయి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల తరగతుల్లో లోకేష్

## కూటమిని ఎవరూ విడదీయలేరు..

### వైఎస్సార్సీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి

### పార్టీనేతల శిక్షణ తరగతిలో మంత్రి లోకేష్

**విజయవాడ,జనవరి30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కూటమిని చీల్చేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నా విడదీయడం ఎవరి తరం కాదని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు.వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టడంతో పాటు వాటిని ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత తెలుగుదేశం కార్యకర్తలదేనని స్పష్టం చేశారు. ఎన్ని ఇబ్బందులు, కష్టాలు ఎదురైనా ఓర్పుతో, ఐక్యంగా దుష్ప్రచారాలను ఎదుర్కోవాలని సూచించారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. టౌన్, వార్డు, మండల స్థాయి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల >>2

**కుప్పం, జనవరి 30 ప్రభాతవార్త:** ప్రపంచదేశాలతో పోల్చితే భారతదేశం అభివృద్ధిలో ముందుకుసాగుతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. మూడు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా శుక్రవారం సాయంత్రం స్థానిక అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ప్రాంగణంలో 15కోట్లతో ఏర్పాటుచేసిన విద్యా చల్ అకాడమీ, లెర్నర్ అకామిడేషన్ సెంటర్, టీచర్ ట్రైనింగ్ శిక్షణ భవనాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రసంగించారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలనే లక్ష్యంతోనే విజన్ 2047, వికసిత్ భారత్ 2047 నినాదంతో ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. కొత్త ఆవిష్కరణలతోనే భవిష్యత్తు ఉంటుందన్నారు. అందుకు అనుగుణంగానే ఎపికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) క్వాంటం వ్యాలీ తీసుకువచ్చినట్లు చెప్పారు. రాష్ట్రానికి అన్ని టెక్నాలజీలు వచ్చాయన్నారు. టాటా ఇన్నోవేషన్ హబ్, డ్రోన్ సిటీ, స్పేస్ టెక్నాలజీలు తెచ్చామన్నారు. రాష్ట్రంలో ఈఏడాది నుంచే డ్రోన్ అంబులెన్స్‌లను సైతం తీసుకువచ్చేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. రాష్ట్రంలో రెన్యువబుల్ ఎనర్జీ తీసుకురావడం జరిగిందన్నారు. అలాగే గ్రీన్ ఎనర్జీ తయారీలో దేశంలోనే ఎపి నెంబర్‌వన్ రాష్ట్రంగా ఉందన్నారు.గ్రీన్ ఎనర్జీతో కరెంట్ ధరలు తగ్గుతున్నాయని ఇప్పటికే యూనిట్‌కు 38పైసలు తగ్గించామని ముందు మరింత తగ్గే అవకాశం ఉందని స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లాలోని శ్రీహరి కోట సమీపంలో ఐదువేల ఎకరాల్లో కమర్షియల్ పార్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు సృజనాత్మకత, >>2

ఈ యేడాది నుంచే డ్రోన్ అంబులెన్స్ సర్వీసులు
శ్రీహరికోట వద్ద 5వేల ఎకరాల్లో కమ్మర్షియల్ పార్కు
కొత్త ఆవిష్కరణలతోనే భవిష్యత్తు
కుప్పం పర్యటనలో సిఎం చంద్రబాబు



శుక్రవారం కుప్పంలో విద్యాసంస్థలను ప్రారంభించిన అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో అగస్త్యఫౌండేషన్ వ్యవస్థాపకుడు రామ్‌జీ రాఘవన్

## 14నే బడ్జెట్

### 11 నుంచి అసెంబ్లీ సమావేశాలు ఆరంభం

### నోటిఫికేషన్ విడుదల

**విజయవాడ.జనవరి 30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర బడ్జెట్ సమావేశాల నోటిఫికేషన్ ను ప్రభుత్వం విడుదల చేసింది. శాసనసభ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 11 నుంచి ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 11న ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. 14వ తేదీన ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టే యోచనలో ప్రభుత్వం ఉంది. అలాగే బీఏసీ సమావేశాల్లో పని దినాలను శాసనసభ, మండలి ఖరారు చేయనుంది. 2026- 27కు రాష్ట్ర బడ్జెట్ రూపకల్పనపై కసరత్తు మొదలైంది. అన్ని ప్రభుత్వ శాఖలు జనవరి నెలాఖరులోగా తమ బడ్జెట్ ప్రతిపాదనలు సమర్పించాలని ఆర్థికశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు అనుసరించాల్సిన మార్గదర్శకాలను సూచించింది. దీంతోపాటు 2025 26 అంచనాల సవరణ ప్రతిపాదనలు కూడా ఇవ్వాలని, అదే సమయంలో ఏ ప్రభుత్వ హెడ్ కింద ఎంతమొత్తం ఆదా అయ్యిందో ముందే గుర్తించాలని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటిదాకా వివిధ ఖాతాల కింద ఎంత ఖర్చు చేశారు? మిగిలిన మూడు నెలల్లో ఎంత ఖర్చుచేసే అవకాశముందో స్పష్టమైన అంచనాలతో సవరణలు ప్రతిపాదించాలని ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్ ఇప్పటికే ఉత్తర్వులిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యమిస్తోంది. ఇళ్ల నిర్మాణం, రహదారులు, ఇతర రవాణా సౌకర్యాల అభివృద్ధి, రక్షిత నీటికల్పన, విద్య, వైద్యం తదితర అంశాల్లో ప్రమాణాల మెరుగుదల, పారిశ్రామికీకరణ విస్తృతిని దృష్టిలో ఉంచుకొని మూలధన బడ్జెట్ ప్రణాళిక రూపొందించాలి. అలాగే పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యం, కేంద్ర ప్రాయోజిత పథకాలు, రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలో భాగంగా అమలయ్యే పథకాలు, నాబార్డ్, హడ్కో సాయంతో చేపడుతున్న పనుల గురించి వివరంగా సమర్పించాలి.




## కాలుష్యానికి కళ్లెం వేద్దాం



శుక్రవారం విశాఖలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న డి.సిఎం పవన్

### అధునాతన సాంకేతికతతో వ్యర్థాల నిర్వహణ చేపట్టాలి

### ఉత్తరాంధ్రలోనూ వ్యాపిస్తున్న కాలుష్యం

### గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టులో పారిశ్రామికవేత్తలు భాగస్వాములవ్వాలి

### విశాఖలో డి.సిఎం పవన్

**విశాఖపట్నం, జనవరి 30 ప్రభాతవార్త:** 'కాలుష్యం మన దైనందిన జీవితంలో అంతర్భాగంగా మారిపోయింది. రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే కొంత వరకు కాలుష్యాన్ని భరించక తప్పని పరిస్థితి. అయితే కాలుష్యాన్ని పూర్తి స్థాయిలో నివారించలేకపోయినా నిలువరించి నియంత్రించే ప్రయత్నం అయితే జరగాలి. ముఖ్యంగా పారిశ్రామికవాడల్లో కాలుష్య నియంత్రణపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలి' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ నిర్దేశించారు. పరిశ్రమలు కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలను తు.చ. తప్పక పాటిస్తూ జీవ వైవిధ్యానికి సహకరించాలని సూచించారు. నూతన సాంకేతికత సాయంతో వ్యర్థాల నిర్వహణ, గాలి నాణ్యత పెంపు తదితర చర్యలు తీసుకోవాలని తెలిపారు. శుక్రవారం సాయంత్రం విశాఖలోని ఓ ప్రైవేటు హోటల్‌లో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణం, కాలుష్య నియంత్రణ అంశంపై విశాఖ పరిసరాల్లోని పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశం అయ్యారు. పోర్టు నుంచి పారిశ్రామికవాడల వరకు యాజమాన్యాలు కాలుష్య నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ 'ఉత్తరాంధ్ర తీర ప్రాంతం ఎంత వేగంగా అభివృద్ధి చెందిందో అంతే వేగంగా ఇక్కడ గాలి నాణ్యత తగ్గుతూ వచ్చింది. గడచిన రెండేళ్ల కాలంలో పరిస్థితులు కాస్త మెరుగుపడినప్పటికీ పరవాడ పారిశ్రామికవాడ పరిధిలోని తాడి గ్రామం లాంటి చోట్ల పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. రసాయన పరిశ్రమలు వెదజల్లే కాలుష్యం కారణంగా తాడి గ్రామంలో ఇంటికొకరు చొప్పున క్యాన్సర్ బారిన పడిన దుస్థితి. చిన్నారుల్లో చర్మ వ్యాధులు, మహిళల్లో గర్భస్రావాలు, ఊపిరితిత్తుల వ్యాధులు ఆ ప్రాంతంలో సర్వసాధారణం అయిపోయాయి. అలాగే విశాఖ పోర్టు కాలుష్యం కూడా పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్యంపై దాడి >>2



## హోంగార్డు ఆస్తులు కోటాను కోట్లు!

### ఎసిబి తనిఖీల్లో బట్టబయలు

### విజయనగరం, విశాఖలో అధికారుల సోదాలు

**విజయనగరం, జనవరి 30 ప్రభాతవార్త ప్రతినిధి:** పోలీసు శాఖలో ఆయనో సాధారణ ఉద్యోగి. కనీసం కానిస్టేబుల్ కూడా కాదు. అంతకన్నా దిగువ ర్యాంకు ఉన్న హోంగార్డు మాత్రమే.కానీ ఏసీబీలో ఉద్యోగం ఆయన అవినీతి ఆలోచనలకు బీజం వేసింది. అవినీతి అధికారుల ఆచూకీ తెలుసుకొని వారి నిగ్గు తేల్చే అవినీతి నిరోధకశాఖలో ఆయనకు హోంగార్డుగా >>2

## గ్రూప్-1 తుది ఫలితాలు

### 87 నియామకాల జాబితా ప్రకటించిన ఎపిపిఎస్సీ

**విజయవాడ.జనవరి 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీగ్రూప్1 తుది ఎంపిక జాబితాను ఎట్టకేలకు ఏపీపీఎస్సీ విడుదల చేసింది. 87 గ్రూప్ 1 ఉద్యోగాల నియామకాల కోసం ఎంపికైన అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. వివిధ కేటగిరీల్లో పోస్టులకు ప్రాథమికంగా ఎంపిక చేసిన వారి హాల్‌టికెట్ నంబర్లతో కూడిన జాబితాతోపాటు ఈ ఉద్యోగాల భర్తీకి సంబంధించిన ఇతర వివరాలను అధికారులు వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. రిజర్వేషన్ రోస్టర్ కేసులో స్టే లేకపోవడం, న్యాయస్థానం ఆదేశాలకు లోబడి ఫలితాలు వెల్లడించేందుకు హైకోర్టు అనుమతించడంతో ఈ ఫలితాలను అధికారులు ప్రకటించారు.

**ఎంపిక జాబితా కోసం క్లిక్ చేయండి**

గ్రూప్1 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ 2023 డిసెంబరు 8న ప్రకటన విడుదల చేయగా 2024 మార్చి 17న ప్రిలిమ్స్ నిర్వహించింది. 2025 మేలో మెయిన్స్ నిర్వహించి, జూన్‌లో ఫలితాలు విడుదల చేసింది. జూన్ 23 నుంచి జులై 15 వరకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎట్టకేలకు నేడు(శుక్రవారం) రాత్రి తుది ఎంపిక జాబితాను వెలువరించింది.

**గ్రూప్-2 పరీక్షల తుది ఎంపిక జాబితా**

గ్రూప్2 పరీక్షల తుది ఎంపిక జాబితా (ఫైనల్ సెలెక్షన్ లిస్ట్)ను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మంగళవారం(2712026) రాత్రి పొద్దుపోయాక విడుదల చేసింది.మొత్తం 905 ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేయగా, ప్రస్తుతం 891 పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను వెల్లడించింది. గ్రూప్2లో క్రీడా కోటాకు సంబంధించి రెండు పోస్టులను రిజర్వ్ చేయాలని గతంలో హైకోర్టు ఆదేశాలు ఇచ్చినందున న్యాయస్థానాన్ని ఆశ్రయించిన అభ్యర్థులు ఇచ్చిన ఐచ్ఛికాల మేరకు ఎక్సైజ్ ఎస్సై, లా ఏఎస్ఓ పోస్టులను పక్కన పెట్టింది. ప్రకటించిన 891 పోస్టుల్లో హైకోర్టు తీర్పును అనుసరించి, హారిజంటల్ రిజర్వేషన్ కారణంగా 25 పోస్టుల్లో మార్పులు జరిగే అవకాశముంది. మిగతా 866 పోస్టుల్లో ఏ మార్పూ ఉండదు. ఇంకా ప్రకటించని 14 పోస్టుల్లో హైకోర్టు తీర్పుతో పక్కన పెట్టిన క్రీడా కోటా పోస్టులు 2 పోనూ 7 దివ్యాంగ, 5 రిజర్వేషన్ పోస్టులకు ఆయా కేటగిరీల్లో అభ్యర్థులు లేరు. అయితే గ్రూప్2లో 905 పోస్టుల భర్తీకి 2023 డిసెంబరు 7న ఏపీపీఎస్సీ ప్రకటన జారీ చేసింది. 2024 ఫిబ్రవరి 25న ప్రిలిమినరీ, 2025 ఫిబ్రవరి 23న మెయిన్ పరీక్షలు నిర్వహించారు. 2025 ఏప్రిల్ 4న ఫలితాలు వెల్లడించారు. క్రీడా కోటాకు సంబంధించిన కేసు హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున అభ్యర్థుల ఎంపిక జాబితా తయారీకి ఇన్నాళ్లుగా జాప్యం జరిగింది.



31-1Pg2exHNWMJQE.qxd:31-1Pg2exHNWMJQE.qxd 1/1/02 6:30 AM Page 1





శుక్రవారం విశాఖలో నిర్వహించిన అనకాపల్లి ఉత్సవ్‌లో కళాకారులతో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, మంత్రి కొల్లు రవీంద్ర, స్పీకర్ అయ్యన్నపాత్రుడు తదితరులు

# పర్యాటక హబ్‌గా అనకాపల్లి

**- అనకాపల్లి ఉత్సవ్‌లో మంత్రి దుర్గేష్**

**- ఉత్తరాంధ్ర సంస్కృతికి ఈ వేడుకలు అద్దంపడుతున్నాయని వెల్లడి**

**అనకాపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:** విశాఖ ఉత్సవ్‌లో భాగంగా అనకాపల్లి జిల్లా ముత్యాలమ్మపాలెం తీరంలో నిర్వహిస్తున్న 'అనకాపల్లి ఉత్సవ్' నిజమైన ప్రజా ఉత్సవంగా సాగుతోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఎంపి సిఎం రమేశ్, సహచర మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్‌లతో కలిసి పాల్గొన్న అనకాపల్లి ఉత్సవ్‌లో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్ ఆద్యంతం ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రకృతి ఒడిలో, సుందరమైన సముద్రతీరంలో జరుగుతున్న ఈ వేడుకలు ఉత్తరాంధ్ర ఆచారాలను, సంస్కృతీ సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పేలా దిగ్విజయంగా సాగుతున్నాయన్నారు. అనకాపల్లి జిల్లా ఏర్పాటు తర్వాత జరుగుతున్న తొలి భారీ పర్యాటక ఉత్సవం కావడంతో స్థానికుల్లో, పర్యాటకుల్లో మిన్నంటిన ఉత్సాహాన్ని ఆయన కొనియాడారు. జిల్లా ఏర్పాటు తర్వాత మొట్టమొదటిసారిగా ఇంత ఘనంగా ఉత్సవాలు నిర్వహించుకోవడం గర్వకారణమన్నారు. ముత్యాలమ్మపాలెం సముద్రతీరంలో వేడుకలు జరుపుకోవడం ఆనందం.

# కాలుష్యానికి కళ్లెం వేద్దాం

>> చేస్తోంది. పోర్టు పరిసరాల్లో బొగ్గు కాలుష్యం కారణంగా ఊపిరితిత్తుల వ్యాధులు, చర్మ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా పోర్టు అథారిటీ పరిధిలోని గ్రామాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంటుంది. అక్కడ నివశించే ప్రజలు ఎన్నో సందర్భాల్లో వారి సమస్యలు నా దృష్టికి తీసుకువచ్చారు. ఇలాంటి ఘటనలపై మానవతా దృక్పథంతో స్పందించి బాధిత ప్రజలకు అండగా నిలవాలి. పరిశ్రమలు నిబంధనలు పాటించవన్న భావన ఉందిరాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే పరిశ్రమలు రావాలి. అదే సమయంలో ఒక పరిశ్రమను స్థాపించాలి అంటే ఎన్నో సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకోవాలి. పరిశ్రమలు కాలుష్య నియంత్రణ వ్యవహారంలో నిబంధనలు సరిగా పాటించవన్న భావన ప్రజల్లో బలంగా ఉంది. అన్ని రకాల కాలుష్యాలకు ఉత్తరాంధ్రను డంపింగ్ ప్రాంతం చేశారని ఆ ప్రాంత ప్రజలు వాపోతూ ఉంటారు. పరిశ్రమలు వచ్చిన ప్రతిసారి ప్రజల్లో నిరక్ష్యాన్లికి గురవుతున్నామన్న భావన కూడా పెరిగిపోతోంది. పరిశ్రమల యాజమాన్యాలు సాటి మనుషుల పట్ల కనీస బాధ్యతతో స్పందించాల్సిన అవసరం ఉంది. పారిశ్రామికవాడల్లోని ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు చేయగలిగినంత చేయాలి.

# గ్రీన్ ఎనర్జీలో ఎపి నం.1

>> ఆవిష్కరణలు, టెక్నాలజీ, నాలెడ్జ్ వైపు దృష్టి సారించాలని సూచించారు. పిల్లలేదేశ భవిష్యత్తు అని పేర్కొన్నారు.

**తెలుగువారికే అత్యధిక ఆదాయం :** ప్రపంచంలో అధికంగా విదేశాల్లో భారతీయులకు ఆదాయం వస్తోందని అందులో అధికంగా ఉన్నది తెలుగువారేనని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. 1995లో ఇంటర్నెట్ విప్లవం వచ్చిందనిదాన్ని అందిపుచ్చుకున్నట్లు పేర్కొన్నారు. అదే సమయంలో ఉమ్మడి రాష్ట్రంలో అత్యధికంగా ఇంజనీరింగ్ కాలేజ్‌లు ఏర్పాటుచేశామన్నారు. అలాగే ఐటి సంస్థలను హైదరాబాద్‌కు తీసుకువచ్చామన్నారు. ఇండియాలోనే తొలిసారి వైజాగ్‌లో మెడ్‌టెక్ పార్కు, జీనోమ్ వ్యాలీ ఏర్పాటుచేశామన్నారు. కోవిడ్ సమయంలో భారత్ బయోటెక్ జీనోమ్ వ్యాలీలోనే కోవిడ్ టీకాలు తయారు చేయగా ప్రధాని నరేంద్రమోడీ దాదాపు వంద దేశాలకు సరఫరా చేశారన్నారు.

**కుప్పం ఓ ప్రయోగశాల :** కుప్పాన్ని తాను ఓ ప్రయోగశాలగా మార్చినట్లు సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఇప్పటికే కుప్పానికి భారీ పరిశ్రమలు వచ్చాయన్నారు. మరిన్ని పరిశ్రమలు సైతం వస్తున్నాయన్నారు. కుప్పానికి కృష్ణాజలాలు తీసుకువచ్చామని తద్వారా చెరువులు కళకళలాడుతున్నాయని పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టు నిర్మాణంతో పాటు కోలార్ మీదుగా గ్రీన్‌ఫీల్డ్ హైవే సైతం రానుందని పేర్కొన్నారు. కుప్పంలోని అగస్త్య ఫౌండేషన్‌ను దేశంలోనే ఓ ఉత్తమ ఇన్నోవేషన్ కేంద్రంగా మార్చుతామని ఈ ఫౌండేషన్ ఏర్పాటై పాతికేళ్లు పూర్తికావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వవిప్ కంచర్ల శ్రీకాంత్, చిత్తూరు ఎంపి దగ్గుమళ్ల ప్రసాదరావు, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, కడ పి.డి. వికాస్ మర్మత్, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, ఆర్టీసీ వైస్‌చైర్మన్ పిఎస్ మునిరత్నం, టిడిపి జిల్లా అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి, పికెఎం ఉడా ఛైర్మన్ బిఆర్ సురేష్‌బాబు, అగస్త్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామ్‌జీ రాఘవన్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కూటమిని ఎవరూ విడదీయలేరు..

>> కోసం నిర్వహించిన 11వ శిక్షణ తరగతుల్లో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ పాల్గొన్నారు. పార్టీ క్యాడర్ సమన్వయంతో పాటు సిద్ధాంతాలకు కట్టుబడి పని చేయాల్సిన అవసరం ఉందని లోకేశ్ స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీ హయాంలో కలియుగ దైవం శ్రీవెంకటేశ్వరస్వామి, టీటీడీ ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిందని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. చేయకూడని పాపాలు చేసి ఇప్పుడు తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. 2014- 19 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసినా వాటిని ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లడంలో వెనుకబడ్డామని గుర్తు చేశారు. అదే అప్పటి ఓటమికి ప్రధాన కారణమన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను ప్రజలకు నేరుగా వివరించాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందని తెలిపారు. ఇకపై అభివృద్ధితో గురించి విస్తృతం ప్రచారం చేయాలన్నారు. ఇదే సమయంలో ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలతో రాజకీయాలు చేసే శక్తులను ధీటుగా ఎదుర్కోవాలని స్పష్టం చేశారు. కూటమి నాయకుల మధ్య సఖ్యత అత్యంత ముఖ్యమని లోకేశ్ వ్యాఖ్యానించారు. పార్టీ నాయకులు అలగడం తగదని, ప్రతి ఒక్కరి కష్టాన్ని పార్టీ తప్పకుండా గుర్తిస్తుందని భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ ఒక కుటుంబం అని, కుటుంబంలో సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకుంటే పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. మరోవైపు పార్టీ బలోపేతం కోసం తాను ఓ కార్యకర్తలా కృషి చేస్తున్నానని లోకేశ్ అన్నారు. పనిచేసే కార్యకర్తలనే పార్టీ ప్రోత్సహిస్తుందని వెల్లడించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు రావాలని లోకేశ్ సూచించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు పొలిట్ బ్యూరో స్థాయికి వచ్చేలా సంస్కరణలకు శ్రీకారం చుట్టామని అన్నారు. కింద నుంచి పై స్థాయి వరకు కూడా యువతకు పార్టీలో ప్రాధాన్యం ఎంతో అవసరమని తెలిపారు. జనాభా దామాషా ప్రకారం పదవుల్లో అన్ని కులాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని, అలానే మహిళలకు 33 శాతం పదవులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని మంత్రి లోకేశ్ వెల్లడించారు. సంక్షేమం అభివృద్ధికి చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్ అయితే టీమ్ 11కోడి కత్తి, కల్తీ నెయ్యి, కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్ అని లోకేశ్ విమర్శించారు. ఇచ్చిన హామీలు అన్నీ ఓ పద్ధతి ప్రకారం నెరవేర్చుతూ ముందుకెళ్తున్నామని, అలానే చేసిన పనులు చెప్పుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని తెలిపారు.



మహాత్మునికి నివాళిని అర్పిస్తున్న సిఎం చంద్రబాబు

# మహాత్మునికి సిఎం చంద్రబాబు నివాళి

**విజయవాడ,జనవరి30,ప్రభాతవార్తప్రతినిధి:** మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘనంగా నివాళులర్పిస్తూ "ఎక్స్" వేదికగా ట్వీట్ చేశారు. అహింసను పరమధర్మంగా చెప్పిన మహాత్ముడు ప్రాతఃస్మరణీయుడని అన్నారు. ఆయన బోధనలు నేటికీ అనుసరణీయమని అన్నారు. జాతిపితకు మరొక్కసారి ఘన నివాళి అర్పిస్తున్నానని సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. గుంటూరు పర్యటనకు వెళ్ళడానికి ముందు ఉండవల్లిలోని తన నివాసగృహంలోని మహాత్ముని చిత్రపటానికి సీఎం చంద్రబాబు పూల మాలలు వేసి నివాళులర్పించారు. జాతిపితకు మంత్రి నారా లోకేష్ నివాళి సత్యం, అహింసలే ఆయుధాలుగా దేశానికి స్వాతంత్ర్య సముపార్జించిన జాతిపిత మహాత్మాగాంధీ వర్థంతి సందర్భంగా విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించారు. అహింస అనే ఆయుధంతో సూర్యడస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి భరతమాత దాస్యశృంఖలాల నుంచి విముక్తి కలిగించిన మహోన్నతుడు మహాత్మాగాంధీ అని కొనియాడారు. 20వ శతాబ్దంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన వ్యక్తుల్లో మహాత్మాగాంధీ ఒకరని, తాను నమ్మిన సిద్ధాంతాలను ఆచరించి చూపారని, భారతదేశంపై చెరగని ముద్ర వేశారన్నారు. దేశానికి స్వాతంత్ర్య ఫలాలు అందించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం కృషిచేద్దామని మంత్రి లోకేష్ అన్నారు.

# ఎపి జైళ్ల శాఖ డిజి అంజనీకుమార్ నేడు పదవీ విరమణ

**వైజాగ్‌లో ఘనంగా సన్మానించిన జైళ్ల శాఖ**

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** ఎపి జైళ్ల శాఖ డిజి అంజనీ కుమార్ ఆయన సతీమణి వసుంధర సిన్హా (ముంబాయి ఐటి కమిషనర్)కు వైజాగ్‌లో శుక్రవారం ఆ రాష్ట్ర జైళ్ల శాఖ ఘనంగా సన్మానించింది. శనివారం నాడు ఆయన పదవీ విరమణ చేయనున్న సందర్భంగా జైళ్ల శాఖ అంజనీ కుమార్ దంపతులకు ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సన్మాన సభలో జైళ్ల శాఖతో పాటు ఎపి పోలీసు శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉమ్మడి ఎపి క్యాడర్‌కు చెందిన అంజనీ కుమార్ 1990 బ్యాచ్ ఐపిఎస్ అధికారి. ఉమ్మడి ఎపిలోని అనేక చోట్ల ఆయన పనిచేశారు. రాష్ట్ర విభజన తరువాత ఎపి కేడర్‌కు కేటాయించినా కొన్ని కారణాల వల్ల తెలంగాణలో చేరారు. ఈ క్రమంలోనే అంజనీ కుమార్ హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా, ఎసిబి డిజిగా సేవలదించి తెలంగాణకు డిజిపిగా పనిచేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికల కమిషన్ ఆయనను ఆకస్మికంగా బదిలీ చేసి రోడ్ సేఫ్టీ విభాగం డిజిపిగా నియమించింది. అనంతరం కేంద్ర ప్రభుత్వం ఎపికి కేటాయించగా ఏడాదిన్నర క్రితం ఆ రాష్ట్ర సర్వీసులో చేరి జైళ్ల శాఖ డిజిగా చేరారు. ముక్కుసూటి వ్యక్తిగా పనిచేసే అధికారిగా ఆయనకు పేరుంది. ఎక్కడ పనిచేసినా నిక్కచ్చి గా వ్యవహరించడం ఆయన ప్రత్యేకత. తెలంగాణ డిజిపిగా పనిచేసిన సమయంలో ఎన్నికలు సాఫీగా జరిగేందుకు ఆయన తనదైన శైలిలో వ్యవహ రించారు. 36 ఏళ్ల సుధీర్ఘ సర్వీసులో ఆయనకు అనేక అవార్డులు, కేంద్ర ప్రభుత్వం నుంచి రివార్డులు, పోలీసు పతకాలు అందాయి.




వైజాగ్‌లో ఎపి జైళ్ల శాఖ డిజి అంజనీ కుమార్, ఆయన సతీమణి వసుంధర సిన్హాలకు సన్మానం జరిగిన దృశ్యం

# ఐగాట్ కర్మయోగి పోర్టల్‌లో ఎపి జాతీయ రికార్డు

**- కోటికి పైగా ఎన్‌రోల్‌మెంట్లు పూర్తి చేసిన తొలి రాష్ట్రంగా ఘనత: సిఎం చంద్రబాబు - ప్రభుత్వ ఉద్యోగుల నిబద్ధతను కొనియాడిన ముఖ్యమంత్రి - పిఎం స్వనిధి కింద 3.42 లక్షల కుటుంబాలకు.. 978 కోట్లు పంపిణీ**

**విజయవాడ.జనవరి30,ప్రభాతవార్తప్రతినిధి:** ఐగాట్ కర్మయోగి పోర్టల్‌లో ఆంధ్రప్రదేశ్‌సరికొత్త జాతీయ రికార్డు సృష్టించింది. దేశంలో కోటి కోర్సుల దరఖాస్తులను పూర్తిచేసిన తొలి రాష్ట్రంగా ఏపీ నిలిచింది. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఈ విజయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఈ పోర్టల్‌లో కోటికి పైగా ఎన్‌రోల్‌మెంట్లు, 80 లక్షలకు పైగా కోర్సులు పూర్తయ్యాయని.. 4,290 కోర్సుల ద్వారా ఇది సాధ్యమైందని సీఎం పేర్కొన్నారు." శుభవార్త ఐగాట్ కర్మయోగి పోర్టల్‌లో ఆంధ్రప్రదేశ్ సరికొత్త రికార్డు సృష్టించింది. ఇందులో కోటికి పైగా దరఖాస్తులు వచ్చాయి. 80 లక్షలకు పైగా కోర్సులకు శిక్షణ పూర్తైంది. మొత్తం 4,290 కోర్సుల ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు నైపుణ్యాభివృద్ధి పొందారు. ఇది ప్రభుత్వ ఉద్యోగుల నిరంతర అభ్యాసం పట్ల బలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తోంది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ(ఏపీఎస్‌డిపి) ఆధ్వర్యంలో సమర్థవంతంగా ఈ కర్మయోగి కార్యక్రమం అమలవుతోంది. నైపుణ్యంతో కూడిన భవిష్యత్తు వైపు ఆంధ్రప్రదేశ్ అడుగులు వేస్తోంది"అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. మరో ట్వీట్‌లో ఈ 30 ఏళ్లలో ప్రపంచంలో ఎంతో అభివృద్ధి జరిగింది. టెక్నాలజీలో మార్పులు వచ్చాయి. నాడు ఐటీ నేడు ఏఐ వచ్చింది. ఉద్యోగ అవకాశాలు పెంచుతున్నాం. అమెరికాలో సిలికాన్ వ్యాలీ ఉంది. మరి ఇండియాలో ఏముంది అని అడిగే వారి కోసం అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఉంది అన్నది సమాధానమన్నారు. ఆనాడు సైబరాబాద్ కట్టాం..నేడు క్వాంటమ్ వ్యాలీకి శ్రీకారం చుట్టాం. ఒకప్పుడు కరెంటు ఉండేది కాదు...ఇప్పుడు ఇంటిపైనే కరెంటు తయారు చేసుకుంటున్నాం. అందుకే నేను ప్రోజ్యూమర్ అనే కొత్త కాన్సెప్ట్ తెచ్చాం. అసెంబ్లీలో కరెంటు గురించే గంటల కొద్దీ చర్చలు జరిగేవి. అందుకే నాడు విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చాం. విద్యుత్ రంగంలో మన దేశం నెంబర్ వన్ గా ఉండటం గర్వ కారణం. అమెరికాలోనూ కూడా నాలుగు గ్రిడ్ లు ఉన్నాయి. ప్రపంచంలో సింగిల్ పవర్ గ్రిడ్ ఉండే ఏకైక దేశం మనదే. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజీకి శ్రీకారం చుడుతున్నాం. ఇంకో పదేళ్లలో గుంటూరు సహా అమరావతి రూపురేఖలు ఎలా ఉంటాయే చూస్తారు. గుంటూరు, మంగళగిరి, విజయవాడ కార్పొరేషన్లు కలిసిపోతాయి. గుంటూరు కు182 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు వస్తుంది. రెన్యువబుల్ ఎనర్జీతో పొల్యూషన్ అనేది ఉండదు. 1995లో నేను ఐటీని ప్రమోట్ చేశాను. 2000లో బయో టెక్నాలజీ ప్రమోట్ చేశాను. జీనోమ్ వ్యాలీకి భూములిచ్చాం. కొవిడ్ వ్యాక్స్ న్ భారత్ బయోటెక్ జినామ్ వ్యాలీ నుంచి తయారుచేసింది. ప్రజల ఆరోగ్యం కోసం సంజీవని పేరుతో కొత్త ప్రాజెక్టు తెస్తున్నాం. గేట్స్ ఫౌండేషన్ సహకరించేందుకు ముందుకొచ్చింది. కుప్పం నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేశాం. 70 వేల మందికి క్లీనిక్ టెస్టులు చేశాం. చిత్తూరు జిల్లాలో స్కీనింగ్ పరీక్షలు చేస్తున్నాం. ఈ ఏడాదిలోనే 28 జిల్లాలు పూర్తిగా సంజీవని ప్రాజెక్టులో భాగంగా డిజిటల్ హెల్త్ రికార్డులు చేయడమే కాకుండా 72 లక్షలమంది రోగుల డేటా తీసుకుంటున్నాం. ఎవరి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది, క్యాన్సర్, న్యూరో సమస్యలపై దృష్టి పెట్టాం. కార్పొరేట్ ఆస్పత్రులు ఫైవ్ స్టార్ హోటళ్లను మించాయి. చికిత్స ఖర్చు కంటే రూమ్ ఖర్చే ఎక్కువవుతోంది. ఈ 2026లోనే డ్రోన్ అంబులెన్స్ తీసుకురావాలని అనుకుంటున్నాం. పీఎం స్వనిధి కింద 3.42 లక్షల కుటుంబాలకు 978 కోట్లు పంపిణీచేసామని వివరించారు.. మూడు నగరాల్లో తృప్తి క్యాంటీన్లు, 2,673 ఉద్యోగ అవకాశాలతో 18 జాబ్ మేళాలు, మరియు ఆటో డ్రైవర్ సేవాలో పథకం కింద ..436 కోట్ల వ్యయంతో 2.90 లక్షల ఆటో, టాక్సీ మరియు మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి ..15,000 ఆర్థిక సహాయం అందించబడింది. సామాజిక న్యాయం కేంద్రంగా ఉంది. వెనుకబాటుతనం ఆధారంగా ఎస్సీ ఉప వర్గాల మధ్య సమాన రిజర్వేషన్లు కల్పించడానికి ఎస్సీ ఉపవర్గీకరణ చేపట్టబడింది. షెడ్యూల్డ్ కులాల కోసం ఆర్థిక సహాయం గణనీయంగా పెరిగింది 2019-24 మధ్య సంవత్సరానికి సగటున ..70 కోట్ల నుండి 2024-26లో సంవత్సరానికి ..115 కోట్లకు పెరిగింది. అదనంగా, 11.44 లక్షల మంది ఎస్సీ పెన్షనర్లకు ..3,938.75 కోట్లు విడుదల చేయబడ్డాయి, హాస్టళ్ల మరియు గృహ నిర్మాణంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టబడ్డాయి. 2025-26 సంవత్సరానికి, 20,692 మంది లబ్ధిదారులకు స్థిరమైన జీవనోపాధిని కల్పించడానికి ఎస్సీ ఆర్థిక సహాయ పథకాల కింద ..341 కోట్లు కేటాయించ బడ్డాయి. వెనుకబడిన తరగతుల విషయాని కొస్తే, ప్రభుత్వం ఆర్థిక సాధికారత మరియు సామాజిక గౌరవానికి కట్టుబడి ఉంది. బీసీ సహకార ఆర్థిక సంస్థ ద్వారా ఈ సంవత్సరం ..11,620 కోట్లు మళ్లించబడ్డాయి. శాసన సభలలో బీసీలకు 33 రిజర్వేషన్‌తో ప్రాతి నిధ్యం బలోపేతం చేయబడింది మరియు స్థానిక సంస్థలు మరియు నామినేటెడ్ పదవులలో 34 రిజర్వేషన్‌ను అమలు చేయ డానికి చర్యలు తీసుకుంటున్నారు. విద్య కోసం, ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ..686.64 కోట్లు మరియు పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం..420.74 కోట్లు విడుదల.




# హోంగార్డు ఆస్తులు కోటాను కోట్లు!

>> అవకాశం రావడంతో ఆయన పంట పండింది. ఒక నెల కాదు. , ఒక సంవత్సరం కాదు... ఏకంగా 15 సంవత్సరాల పాటు ఏసీబీ కార్యాలయంలో హోంగార్డుగా విధులు నిర్వర్తించారు. అవినీతి అధికారులపై వస్తున్న ఫిర్యాదుల సమాచారాన్ని చాకచక్యంగా తెలుసుకొని మరో కంటికి తెలియకుండా నేరుగా సదరు అవినీతి అధికారులతోనే మాట్లాడి బేరం పెట్టుకునేవాడు. ముందస్తు సమాచారం ఇవ్వడం ద్వారా వారిని అప్రమత్తం చేయడం, వారి నుంచి భారీ మొత్తంలో లక్షలాది రూపాయలను గుంజడం అలవాటు చేసుకున్నాడు. ఈ క్రమంలో కోట్లాది రూపాయల అక్రమ ఆస్తులను పోగేసుకున్నాడు. సదరు హోంగార్డు నెట్టి శ్రీనివాసరావు కదలికలను, వ్యవహార శైలిని అనుమానించిన అధికారులు ఆరు నెలల క్రితం ఆయనను ఏసీబీ నుంచి జిల్లా పోలీస్ కార్యాలయానికి పంపించేశారు.

## వారం - వర్జ్యం

31-01-2026, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం, శ్రావణ కార్తె
త్రయోదశి ఉ.8.26, చతుర్దశి తె.5.41
పునర్వసు రా.1.35
వర్జ్యం : ఉ.9.03-10.33
దు.ఉ.6.39-8.13
శుభసమయం : ఉ.8.30-9.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** విలువైన వస్తు భద్రతపట్ల తగు జాగ్రత్తలు అవసరం. నిర్మొహమాటంగా త్రోసిపుచ్చండి. శ్రమ అధికం.

**వృషభం:** ఇబ్బందికరంగా పరిణమిస్తాయని మీరు భావించిన అంశాలను ఎంత మాత్రంగా పరిగణనలోనికి తీసుకోకండి.

**మిథునం:** దూరప్రాంతంలో వున్న మిత్రుల నుండి శుభవార్తలు అందుకుంటారు. ఋణాలు తీరి ఊరట చెందుతారు.

**కర్కాటకం:** సహోద్యోగులతో ఏర్పడిన అభిప్రాయ భేదాలు తొలుగుతాయి. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారాలలో భాగస్వాముల పాత్ర నామమాత్ర మవుతుంది. వ్యాపారాలు లాభిస్తాయి.

**కన్య :** కర్త, కర్మ, క్రియ అన్ని మీరే అయి నడిపిస్తారు. రాజకీయ పరమైన అంశాలు అమితంగా ఆకర్షిస్తాయి.

**తుల :** మీలోని మంచితనాన్ని పదిమందీ గుర్తించాలని ఆరాట పడతారు. అందుకు తగిన ప్రయత్నాలు చేస్తారు.

**వృశ్చికం:** శత్రువులు సైతం మిత్రులుగా మారతారు. భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** గృహాలంకరణకు, ఆరోగ్యానికి ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మకరం :** సోదరుల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతులు, స్థానమార్పులు.

**కుంభం:** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. కొత్త విద్యలపై ఆసక్తి చూపుతారు.

**మీనం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వీసా, పాస్‌పోర్ట్స్ వంటి అంశాలు సానుకూల పడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కాకినాడలో 60 పడకల కోరమాండల్ ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి లోకేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 30(ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం వలసపాకల బీచ్ రోడ్డులో కోరమాండల్ ఎరువుల కర్మాగారం ఆధ్వర్యంలో అత్యాధునిక వసతులతో ఏర్పాటుచేసిన 60 పడకల ఆసుపత్రి నూతన భవనాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా ఆసుపత్రి ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు కోరమండల్ ఇంటర్నేషనల్ నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం 60 పడకల ఇంటిగ్రేటెడ్ కోరమాండల్ హాస్పటల్ నూతన భవనాన్ని రిబ్బన్ కట్ చేసి మంత్రి ప్రారంభించారు. ఆసుపత్రి భవనం మొత్తం కలియతిరిగి వసతులను పరిశీలించారు. కార్పోరేట్ సామాజిక బాధ్యత కింద కోరమాండల్ సంస్థ గత కొన్నేళ్లుగా అవుట్ పేషంట్ హాస్పిటల్ ను నిర్వహిస్తోంది. కాకినాడ, తూర్పు గోదావరి, కోనసీమ జిల్లాల నుంచి ఏడాదికి 1.2 లక్షల మందికి పైగా రోగులకు సేవలందించడం జరుగుతోంది. మొదటి దశలో ఆసుపత్రి అభివృద్ధికి రూ.8 కోట్లు వెచ్చించారు. రెండో దశలో ప్రస్తుతం రూ.32 కోట్లు వెచ్చించి ఇన్ పేషంట్ సదుపాయాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్ఎమ్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఎం.ఏ అలగప్పన్, ఎండీ, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్.శంకరసుబ్రహ్మణ్యన్, ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ అరుణ్ అలగప్పన్, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ డైరెక్టర్ వి.నారాయణన్ తో పాటు ఎంపీ సానా సతీష్, మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు, పంతం వెంకటేశ్వరరావు, రాజమండ్రి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



కోరమండల్ ఆసుపత్రి ప్రారంభిస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

# నెయ్యి టెండర్లలోనూ నిబంధనల ఉల్లంఘన

**- లడ్డూలలో నెయ్యి కల్తీని బహిర్గతం చేసిన సిట్ - మైక్రోడిఎన్ఏ పరీక్ష తప్పనిసరిగా చేయాలి - టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు**



**తిరుమల,జనవరి 30ప్రభాతవార్తప్రతినిధి:** 2019-24 మధ్యకాలంలో తిరుమలకు స్వచ్ఛమైన ఆవునెయ్యి సరఫరా చేసే అంశంలో నెయ్యి కొనుగోలు టెండర్ల ప్రక్రియలో నిబంధనలు ఉల్లంఘించారని ,కొందరికి లాభం చేకూర్చేలా అప్పటి పాలకమండలి ,అధికారులు నిబంధనలను మార్చారని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. కల్తీనెయ్యి సరఫరా చేశారని సిబిఐ సిట్ అధికారులు ఛార్జిషీట్‌లో ఆధారాలతో దాఖలు చేసినా, దానిపై వైసిపి నాయకులు వాస్తవాలకు విరుద్ధంగా ప్రచారం చేయడం దారుణమన్నారు. నెయ్యినాణ్యతపై తుది నిజాలు వెలుగులోకి రావాలంటే మైక్రో డిఎన్ఎ పరీక్ష తప్పనిసరిగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో, అప్పటి వైసిపి టిటిడి బోర్డు హయాంలో తిరుమలకు కల్తీనెయ్యి జరిగిందనేది సిట్ ఛార్జిషీట్‌లో పేర్కొందన్నారు. అయితే ఈ తప్పుడు పనులు చేసి ఈ పాపం కేసులో తప్పించుకునేందుకు వైసిపి పెద్దలు పలు రకాల ఆరోపణలతో, వాస్తవాలను వక్రీకరించి మాట్లాడటం మంచిది కాదన్నారు. వైసిపి నాయకుల తీరు, వ్యాఖ్యలపై శుక్రవారం సాయంత్రం తిరుపతిలోని పద్మావతి అతిథిగృహంలో బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, పనబాకలక్ష్మి, సి.దివాకర్‌రెడ్డి, నరేశ్‌కుమార్‌తో కలసి ఛైర్మన్ బిఆర్‌నాయుడు మీడియా సమావేశం నిర్వహించారు.

అసలు నెయ్యి కల్తీ జరగలేదని చెప్పడం వాస్తవం కాదన్నారు. సిట్ చార్జిషీట్‌లో కల్తీజరిగిందనేది స్పష్టంగా నమోదు చేశారని, అసలు వైసిపి బోర్డు పెద్దలు నెయ్యి కొనుగోలు టెండర్ల ప్రక్రియనే మార్చేశారని వెల్లడించారు. సరైన సామర్థ్యం లేని డెయిరీలకు. సంస్థలకు నెయ్యి టెండర్లు అప్పగించడమే పెద్ద నేరమన్నారు. సుమారు 250కోట్ల రూపాయలతో 60లక్షల కిలోల కల్తీనెయ్యి కొనుగోలు జరిగిందన్నారు. నెయ్యినాణ్యతను పరీక్షించిన ఎన్‌డిడిబి జంతు కొవ్వు ఉందని నివేదిక ఇచ్చిందని ఛైర్మన్ నాయుడు మరోసారి వెల్లడించారు.

31-1Pg7exHMNWJQE.qxdO/P:31-1Pg7exHMNWJQE.qxd 1/1/02 6:36 AM Page 1





ఉచిత కంటి శస్త్రచికిత్స మొబైల్‌బస్సు యూనిట్లను ప్రారంభించిన మంత్రి

## గుండ్రా సతీష్‌రెడ్డి సేవలు అభినందనీయం

### రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

అనంతసాగరం(నెల్లూరు), జనవరి 30 ప్రభాతవార్త: పేదలకు మెరుగైన కంటి చూపు అందించడమే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్‌రెడ్డి చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అనంతసాగరం మండలంలోని సోమశిలలో గుండ్రా సతీష్‌రెడ్డి నేతృత్వంలో హెల్పింగ్ హార్ట్స్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి శస్త్ర చికిత్స మొబైల్ బస్సు యూనిట్లను మంత్రి ఆనం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకర్ నేత్రాలయ ఆధ్వర్యంలో సోమశిలలోనే మూడురోజులపాటు పేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి చూపు అందించేలా ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. ఇటీవల ఆత్మకూరులో గుండ్రా సతీష్‌రెడ్డి సహకారంతో నిర్వహించిన మెగా జాబ్‌మేళా ద్వారా సుమారు 600మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు పొందడం సంతోషకరమన్నారు. మెట్టప్రాంత అభివృద్ధికి సతీష్‌రెడ్డి చేస్తున్న సేవలు అమోఘమని మంత్రి ఆనం ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ పావని, తాళ్ళూరి గిరినాయుడు, స్థానిక నేతలు రమణారెడ్డి, లక్ష్మిరెడ్డి, విజయనర్సింగ్ రెడ్డి, శంకర్ నేత్రాలయ సభ్యులు రంజిత్, వైద్యులు గజేంద్రకుమార్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాదికి జాబ్ క్యాలెండర్!

**వివిధ శాఖల్లోని ఖాళీల సేకరణ**

విజయవాడ, జనవరి 30 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు ప్రభుత్వం తీపికబురు అందించేందుకు సిద్ధమవుతోంది. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న జాబ్ క్యాలెండర్‌ను ఉగాది నాటికి విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకుని కసరత్తు ముమ్మరం చేసింది. దీని కోసం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీల వివరాలను సేకరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.ప్రతి ఏటా ప్రభుత్వ శాఖల్లోని ఖాళీలను గుర్తించి, వాటి భర్తీకి జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా ప్రస్తుతం అన్ని శాఖల నుంచి ఖాళీల జాబితాను తెప్పించుకుంటోంది. అయితే, కొత్త ఉద్యోగాల భర్తీ వల్ల ప్రభుత్వ ఖజానాపై పడే ఆర్థిక భారాన్ని కూడా జాగ్రత్తగా అంచనా వేస్తున్నారు. ఈ ప్రక్రియ మొత్తం పూర్తయ్యాకే జాబ్ క్యాలెండర్‌పై తుది ప్రకటన చేయనున్నారు. ఇటీవల 16 వేల టీచర్.. 6 వేల కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రభుత్వం భర్తీ చేసింది.

గతంలో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులతో పాటు 6 వేల కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేసింది. ఇప్పుడు కొత్త జాబ్ క్యాలెండర్‌ను పకడ్బందీగా రూపొందించి, వీలైనంత త్వరగా నియామక ప్రక్రియ చేపట్టాలని యోచిస్తోంది. గతేడాది జాబ్ క్యాలెండర్ వస్తుందని భావించినా అది కార్యరూపం దాల్చలేదు. అయితే ఈసారి మాత్రం ఉగాది నాటికి నిరుద్యోగుల నిరీక్షణకు తెరదించుతూ ప్రభుత్వం ఓ స్పష్టమైన ప్రకటన చేస్తుందని సమాచారం. దీనిపై త్వరలోనే పూర్తిస్థాయి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# రాష్ట్రానికి మరో నాలుగు డొమెస్టిక్ ఎయిర్‌పోర్టులు

విజయవాడ, జనవరి 30 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీలో మరో నాలుగు కొత్త డొమెస్టిక్ విమానాశ్రయాల ఏర్పాటు కానున్నాయి. తాడేపల్లిగూడెంలో కొత్త ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు అవకాశాలపై అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లు కేంద్రం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయమంత్రి మురళీధర్ మోహోల్ సమాధానమిచ్చారు. ఈ నెలలోనే ఏపీ ప్రభుత్వం నుంచి ఈ అభ్యర్థన అందిందని, విమానాశ్రయానికి అవసరమైన స్థల వివరాలను కూడా ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ)కు అందజేసిందని ఆయన వివరించారు. రాష్ట్రంలోని మరో మూడు ప్రాంతాల్లో విమానాశ్రయాల ఏర్పాటుకు సంబంధించి ప్రాథమిక అధ్యయనాలు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి తెలిపారు. కుప్పం, శ్రీకాకుళం, ఒంగోలులో ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి ఏఏఐ ఇప్పటికే అధ్యయనం పూర్తి చేసిందన్నారు. ఈ మూడు విమానాశ్రయాల నిర్మాణానికి అవసరమైన భూమి అనుమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్స్ విధానం కింద పౌరవిమానయాన శాఖకు ప్రతిపాదనలు పంపిందని, అవి ప్రస్తుతం పరిశీలనలో ఉన్నాయని మురళీధర్ మోహోల్ పేర్కొన్నారు. మరోవైపు రాజమండ్రి ఎయిర్‌పోర్టులోని కార్గో టెర్మినల్ పూర్తి స్థాయిలో వినియోగంలో లేదని కేంద్రం స్పష్టం చేసింది. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ప్రశ్నకు మంత్రి బదులిస్తూ.. ఏటా 17,200 టన్నుల సామర్థ్యం ఉన్న ఈ టెర్మినల్ నుంచి 202425లో కేవలం 25 టన్నుల సరుకు మాత్రమే రవాణా అయిందని (0.15 వినియోగం) తెలిపారు. ఈ కారణంగా అక్కడ అదనపు కార్గో సౌకర్యాలు కల్పించే ఆలోచన లేదన్నారు.

**ఏపీలో భారీగా పెరిగిన టోల్ ట్యాక్స్ వసూళ్లు**

ఏపీలో టోల్ ట్యాక్స్ వసూళ్లు గణనీయంగా పెరిగాయని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లోక్‌సభలో వెల్లడించారు. రాష్ట్రంలో 2023లో రూ.3,402 కోట్లు, 2024లో రూ.3,495 కోట్లు వసూలు కాగా, 2025లో ఆ వసూళ్లు రూ.4,126 కోట్లకు చేరినట్లు ఆయన తెలిపారు.



ఖేలో ఇండియా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మయాంక్ శ్రీవాస్తవతో క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

# క్రీడల అభివృద్ధికి మద్దతివ్వండి

### ఖేలో ఇండియా, శాయ్‌కు మంత్రి రాంప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి

### సానుకూలంగా స్పందించిన డిడిజి మయాంక్ శ్రీవాస్తవ

విజయవాడ, జనవరి 30 ప్రభాతవార్త ప్రతినిధి: క్రీడల పట్ల ఉన్నత తపనతో రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి దిశగా కార్యాచరణ చేపడుతున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఖేలో ఇండియా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మయాంక్ శ్రీవాస్తవని ఢిల్లీలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర క్రీడా రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అంశాలపై విస్తృతంగా చర్చించారు. మహిళా క్రీడాకారుల ప్రోత్సాహం కోసం 'అస్మిత' పథకం కింద ప్రతి జిల్లాలో మహిళల అథ్లెటిక్స్ నిర్వహణ, ఎస్ఏఐ నిధులతో జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడ పోటీలు, ప్రతి ఆదివారం 'సండే ఆన్ సైకిల్' ఫిట్‌నెస్ కార్యక్రమాలు, కోచ్‌ల సంఖ్య పెంపు, క్రీడా బడ్జెట్ పెంపు వంటి ప్రతిపాదనలను మంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు ఎస్ఏఐ నుంచి మరింత ప్రత్యేక దృష్టి, సహకారం అందించాలని మంత్రి కోరగా, ఈ ప్రతిపాదనలకు మయాంక్ శ్రీవాస్తవని సానుకూల స్పందించారు. రాష్ట్రం క్రీడల అభివృద్ధికి తగినంత సహాయసహకారాలు అందిస్తామని రాష్ట్రంలో పర్యటిస్తామని మంత్రికి తెలిపారు.

**కడప- రాయచోటి రహదారి విస్తరణకు కేంద్రానికి విజ్ఞప్తి**

ఈ క్రమంలోనే తాజాగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి పైన న్యూఢిల్లీలోని ట్రాన్స్ పోర్ట్ భవన్‌లో కేంద్ర రవాణా ఉన్నతాధికారులతో రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమావేశమయ్యారు. ఆయన కేంద్రం ముందు ఒక కీలక విజ్ఞప్తిని ఉంచారు. కడప -రాయచోటి మార్గంలో ట్రాఫిక్ పెరుగుతున్న క్రమంలో రహదారి విస్తరణకు కేంద్రానికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 2026-27 వార్షిక ప్రణాళిక కింద అనుమతి ఇవ్వాలని కేంద్రాన్ని ఏపీ మంత్రి కోరారు. కడప-రాయచోటి విబీ40ను నాలుగు లేన్‌లుగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. గువ్వల చెరువు 950 మీటర్ల టన్నెల్ ప్రాజెక్టుకు త్వరితగతిన ఆమోదం ఇవ్వాలని మంత్రి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు ప్రజల భద్రత, సౌకర్యవంతమైన ప్రయాణమే లక్ష్యంగా మంత్రి కేంద్రం ముందు అనేక ప్రతిపాదనలు పెట్టారు. ప్రస్తుతం ఏపీలో కొనసాగుతున్న రహదారి ప్రాజెక్టులను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నేషనల్ హైవేల అభివృద్ధి పనులు జరుగుతున్న క్రమంలో ప్రాజెక్టులను వేగవంతం చేసి త్వరితగతిన ఆధునిక రవాణా సదుపాయాలు అందించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

# రామతీర్థంలో కన్నుల పండుగగా సీతారాముల కల్యాణోత్సవం



నెల్లిమర్ల (విజయనగరం జిల్లా), జనవరి 30 ప్రభాతవార్త: విజయనగరం జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానంలో భీష్మ ఏకాదశిని పురస్కరించుకొని సీతారాముల తిరు కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఏటా భీష్మ ఏకాదశి ఈ కళ్యాణం హిందూ సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఇందుకు సంబంధించి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వై.శ్రీనివాసరావు పర్యవేక్షణలో అధికార సిబ్బంది ఏర్పాట్లు చేయగా అర్చక స్వాములు శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవాన్ని జరిపించారు. ఉదయం 8 గంటలకు శ్రీమద్రామాయణ పారాయణం వేద పఠనం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు మూడు వాహనాల సేవ అట్టహాసంగా జరిగింది. రాత్రి పది గంటలకు తిరుక్కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవం తిలకించేందుకు నెల్లిమర్ల మండల పరిసర గ్రామాల ప్రజలతో పాటు విజయనగరం, గజపతినగరం, శ్రీకాకుళం జిల్లా రణస్థలం ప్రాంతాల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. కళ్యాణోత్సవం ఆద్యంతం హిందూ సాంప్రదాయ పద్ధతిలో జరిగింది. పెళ్లి కుమారుడు శ్రీరామచంద్రుడికి ప్రభుత్వం తరపున దేవస్థానం అధికారులు పట్టు వస్త్రాలను సమర్పించారు. పెండ్లి కుమార్తె సీతాదేవి తరపున పూసపాటిరేగకు చెందిన ఏకుల రామారావు కుటుంబీకులు హాజరై పట్టువస్త్రాలను, బంగారు శతమానం సమర్పించారు. వివాహ మహోత్సవంలో భాగంగా శ్రీరాముడు సీతాదేవికి తాళికట్టే ఘట్టం, ముత్యాల తలంబ్రాలు కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగాయి. 400 సంవత్సరాల క్రితం రామతీర్థంలో సీతారాముల విగ్రహాలను భీష్మ ఏకాదశి నాడు ప్రతిష్ఠించారని, అందువల్లనే భీష్మ ఏకాదశి ప్రతి సంవత్సరం కల్యాణ మహోత్సవం నిర్వహిస్తుంటారని కథనం. ఈ ఉత్సవం తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. దేవస్థానం ఈవో వై. శ్రీనివాసరావు పర్యవేక్షణలో అర్చక స్వాములు ఖండవిల్లి సాయి రామాచార్యులు, ఖండవిల్లి కిరణ్ కుమార్, గొడవర్తి నరసింహాచార్యులు, పానంగి పల్లి ప్రసాద్, సుదర్శనం పవన్ కుమార్, రాంగోపాల్ కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. కల్యాణోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భోగాపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి రామకృష్ణ పర్యవేక్షణలో నెల్లిమర్ల ఎస్సై బి. గణేష్ ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. కళ్యాణోత్సవం తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## వైద్యపరీక్షల తరువాతే రేపు రామకృష్ణతీర్థంకు భక్తుల అనుమతి

**12ఏళ్లలోపు పిల్లలు, అనారోగ్య సమస్యల భక్తులకు అనుమతిలేదు**



తిరుమల, జనవరి 30 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలలో రేపు జరగనున్న రామకృష్ణతీర్థ ముక్కోటి వేడుకలకు, పవిత్ర పుణ్యస్నానాలకు వచ్చే భక్తులకు మెడికల్ స్క్రీనింగ్ పరీక్షలు అనంతరం అనుమతించాలని టిటిడి విఎస్‌ఒ అల్లం సురేంద్ర అధికారులకు సూచించారు. అనారోగ్యంతో బాధపడుతున్న భక్తులను, 12ఏళ్లలోపు పిల్లలను రామకృష్ణతీర్థంకు అనుమతించబోమన్నారు. ఆదివారం ముక్కోటి పర్వదినం విజయవంతానికి శుక్రవారం సాయంత్రం తిరుమలలో పోలీసు, విజిలెన్స్, టిటిడి సిబ్బందితో కలసి సురేంద్ర సమీక్షించారు. రేపు ఉదయం 6గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు మాత్రమే యాత్రికులకు అనుమతించడం జరుగుతుందన్నారు. ఆలయం నుండి ఊరేగింపుగా పూలు,పండ్లు, స్వామివారి ప్రసాదాలు తీసుకెళ్ళి అక్కడ శ్రీరామచంద్రమూర్తి, శ్రీకృష్ణస్వామి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. భక్తులకు ప్రసాద వితరణ చేస్తారు. ప్రైవేట్ వాహనాలను, ద్విచక్రవాహనాలను అనుమతించరన్నారు. భక్తులు గోగర్భం కూడలి నుండి ఆర్టీసి బస్సుల్లోనే వెళ్ళాలన్నారు.



**విశ్వమానవత్వమే సాయితత్వం: జస్టిస్ బి.చంద్రకుమార్**

అనంతపురము, జనవరి 30 ప్రభాతవార్త బ్యూరో: కుల మతాలకతీతమైన విశ్వ మానవత్వమే సాయితత్వమని హైకోర్టు విశ్రాంతన్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ పేర్కొన్నారు. మీనాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖకవి, కళారత్న డా.బిక్కి కృష్ణ అధ్యక్షతన మీనాక్షి వికాసకేంద్రంలో నిర్వహించిన జస్టిస్ బి.చంద్రకుమార్ రెండు సాయి పుస్తకాల ఆవిష్కరణ సభ జరిగింది. మీనాక్షి ఫౌండేషన్ అధ్యక్షులు రవికాంత్ రమణ సాయిబాబా ఎవరు..? సాయి కరుణే నా రక్షణ అన్న పుస్తకాలను ఆవిష్కరించారు. జస్టిస్ బి.చంద్రకుమార్ ఎంతో పరిశోధన చేసి సాయితత్వంపై పుస్తకాలు రాశారని కొనియాడారు. తన విలువలతో, తీర్పులతో న్యాయవ్యవస్థకే వన్నె తెచ్చిన జస్టిస్ బి.చంద్రకుమార్ శిర్డిసాయి జన్మరహస్యాలపై పరిశోధనలు చేసి సాధికారికమైన రచనలు చేశారని ఐ.ఆర్.ఎస్.అధికారి, ప్రముఖ కవి డా.జెల్డి విద్యాధర్ తెలిపారు. సాయి బాబాను విమర్శించేవారికి జస్టిస్ చంద్రకుమార్ రచనలే సమాధానం చెబుతాయని సీనియర్ జర్నలిస్టు మచ్చా రామలింగారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో శంకరం ఫౌండేషన్ అధ్యక్షుడు యలవర్తి ధనలక్ష్మి, కవులు ఏలూరి యంగన్న, జాబిలి చాంద్ బాషా, డా.మురళి, డా. దేవన్న, టి.వి.రెడ్డి, కె.కృష్ణవేణి, ఆశ్రయ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ బి.చంద్రకుమార్‌ను రవికాంత్ రమణ ఘనంగా సన్మానించారు.

# రేపు ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షణ

ఇంద్రకీలాద్రి, జనవరి 30 ప్రభాతవార్త: ఫిబ్రవరి 1వ తేదీన మాఘమాస పౌర్ణమి పర్వదినాన దుర్గమ్మ వారు వేంచేసియున్న శ్రీ ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షణ కార్యక్రమం ఘాట్ రోడ్డు వద్ద వున్న శ్రీ కామధేను మాత అమ్మవారి ఆలయం వద్ద నుండి ప్రారంభిస్తామని ఇఒ వికె శీనా నాయక్ తెలిపారు. ఈ గిరి ప్రదక్షణ విద్యాధరపురం, కుమ్మరిపాలెం, నాలుగుస్థంబాల సెంటర్, సితార థియేటర్, పాలఫ్యాక్టరీ, బ్రాహ్మణ వీధి, కనకదుర్గానగర్ మీదుగా తిరిగి శ్రీ అమ్మవారి ఆలయానికి చేరుకుంటుందని భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి అమ్మవార్ల అనుగ్రహం అందుకోవా లన్నారు.

**అద్భుతం.. అమోఘం భరతనాట్య ప్రదర్శన**

దుర్గమ్మవారి ఆలయంలో శుక్రవారం వినుకొండకు చెందిన శ్రీ లక్ష్మి నృత్య కళాశాల ఆచార్యులు జి రేవతి ఆధ్వర్యంలో వారి శిష్యబృందం ప్రదర్శించిన భరతనాట్య ప్రదర్శనం అద్భుతం, అమోఘం అంటూ భక్తులు ప్రశంసించారు. శ్రీ అమ్మవారి వైభవాన్ని కొనియాడుతూ సాగిన కీర్తనలకనుగుణంగా నృత్య ప్రదర్శనలతో కళాకారులు అలరించారు. కార్యక్రమం అనంతరం వారికి దుర్గమ్మవారి దర్శనంతో పాటు ప్రసాదం, మెమొంటోలు అందించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ 31న కూచిపూడి నృత్యం, ఫిబ్రవరి 1న కూచిపూడి నృత్య ప్రదర్శనలు వారాంతపు రోజుల్లో నిర్వహించే కళాప్రదర్శనలను వీక్షించాలన్నారు.




**నిత్యాన్నదానానికి విరాళాలు :**

శ్రీ కనకదుర్గ అమ్మవారి నిత్య అన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన సినీ నిర్మాత కొమ్మినేని వెంకటేశ్వరరావు రు.1,01,116/ల విరాళం, గుంటూరు జిల్లా, పొన్నెకల్లు గ్రామానికి చెందిన ఎనకొల్లు శివాజీ అమ్మవారి నిత్య అన్నదాన పథకానికి రూ.1,11,111/లు విరాళం, గుంటూరుకు చెందిన కోట జయశంకరం కుటుంబ సభ్యులు రూ.1,00,000/లు విరాళంగా అందజేశారు. ఆయా దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

## చెక్‌పోస్ట్‌లో వాహనాల తనిఖీలు

**20 లక్షల నగదు పట్టుకున్న పోలీసులు**

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 30, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలో పెద్దమొత్తంలో నగదు పట్టుబడింది. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని రగుడు జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టి చెక్‌పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుం డగా రూ. 20 లక్షల నగదు పట్టుకున్నట్లు పట్టణ సిఐ కృష్ణ తెలిపారు. టిజి 23ఎ 1524 అనే కారును పోలీసులు తనిఖీ చేయగా వేముల వాడకు చెందిన గణాచారి సంబాషిన్ అనే వ్యక్తి వద్ద అనుమానాస్పదంగా కనిపిస్తున్న రూ. 20 లక్షల నగదు తీసుకెళ్లడం గుర్తించినట్లు ఆయన తెలి పారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఆ నగదును ఎస్ఎస్‌టి బృంద ఇన్ చార్జి జి.ఆనంద్, ఎపిఒ సమక్షంలో, మధ్యవర్తుల సమక్షంలో ఆ నగదును స్వాధీనం చేసుకున్నారన్నారు. ఈ నగదును ఎక్కడకు తీసుకెళుతున్నారనే విషయాన్ని విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. ఎన్నికల నామినేషన్ల స్వీకరణ జరుగుతున్న తరుణంలో లక్షలాది రూపాయలు పట్టుకోవడం కలకలం రేపింది. ఎవరైనా రూ. 50 వేలకు మించి డబ్బును తీసుకెళితే ఆధారాలు చూపిం చాలని లేనిపక్షంలో ఆ డబ్బును స్వాధీనం చేసుకుంటారని పోలీసులు తెలిపారు.

# కొండ దిగిన వెండి, బంగారాలు

### ఒక్క రోజులో రూ. 68 వేలు తగ్గిన వెండి




ముంబయి, జనవరి 30: అంతర్జాతీయ పరిణామాల కారణంగా గత కొన్నిరోజులుగా రాకెట్ వేగంతో దూసుకెళ్లిన బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయిల నుంచి ధరలు అనూహ్యంగా దిగివచ్చాయి. ముఖ్యంగా వెండి ధరలు పతనమయ్యాయి. ఒక్కరోజే కిలో వెండి ధర ఏకంగా రూ.68 వేల మేర పడిపోవడం గమనార్హం. తులం బంగారం ధర కూడా రూ.15 వేల వరకు తగ్గింది. అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న అనిశ్చితి, అమెరికా స్టాక్ మార్కెట్లలో టెక్ షేర్ల పతనం, ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు ఎగబడటమే ఈ ఆకస్మిక పతనానికి ప్రధాన కారణాలని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఫ్యూచర్ మార్కెట్‌లో వెండి కిలో ఒక్కొంటికి సుమారు 67 వేలు పతనం అయితే బంగారం కూడా రూ.15 వేలవరకూ తగ్గిందని సమాచారం. ఎంసిఎక్స్‌లో వెండి ఫ్యూచర్స్ మార్చి డెలివరీకి నిర్దేశించినవి కిలో వెండి 16.97శాతం క్షీణించి రూ.67,891 రూపాయల మేర తగ్గి రూ.3,32,002కి చేరింది. గురువారం రూ..4,20,048వద్ద వెండి ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి చేరిన సంగతి తెలియందికాదు. దీనితోపోలిస్తే వెండి ధర సుమారు రూ.90వేలవరకూ పతనం అయింది. అలాగే పసిడిధరల్లో ఫ్యూచర్స్ కూడా ఫిబ్రవరి కాంట్రాక్టులు పదిగ్రాములు 9శాతం క్షీణించి రూ.15,246తగ్గి రూ.1,54,157కి చేరింది. గురువారం రూ.1,80,779వద్ద కొనసాగిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం ధర 500 డాలర్ల వరకు పడిపోయి, ప్రస్తుతం అది 5,189 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. వెండి ధర కూడా 12 శాతం మేర తగ్గి, 121 డాలర్ల గరిష్ఠ స్థాయి నుంచి 110 డాలర్లకు పడిపోయింది.

ఈ ఆకస్మిక మార్పునకు అమెరికాలోని టెక్నాలజీ రంగం కూడా కారణమైంది. కృత్రిమ మేధస్సు (ఏఐ)పై భారీగా ఖర్చు చేస్తున్న మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ కంపెనీల షేర్లు కుప్పకూలాయి. క్లౌడ్ వృద్ధి మందగించడం, ఏఐ ఖర్చులు పెరగడంతో ఇన్వెస్టర్లలో ఆందోళన మొదలైంది. ఈ ప్రభావం కమోడిటీ మార్కెట్లపై పడింది. ఇన్వెస్టర్లు తమ నష్టాలను పూడ్చుకోవడానికి బంగారం, వెండిలోని పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారు. వెండి ధరల్లోని ఈ హెచ్చుతగ్గులపై ఆల్ ఇండియా జ్వెల్లర్స్ అండ్ గౌర్మెట్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు పంకజ్ అరోరామాట్లాడుతూ గత 15 రోజుల్లోనే వెండి ధర రూ.25 వేల నుంచి రూ.40 వేల వరకు పెరిగింది. వేగంగా పెరగడం ఎప్పుడూ నిలకడగా ఉండదు. అందుకే ఇప్పుడు క్రాష్ అయ్యింది. అమెరికా వెండిని క్రిటికల్ మినరల్‌గా గుర్తించడం, చైనా ఎగుమతులను నియంత్రించడంతో డిమాండ్ పెరిగింది. ఎక్స్ఛేంజీలలో జరిగే పేపర్ ట్రేడ్ వల్ల ధరల్లో ఇంత అస్థిరత వస్తోంది. రానున్న కొన్నేళ్లలో వెండి ధర కిలోకు రూ.7 లక్షల వరకు వెళ్లే అవకాశం ఉంది. అయితే జ్యూయెలరీ ఫెడరేషన్ మాత్రం బంగారందరలు రూ.1,75,340వద్ద శుక్రవారం ఉదయం ట్రేడింగ్ జరిగిందని వెల్లడించింది.




ఒంగోలులో బాలల ప్రపంచ తెలుగు మహాసభల లోగో ఆవిష్కరిస్తున్న మంత్రి సత్యకుమార్, పట్టాభిరామ్, గజల్ శ్రీనివాస్, తదితరులు

## డిసెంబర్‌లో బాలల ప్రపంచ తెలుగు మహాసభలు

విజయవాడ, జనవరి 30 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్ర సారస్వత పరిషత్తు, బాల బాలికలలో తెలుగు భాష పట్ల అవగాహన, అనురాగం, స్వాభిమానం, బాధ్యత పెంపొందించాలనే లక్ష్యంతో "బాలల ప్రపంచ తెలుగు మహాసభలు- 2026" నిర్వహించడానికి సంకల్పించింది. 16 ఏళ్ల లోపు బాల బాలికలలో మాతృభాషపై అవగాహన, ప్రేరణ, అనురాగం, బాధ్యతను పెంపొందించేందుకు, తెలుగు భాషను ఒక స్వాభిమాన ప్రతీకగా వారు భావించేలా తీర్చిదిద్ది, ప్రతిభావంతులైన బాల బాలికలను గుర్తించి శాస్త్రీయ శిక్షణ అందించి, సంప్రదాయ కళలు, ఆధునిక సాంకేతికతల సమ్మేళనంగా తెలుగు వికాసాన్ని బాల బాలికల చేత ప్రదర్శింప జేయడమే ధ్యేయంగా 5, 6 తేదీలు డిసెంబర్ 2026 న ఎంతో ప్రతిష్టాత్మకంగా బాలల ప్రపంచ తెలుగు మహా సభలు నెక్స్ట్ జన్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణం, ఒంగోలులో నిర్వహిస్తామని డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు. ఒంగోలులో నిర్వహించిన " బాలలే మాతృ భాషకు భవిత" సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సత్యకుమార్ యాదవ్ బాలల ప్రపంచ మహా సభల లోగోను ఆవిష్కరించారు. వేలాది మంది బాల బాలికలు ఆ మహా సభలలో అష్టావధానం, పద్య నాటకం, పద్య రచన, కథా, కవిత, గేయ రచన, హరికథ, బుర్రకథ, శాస్త్రీయ, లలిత, చలన చిత్ర సంగీత గాన కార్యక్రమాల్లో పాల్గొనడం, వేయ మందికి పైగా బాల బాలికలు కవి సమ్మేళనంలో పాల్గొనడం, కూచిపూడి, జానపద నృత్య, కోలాట, కత్తి సాము వంటి ప్రదర్శనలలో పాలు పంచుకోవడం వల్ల తెలుగు భాష వికాసం కోసం ఒక కొత్త తరం సిద్ధం కావడం ఆనందంగా వుందని, డా.గజల్ శ్రీనివాస్ బాలల కోసం తెలుగు మహాసభలు తీర్చిదిద్దడం స్ఫూర్తిదాయకమని మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, జిల్లా కలెక్టర్ రాజు బాబు, పరిషత్ సభ్యులు అడ్డాల వాసు, లక్కం రాజు సునీత తదితరులు పాల్గొన్నారు.

# జంతుసంరక్షణ సామాజిక బాధ్యత

### ఎన్‌టిఆర్ కలెక్టర్ లక్ష్మీశా

విజయవాడ (గన్నవరం), జనవరి 30 ప్రభాతవార్త: జంతు సంరక్షణ సమాజిక బాధ్యత అని ప్రతిఒక్కరూ జంతుసంరక్షణకు కృషిచేయాలని ఎన్‌టిఆర్‌జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా పిలుపునిచ్చారు. జంతుసంరక్షణ పక్షోత్సవాలను పురస్కరించుకుని పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్దులకు జంతుసంరక్షణ అంశంపై నిర్వహించిన పోటీలలో విజేతలకు శుక్రవారం కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందచేసారు. జిల్లాస్థాయిలో మొదటి బహుమతి పొందిన నందిగామ పాఠశాల విద్యార్ది ఎస్‌కె.సాహెబ్, ద్వితీయబహుమతి చందర్లపాడుకు చెందిన విద్యార్దిని యం.శ్రీలేఖ, విజయవాడ సివిఆర్ ఉన్నత పాఠశాల విద్యార్దులు బి.షర్మిల, ఎస్.శ్రీవల్లి, యం.రాజవెంకట్, వీర్లుపాడు మండలం దొడ్డదేవరపాడు విద్యార్దులు ఎస్.సాయిఉత్తేజ్, పి.రోహిత్‌కుమార్, పి.సాయి జస్వతలకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందచేసారు. ఈకార్యక్రమంలో జిల్లాపశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ యం.హనుమంతరావు, ఉపసంచాలకులు డాక్టర్ చంద్రశేఖరరావు, సహాయసంచాలకులు డాక్టర్ సునంద తదితరులు పాల్గొన్నారు.

**ఓపిఎస్‌కు నేరుగా ప్రజలే దరఖాస్తు చేయవచ్చు**

బిల్డింగ్ పీనలైజేషన్ స్కిం(ఓపిఎస్)కు ప్రజలే స్వయంగా దరఖాస్తు చేసుకునేలా ప్రభుత్వం వెసులుబాటు కల్పించినట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా తెలిపారు. ఓపిఎస్ దరఖాస్తు చేసేందుకు లైసెన్స్ టెక్నికల్ పర్సన్‌లు ప్రజల నుండి ఎక్కువ మొత్తం నగదు తీసుకుంటున్నట్లు ఫిర్యాదులు వస్తున్నందున నేరుగా ప్రజలే దరఖాస్తు చేసుకునే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.




**వయోవృద్దుల రక్షణకు ప్రత్యేక చట్టాలు**

వయోవృద్దుల రణకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని కలెక్టర్ లక్ష్మీశా తెలిపారు. వయోవృద్దుల సంక్షేమ కమిటీ సమావేశం శుక్రవారం విజయవాడలోని కలెక్టరేట్ ఆవరణలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లాలో అప్పిలేట్ ట్రెబ్యూనల్‌కు వచ్చిన క్లెయిమ్‌ల పరిష్కారంతోపాటు వయోవృద్దుల క్షేమం సంక్షేమానికి రూపొందించిన కార్యాచరణను పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మొత్తం 454 క్లెయిమ్‌లకు గానూ ఇప్పటికే 392 పరిష్కారం కాగా మరో 62 పెండింగ్‌లో ఉన్నట్లు పెండింగ్ క్లెయిమ్‌లను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈసమావేశంలో జిల్లా విభిన్నప్రతిభావంతుల, ట్రాన్స్ జెండర్స్, వయోవృద్దుల సంక్షేమశాఖ ఏడి వి.కామరాజు, ఏసిపి కె.వెంకటేశ్వరావు, డిఆర్డీఏ పిడి నాంచారరావు, డిప్యూటి డియంహెచ్‌ఓ ఇందుమతి, ఉమ్మడి కృష్ణా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యదర్శి యం.వెంకటేశ్వరావు, ట్రెబ్యునల్ సభ్యులు ఎన్.కామేశ్వరి, ఆర్.వెంకటేశ్వరావు, ఎన్.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

31-1Pg5.qxd:31-1Pg5.qxd 1/1/02 5:55 AM Page 1



# 'శాంతి'పై చర్చిద్దాం.. రండి!



## మాస్కోకు రావలసిందిగా జెలెన్‌స్కీకి రష్యా ఆహ్వానం

## మీరే కీవ్‌కు రావాలని పుతిన్‌ను కోరిన ఉక్రెయిన్ అధ్యక్షుడు

## రెండు రోజులు కాల్పుల విరమణ

**కీవ్/ మాస్కో, జనవరి 30:** రష్యా- ఉక్రెయిన్ శాంతి చర్చల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరు దేశాల మధ్య దాదాపు నాలుగు సంవత్సరాల నుంచి కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించడానికి అమెరికా ప్రయత్నాలు ముమ్మరం కావడంతో శాంతి చర్చల కోసం మాస్కోకు రావాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెల్‌న్‌స్కీను రష్యా ఆహ్వానించింది. జెలెన్‌స్కీకు తగిన భద్రత కల్పిస్తామని, అందుకు తాము పూర్తి బాధ్యత తీసుకుంటామని మాస్కో స్పష్టం చేసింది. ఈ విషయాన్ని రష్యా అధ్యక్ష భవనం క్రిమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ వెల్లడించారు. ఇటీవల అమెరికా, రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య తొలి త్రైపాక్షి క సమావేశం జరిగిన నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడ్ని రష్యా ఆహ్వానించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇక జెలెన్ స్కీ భద్రతపై తాము హామీ ఇస్తున్నట్లు రష్యా స్పష్టం చేసింది. ఉక్రెయిన్‌తో శాంతి చర్చలు జరిపేందుకు రష్యా ఆసక్తిగా ఉన్నట్లు స్పష్టం చేసింది. ఇదే విషయంపై పుతిన్ సన్నిహితుడు యూరీ ఉషాకోవ్ మాట్లాడుతూ జెలెన్ స్కీను రష్యా ఆహ్వానించిందని.. ఒకవేళ అతడు సమావేశానికి సిద్ధమైతేనే అని స్పష్టం చేశారు. ఇంధన, మౌలిక సదుపాయాలపై ఒకరిపై ఒకరు దాడులు చేయడం తక్షణమే ఆపేయాలని ఇరు దేశాలు అంగీకరించాయనే వదంతులపై వ్యాఖ్యానిం చడానికి నిరాకరించిన కొన్ని గంటల తర్వాత క్రెమ్లిన్, జెలెన్‌స్కీని ఆహ్వానిస్తూ ప్రకటన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. దీనిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ స్పందిస్తూ, శాంతి చర్చల కోసం కీవ్‌కు రావా లంటూ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను ఆహ్వానించారు. మాస్కో దాడులు ఆపితే, ఉక్రెయిన్ తన దాడులను ఆపుతుందని జెలెన్‌స్కీ పునరుద్ఘాటించారు. ఇదిలా ఉండగా, అమెరికా మధ్యవర్తిత్వంతో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లు సమావేశానికి సిద్ధంగా ఉన్నారని పేరు వెల్లడించడానికి నిరాకరించిన ఓ అమెరికా అధికారి తెలిపారు. రష్యా, ఉక్రెయిన్ శాంతి ప్రతినిధుల మధ్య అబుదాబిలో ఆదివారం మరోసారి దఫా చర్చలు జరగనున్నాయి. ఈ పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హర్షం వ్యక్తం చేశారు. శీతాకాలం నేపథ్యంలో దాడులు ఆపాలని రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను ట్రంప్ కోరగా.

సానుకూలంగా స్పందించినట్లు అమెరికా అధ్యక్ష కార్యాలయం పేర్కొంది. అటు జెలెన్‌స్కీ దీనిపై స్పందిస్తూ, ట్రంప్ విజ్ఞప్తి మేరకు ఫిబ్రవరి 1వరకు రష్యాపై తామెలాంటి దాడులు చేయమని స్పష్టం చేశారు.



# అజిత్ శాఖలు ఎన్సీపీ వర్గానికే కేటాయించాలి

## సీఎం ఫడ్నవిస్‌ను కలిసిన అజిత్ వర్గం నేతలు

**ముంబయి,జనవరి 30:** దివంగత నేత అజిత్‌పవార్‌నిర్వహించిన ప్రభుత్వశాఖలన్నీ ఎన్సీపీ పరిధిలోనే ఉండాలని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌ను నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) నాయకులు కలిసి విజ్ఞప్తిచేసారు. విమాన ప్రమాదంలో మరణించిన డిప్యూటీ సీఎం అజిత్ పవార్ పోర్ట్‌ఫోలియోలపై చర్చించారు. ఆయన నిర్వహించిన మంత్రి పదవులపై తమ పార్టీకే హక్కు ఉన్నదని తెలిపారు. ఎన్సీపీ సీనియర్ నేతలు ప్రఫుల్ పటేల్, సునీల్ తట్కరే, ఛగన్ భుజ్‌బల్ కలిసి సీఎం ఫడ్నవీస్ అధికార నివాసానికి వెళ్లారు. అజిత్ పవార్ నిర్వహించిన కీలకమైన ఆర్థిక, రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా శాఖలతో సహా అన్ని మంత్రిత్వ శాఖలు ఎన్సీపీ కోటాలోనే కొనసాగాలని కోరారు. ఈ మేరకు ఒక లేఖను సమర్పించారు. సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో సమావేశం తర్వాత ఎన్సీపీ కీలక నేత ప్రఫుల్ పటేల్ మీడియాతో మాట్లాడారు. మహాయుతి కూటమి ప్రభుత్వంలో తాము భాగస్వాములని తెలిపారు. అజిత్ పవార్ నిర్వహించిన పదవులను వీలైనంత త్వరగా భర్తీ చేయడానికి సరైన నిర్ణయం తీసుకోవాలని ఫడ్నవీస్‌ను కోరినట్లు చెప్పారు. మరోవైపు ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు పార్టీతోపాటు ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉన్నదని ప్రఫుల్ పటేల్ తెలిపారు. దుఃఖం నుంచి కోలుకోవడానికి అజిత్ పవార్ కుటుంబానికి కొంత సమయం ఇవ్వాలి. మేం త్వరలోనే సునేత్ర పవార్, ఇతర కుటుంబ సభ్యులతో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చిస్తామని అన్నారు.

# ఐఓఏ అధ్యక్షురాలు పిటి ఉష భర్త హఠాన్మరణం



**కోజికోడ్, జనవరి 30:** భారత క్రీడా దిగ్గజం, ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు పి.టి. ఉష కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆమె భర్త 64 ఏళ్ల వెంగలిల్ శ్రీనివాసన్ శుక్రవారం తెల్లవారుజామున కేరళలోని కోజికోడ్‌లో కన్నుమూశారు. ఈ ఘటన జరిగిన సమయంలో ఉష ఇంట్లో లేరు. పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనడం కోసం ఆమె ఇంటికి దూరంగా ఉన్నారు. పి.టి. ఉష సాధించిన ప్రతి విజయం వెనుక ఉండి ఆమెను ముందుకు నడిపించిన ఆయన ఇక లేరన్న వార్త క్రీడాలోకాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ముందురోజు అర్ధరాత్రి దాటిన తర్వాత శ్రీనివాసన్ కోజికోడ్ జిల్లాలోని థిక్కోడి పెరుమాళ్‌పురంలో ఉన్న తన నివాసంలో ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. వెంటనే అప్రమత్తమైన కుటుంబ సభ్యులు ఆయన్ను పెరుమాళ్‌పురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి అయిన శ్రీనివాసన్ పదవీ విరమణ చేసిన తర్వాత పూర్తిగా ఉష క్రీడా అకాడమీ, ఆమె బాధ్యతల నిర్వహణలో తోడుగా ఉంటూ వచ్చారు. ఎప్పుడూ ఆమె వెన్నంటే ఉంటూ భార్యకు అన్ని విధాలుగా అండగా నిలిచారు. కేరళలోని పెన్నని సమీపంలో కుట్టిక్కడ్‌కు చెందిన నారాయణన్, సరోజినీ దంపతులు శ్రీనివాసన్ తల్లిదండ్రులు. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్‌లో డిప్యూటీ ఎస్పీ హోదాలో ఆయన రిటైర్ అయ్యారు. తన దూరపు బంధువైన పీటీ ఉషను1991లో శ్రీనివాసన్ వివాహం చేసుకున్నారు. వారికి డాక్టర్ ఉజ్వల్ విగ్నేష్ అనే కుమారుడు ఉన్నారు. ఉష అంతర్జాతీయ స్థాయిలో పయ్యోలి ఎక్స్‌ప్రెస్ గా గుర్తింపు పొందడంలో శ్రీనివాసన్ పాత్ర వెలకట్టలేనిది. వారు వివాహం చేసుకున్న నాటి నుంచి ఆమె క్రీడా జీవితంలోనే కాకుండా తదనంతరం ఆమె రాజకీయ ప్రస్థానంలోనూ శ్రీనివాసన్ వెన్నంటే నిలిచారు. ఉష సాధించిన ప్రతీ మైలురాయి వెనుక ఆయన ప్రోత్సాహం ఉండేదని సన్నిహితులు చెబుతుంటారు. ప్రధాని నరేంద్ర మోడీ సైతం పిటి ఉషతో మాట్లాడారు. శ్రీనివాసన్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు మోడీ తెలిపారు.



# అతడి భార్య అందంగా ఉందని పదవి!

## యుఎస్ అధ్యక్షుడు ట్రంప్ విచిత్ర వ్యాఖ్యలు

**వాషింగ్టన్, జనవరి 30:** అమెరికా ఇంటీరియర్ సెక్రటరీగా డగ్ బర్గమ్‌ను అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నియమించారు. ఈ నియామకంపై ట్రంప్ స్పందిస్తూ విచిత్ర వ్యాఖ్యలు చేశారు. బర్గమ్ భార్య చాలా అందంగా ఉందని, అందుకే ఆయనకు పదవి ఇచ్చినట్లు వెల్లడించారు. ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేస్తున్న సమయంలో బర్గమ్, ఆయన సతీమణి అక్కడే ఉండటం గమనార్హం. మాదకద్రవ్యాల కట్టడి లక్ష్యంగా ఓ ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులపై ట్రంప్ గురువారం సంతకం చేశారు. అనంతరం ఓవల్ ఆఫీసులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అధ్యక్షుడు మాట్లాడుతూ.. 'బర్గమ్, అతని భార్య క్యాథరిన్ గుర్రపు స్వారీ చేస్తున్న విడియో చూశా. అందులో ఆమె చాలా ఆకర్షణీయంగా కనిపించారు. ఆమె ఎవరని నా సిబ్బందిని అడిగా. ఈ జంట గురించి వారు వివరించగానే నాకో అభిప్రాయం ఏర్పడింది. ప్రధానంగా ఆ కారణంగానే డగ్‌కు పదవి ఇచ్చా. డగ్ బర్గమ్ విజయవంతమైన బిజినెస్ మ్యాన్. నార్త్ డకోటాకు రెండుసార్లు గవర్నర్‌గా పనిచేశారు. అయితే, బర్గమ్ విజయం వెనక ఆయన భార్య పాత్ర కీలకంగానే ఉండి ఉంటుంది. అద్భుతమైన జంట' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. అయితే, ఈ వ్యాఖ్యలు వైరల్ కావడంతో ట్రంప్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. మహిళలను కించపరిచేలా ఆయన మాటలు ఉన్నాయంటూ పలువురు విమర్శించారు.

# అజిత్‌పవార్ మరణంపై సిఐడి దర్యాప్తు షురూ



**ముంబయి,జనవరి 30:** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ దుర్మరణానికి కారణమైన బారామతి విమాన ప్రమాదంపై రాష్ట్ర నేర దర్యాప్తు విభాగం (సీఐడీ) విచారణను ప్రారంభించింది. ఈ ఘోర ప్రమాదం ఎలా జరిగింది అనే విషయాన్ని నిగ్గు తేల్చనుంది. పుణె రూరల్ పోలీసుల పరిధిలో నమోదైన ఈ కేసును తక్షణమే సీఐడీకి బదిలీ చేశారు. ఈ కేసులో సీఐడీ ఎంట్రీ ఇవ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది. సీఐడీ ప్రధానంగా విద్రోహచర్యలున్నాయా అన్న కోణంలో దర్యాప్తు చేయనుంది. అంటే విమానం ముంబయి నుంచి బయలుదేరడానికి ముందే, ఎవరైనా ఉద్దేశపూర్వకంగా విమానంలో సాంకేతిక లోపాలు సృష్టించారా అనే కోణంలో లోతైన విచారణ జరుపుతున్నారు. బారామతిలో జరిగిన ఈ ఘటనపై తొలుత పుణె రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత సెక్షన్ 194 కింద దీనిని ప్రమాదవశాత్తు జరిగిన మరణంగా నమోదు చేశారు. ఇప్పుడు ఆ ఎఫ్ఐఆర్ సంబంధిత పత్రాలన్నింటినీ సీఐడీకి అప్పగిస్తున్నారు. సీఐడీ బృందం పుణె రూరల్ పోలీసుల నుంచి డాక్యుమెంట్లను సేకరిస్తోంది. విచారణలో భాగంగా సీఐడీ అధికారులు బారామతిలోని ప్రమాద స్థలాన్ని సందర్శించనున్నారు. కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ పరిధిలోని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో కూడా తన విచారణను ప్రారంభించింది. కాగా అజిత్ పవార్ మరణించిన వెంటనే ఎన్సీపీ పగ్గాలు ఎవరికి ఇవ్వాలనే చర్చ జరగడం బాధాకరమని శివసేన ఎంపీ సంజయ్ రౌత్ అన్నారు. ఇది అమానవీయ చర్య అని ఆయన మండిపడ్డారు. పుణె జిల్లా బారామతిలో బుధవారం జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ కన్నుమూసిన విషయం తెలిసిందే. ఆయన మరణించిన మరుసటి రోజే పార్టీలో వారసత్వ చర్చలు మొదలయ్యాయని వార్తలు వచ్చాయి. అజిత్ భార్య సునేత్ర పవార్‌కు రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కొందరు డిమాండ్ చేస్తున్నారని, ఆమెకే పార్టీ బాధ్యతలు అప్పగించాలని మరికొందరు నాయకులు చెప్పినట్లు ప్రచారం జరిగింది. దీనిపై సంజయ్ రౌత్ శుక్రవారం స్పందిస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సమయంలో రాజకీయ పదవుల గురించి మాట్లాడే వారికి మానవత్వం లేదు. సునేత్ర పవార్ తన భర్తను కోల్పోయి తీవ్ర దుఃఖంలో ఉన్నారు. ఆమె కన్నీరు ఇంకా ఆరలేదు. మంత్రులైనా, ఎమ్మెల్యేలైనా ఈ సమయంలో సంయమనం పాటించాలని రౌత్ హితవు పలికారు. సునేత్ర పవార్ ప్రస్తుతం రాజ్యసభ సభ్యురాలిగా ఉన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆమె బారామతి నుంచి పోటీ చేసి ఓడిపోయారు.

# విలీనం దిశగా మహారాష్ట్ర ఎన్సీపీ

## నేడు ఎన్సీపీ శాసనసభా పక్ష సమావేశం



**ముంబయి, జనవరి 30:** మహారాష్ట్ర రాజకీయాల్లో ఎన్సీపీ చీలికవర్గంనేత అజిత్‌పవార్ మరణంతో ఆపార్టీలో నెలకొన్న శూన్యతను భర్తీచేసేందుకు పార్టీ కసరత్తుల ప్రారంభించింది. ఈ నేపథ్యంలో శనివారం ఎన్సీపీ శాసనసభా పక్ష సమావేశం జరుపుతోంది. అక్కడే శాసనసభ పక్ష నేతను ఎన్నుకోనున్నారు. అజిత్ పవార్ కుమారులు అంత ఆసక్తిగా లేకపోవడంతో ఆయన భార్య సునేత్రా పవార్‌నే నాయకురాలిగా ఎంచుకోవచ్చని వార్తలు వినిపిస్తున్నాయి. అజిత్ పవార్ నిర్వహించిన పోస్టులన్నీ ఎన్సీపీ తన ఖాతాలో వేసుకోవాలని భావిస్తోంది. ఇప్పటికే ఆ పార్టీ సీనియర్లు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌తో చర్చలు జరిపారు. అజిత్ పవార్ డిప్యూటీ సీఎంతో పాటు ఆర్థిక శాఖ, మరిన్ని శాఖలు నిర్వహించారు. ఆ శాఖలన్నీ ఎన్సీపీ నిలబెట్టుకోవాలని భావిస్తోంది. ఇదిలా ఉంటే ఎన్సీపీ తిరిగి విలీనం అయి ఒకే పార్టీకావాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి సెకండ్ వీక్‌లో ఒక ప్రకటన వచ్చే అవకాశం ఉన్నట్లు వర్గాలు చెబుతున్నాయి. ఇక ఎన్సీపీ ఒక్కటి చేసేందుకు రెండు వర్గాల నాయకులు వచ్చే వారం సమావేశం కానున్నట్లు వర్గాలు తెలిపాయి. నాయకత్వం వహించేందుకు ముగ్గురు రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. అజిత్ పవార్ భార్య సునేత్ర, సుప్రియ సూలే, ప్రఫుల్ పటేల్‌లో ఎవరొకరు నాయకత్వం వహించే అవకాశం ఉందని సమాచారం. 1999లో కాంగ్రెస్ నుంచి విడిపోయిన తర్వాత శరద్ పవార్ ఎన్సీపీని స్థాపించారు. అనంతరం అజిత్ పవార్ జూలై 2023లో పార్టీకి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. ఆయన వర్గం అధికార మహాయుతిలో చేరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ప్రఫుల్ పటేల్, ఛగన్ భుజ్‌బాల్, దిలీప్ వాల్సే పాటిల్ వంటి శరద్ పవార్ సన్నిహితులు కూడా అజిత్ పవార్ శిబిరంలో చేరారు.

# ఆర్బీఐ లాకర్లలో భద్రంగా నిజాం నగలు!

## పార్లమెంటులో స్పష్టంచేసిన మంత్రి గజేంద్రసింగ్ షెకావత్



**న్యూఢిల్లీ,జనవరి 30:** నిజాం నవాబులకు చెందిన అపురూప ఆభరణాలపై కేంద్ర ప్రభుత్వం విధాన ప్రకటన చేసింది. ఈ నగలన్నీ కూడా ప్రస్తుతం భారత రిజర్వుబ్యాంకు ఆధీనంలో అత్యంత భద్రంగా ఉన్నాయని, అయితే వాటిని శాశ్వత ప్రదర్శన కోసం హైదరాబాద్‌కు తరలించే విషయంపై ప్రస్తుతానికి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేసింది. రాజ్యసభలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ నిన్న రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు. 1995 నుంచి 173 అపురూపమైన నిజాం ఆభరణాలు ఆర్‌బీఐ లాకర్లలో ఉన్నాయన్న విషయం ప్రభుత్వానికి తెలుసా అని అడగగా, మంత్రి అవును అని బదులిచ్చారు. ఈ నగల చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని ప్రభుత్వం గుర్తిస్తుందా అని, వాటిని సొంత గడ్డ అయిన హైదరాబాద్‌లో ప్రదర్శించాలన్న ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకుంటుందా అని కూడా ప్రశ్నించారు. దీనికి మంత్రి బదులిస్తూ, నిజాం నగల చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యతను, వాటితో ముడిపడి ఉన్న ప్రజా ప్రయోజనాలను తమ మంత్రిత్వ శాఖ గుర్తిస్తుందని తెలిపారు. అయితే, ఆర్‌బీఐతో ఉన్న ఒప్పందం ప్రకారం వివరించారు.



# రాహుల్‌గాంధీపై శశిథరూర్ పొగడ్తల వర్షం

## పార్టీ మారుతున్నట్లు వచ్చిందంతా ఊహాగానాలే..

**న్యూఢిల్లీ,జనవరి 30:** తాను పార్టీ మారుతున్నానని వస్తున్న ఊహాగానాలకు కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ చెక్ పెట్టారు. తాను కాంగ్రెస్‌లోనే ఉన్నానని, ఎక్కడికీ వెళ్లబోనని స్పష్టం చేశారు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీలను కలిసిన మరుసటి రోజే థరూర్ చేసిన ప్రకటన రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. శశిథరూర్ కొన్ని నెలలుగా ఆర్ఎస్ఎస్, బీజేపీ, ప్రధాని మోడీపై సానుకూలంగా మాట్లాడుతూ వస్తున్నారు. సడెన్‌గా ఆయన ప్రవర్తన మాడంతో కాంగ్రెస్ పార్టీని వీడతారనే ఊహాగానాలు వచ్చాయి. ఎన్నో నెలలుగా ఈ ఊహాగానాలు వ్యక్తమవుతున్నప్పటికీ వీటిపై స్పందించలేదు. తాజాగా ఖర్గే, రాహుల్ గాంధీతో భేటీ అనంతరం స్పందించారు. ఈ భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన థరూర్ రాబోయే కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ గెలుపుకోసం తాను ముందుండి పనిచేస్తానని చెప్పారు. కేరళ ప్రచారంలో చురుకుగా పాల్గొంటానని, కాంగ్రెస్‌కు బలంగా నిలుస్తానని తెలిపారు. తనపై వస్తున్న పార్టీ మార్పు వార్తలకు ఎలాంటి ఆధారం లేదని తేల్చిచెప్పారు.

# చనిపో.. వెళ్లిపో.. వంటి పదాలు ఆత్మహత్యకు పురిగొల్పడం కిందకు రావు..

## కేరళ హైకోర్టు సంచలన తీర్పు

**తిరువనంతపురం, జనవరి 30:** భార్యాభర్తల వివాదాల్లో కోపంతో వెళ్లిపో, పోతేపో, చనిపో వంటి పదాలు వాడితే ఆత్మహత్యకు ప్రేరేపించినవిగా పరిగణించలేమని కేరళ హైకోర్టు ఒక కుటుంబ వివాదంలో తీర్పు వెలువరించింది. భార్యాభర్తలు కోపంగా వెళ్లిపో, చనిపోవంటి పదాలను ఉపయోగించడం ఆత్మహత్యకు ప్రేరేపించబడదని పేర్కొంది. భారత శిక్షాస్మృతి ఐపిసి సెక్షన్ 306 ప్రకారం నేరాన్ని నిర్ధారించాలంటే, నిందితుడు ఆత్మహత్యకు ప్రేరేపించాలనే ఉద్దేశ్యాన్ని కలిగి ఉన్నాడని నిరూపించాల్సిన అవసరం ఉందని కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసు ఒక మహిళ, ఆమె చిన్న కుమార్తెకు సంబంధించినది. భర్త తిట్టడంతో ఆమె ఆత్మహత్య చేసుకుందని ఆరోపణలు వెల్లువెత్తాయి. ప్రాసిక్యూషన్ ప్రకారం, ఆ మహిళ భర్త మరో వివాహిత మహిళతో అక్రమ సంబంధం కలిగి ఉన్నాడు. ఈ విషయం మృతురాలు తెలుసుకున్నప్పుడు, ఆమె అతన్ని ప్రశ్నించింది, దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. అక్రమ సంబంధంపై దంపతుల మధ్య గొడవ జరిగిన తరువాత, భర్త ఆ మహిళతో నువ్వు వెళ్ళి చావుపో అని చెప్పాడని, ఆ తర్వాత ఆ మహిళ తన ఐదున్నర ఏళ్ల కుమార్తెతో కలిసి సెప్టెంబర్ 15, 2023న బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. దీని తరువాత, కాసర్గోడ్‌లోని మెల్పరంబా పోలీస్ స్టేషన్ ఆ మహిళ భర్తపై కేసు నమోదు చేసింది. కాసర్గోడ్ అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు అధుర్ నిర్దోషి అభ్యర్థనను తిరస్కరించి, అతనిపై అభియోగాలు మోపాలని నిర్ణయించింది. ఆ తర్వాత ఆ మహిళ భర్త హైకోర్టును ఆశ్రయించి, ఆ మాటలు కోపంతో పలికానని, తన భార్యను ఆత్మహత్యకు రెచ్చగొట్టడానికి ఉద్దేశించినవి కాదని కోర్టుకు తెలిపాడు. దీనిపై తీర్పు ఇస్తూ, హైకోర్టు సుప్రీం కోర్టు నిర్ణయాన్ని ఉదహరించింది, దీనిలో గొడవ సమయంలో కోపంతో మాట్లాడే సాధారణ లేదా అజాగ్రత్త పదాలు ఆత్మహత్యను ప్రేరేపించే ఉద్దేశ్యంగా పరిగణించ బడవని పేర్కొంది. ఈ కేసులో,వెళ్లిపోయి చని పో అనే పదాలు వాగ్వాదం జరుగుతున్న సమ యంలో తీవ్రమైన సమయంలో పలికారని, మృతురాలి ఆత్మహత్యకు ప్రేరేపించే ఉద్దేశ్యం లేకుండానే ఈ వ్యాఖ్యలు చేశారని హైకోర్టు పేర్కొంది.

# సంక్షిప్తంగా..

## సైబర్ నేరాల నిరోధంలో 'సంచార్ సాథీ' కి విశేష ఆదరణ



**న్యూఢిల్లీ, జనవరి 30:** సైబర్ నేరాలు, చోరీలను అరికట్టడానికి తీసుకొచ్చిన 'సంచార్ సాథీ' యాప్‌కు వినియోగదారుల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని కేంద్రం వెల్లడించింది. ఇప్పటివరకు 2 కోట్లకు పైగా మంది సంచార్ సాథీని డౌన్‌లోడ్ చేసుకున్నట్లు కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. ఈ యాప్‌సాయంతో చట్టవ్యతిరేక, అనుమానాస్పద కార్యకలాపాలతో సంబంధం ఉన్న 1.52 కోట్ల మొబైల్ నంబర్లను బ్లాక్ చేశామన్నారు. మోసపూరిత సిమ్‌లతో ముడిపడి ఉన్న 27 లక్షల వాట్సప్ ఖాతాలతో పాటు ఇతర డిజిటల్ కమ్యూనికేషన్ ప్లాట్‌ఫామ్‌లను కూడా బ్లాక్ చేసినట్లు పేర్కొన్నారు. సైబర్ మోసాలను ఎదుర్కొనే బలమైన ఆయుధంగా సంచార్ సాథీ పనిచేస్తోందన్నారు.

## శబరిమల కేసు: నటుడు జయరామ్ విచారణ



**తిరువనంతపురం, జనవరి 30:** శబరిమల ఆలయంలో బంగారం తాపడాల అదృశ్యం కేసులో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కుంభకోణానికి సంబంధించి ప్రముఖ నటుడు జయరామ్‌ను సిట్ విచారించినట్లు తెలుస్తోంది. చెన్నైలోని ఆయన నివాసంలో ఈ విచారణ జరిగినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ కేసులో ఉన్నికృష్ణన్ పొట్టి ప్రధాన నిందితుడిగా ఉన్న సంగతి తెలిసిందే. బంగారం పూత కోసం ఆలయం నుంచి తీసుకొచ్చిన తాపడాలతో 2019లో చెన్నైలో ఉన్నికృష్ణన్ నిర్వహించిన పూజల్లో జయరామ్ పాల్గొన్న వీడియోలు ఇటీవలే బయటికి వచ్చాయి. ఇందుకు సంబంధించి సిట్ ఆరా తీసినట్లు సమాచారం. ఉన్నికృష్ణన్‌తో కలిసి ఎన్నిసార్లు పూజల్లో పాల్గొన్నారని సిట్ బృందం నటుడిని ప్రశ్నించిందని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి.

## 'నిఫా'తో ప్రమాదం లేదు: ప్రపంచ ఆరోగ్య సంస్థ




**జెనివా, జనవరి 30:** భారత్‌లోని పశ్చిమబెంగాల్‌లో ఇటీవల ఇద్దరికి నిఫా వైరస్ సోకరడంతో అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం వైరస్ వ్యాప్తి కట్టడికి చర్యలు తీసుకుంటోంది. అయితే ఈ వైరస్ వ్యాప్తిపై భయంతో చైనా, థాయ్‌లాండ్, నేపాల్, మలేసియా, తైవాన్ వంటి దేశాలు తమ దేశంలోకి వచ్చే భారతీయులకు 'నిఫా' స్క్రీనింగ్ టెస్టులు ప్రారంభించాయి. దీనిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ స్పందిస్తూ.. భారత్‌లో నిఫా ప్రభావం తక్కువగానే ఉందని.. దానితో ప్రమాదమేమీ లేదని ప్రపంచ దేశాలకు తెలిపింది. వైరస్ వ్యాప్తిని అరికట్టడానికి భారత్ వేగవంతమైన చర్యలు తీసుకుంటుందని పేర్కొంది. ఈ వైరస్ వల్ల భారత్‌పై ప్రయాణ, వాణిజ్య పరిమితులు విధించాల్సిన అవసరం లేదని డబ్ల్యుహెచ్ఓ ప్రపంచ దేశాలకు సూచించింది. ఈ నిఫా వైరస్ ఒకరి నుంచి ఒకరికి వేగంగా వ్యాపిస్తున్నట్లు ఆధారాలు ఏమీ లేవని.. దీని వల్ల ప్రపంచ దేశాలకు ప్రమాదం తక్కువేనని తెలిపింది.

## ఇండిగో విమానానికి బాంబు బెదరింపు




**అహ్మదాబాద్,జనవరి 30:** కువైట్ నుంచి ఢిల్లీ కి బయలుదేరిన ఇండిగో విమానానికి బాంబు బెదిరింఎ సందేశం రావడం కలకలం సృష్టించింది. దాంతో విమానాన్ని అహ్మదాబాద్‌లో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. కువైట్ నుంచి ఢిల్లీకి బయలుదేరిన ఇండిగో విమానం గాల్లో ఉండగానే టాయిలెట్‌లోని ఓ టిష్యూ పేపర్‌పై బాంబు బెదిరింపు సందేశం కనిపించింది. విమానంలో బాంబు పెట్టినట్లుగా ఆ టిష్యూ పేపర్‌లో రాసి ఉన్న బెదిరింపు సందేశాన్ని ఓ ప్రయాణికుడు గుర్తించి, సిబ్బందిని అప్రమత్తం చేశాడు. వెంటనే స్పందించిన పైలట్లు అహ్మదాబాద్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కి సమాచారం అందించి అత్యవసర ల్యాండింగ్ కోసం అభ్యర్థించారు. దాంతో విమానాశ్రయ అధికారులు ఫైర్ టెండర్లు, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానాన్ని సురక్షితంగా దించారు.

31-1 pg 9.qxd:31-1 pg 9.qxd 1/1/02 6:07 AM Page 1



# శారీనే స్టయిల్‌గా..

ఫ్యాషన్ ఫ్యాషన్




ఇదీ శారీనే కొంచెం స్టయిల్ మారిందంతే . సౌకర్యంగా ఉండే ఫ్యాషనబుల్ డ్రెస్సుల కోసం నవతరం ఎప్పుడూ వెతుకుతుంటుంది. అలాగని సంప్రదాయాన్ని వదిలిపెట్టదు. ఈ విషయాలపై స్పష్టత ఉన్న డిజైనర్లు చీరను ఎన్ని హంగులుగా తీర్చిదిద్దుతున్నారో చూడాల్సిందే! డ్రెస్‌ను పోలి ఉండేలా.. శారీ అనిపించేలా ఇండోవెస్ట్రన్ లుక్‌తో ఆకట్టుకునేలా యంగ్‌స్టర్స్ ఆలోచనలకు తగినట్టుగా డిజైన్ చేస్తున్నారు. అన్ని రకాల ఫ్యాబ్రిక్.. కాటన్, సిల్క్, చందేరీ.. ఏ ఫ్యాషన్ శారీ అయినా ఈ డిజైన్‌కు వాడచ్చు. పల్లూను కుర్తా స్టైల్ ధరించి, నడుము భాగంలో బెల్ట్‌సెట్ చేస్తే మరో శారీ స్టైల్ మీ సొంతం అవుతుంది.





# ఆమె కళకి జాతీయ పురస్కారం..



ఒకప్పుడు ఆ ఊళ్లో మహిళల దిన చర్యంతా వ్యవసాయం చుట్టూనే సాగేది. కానీ విజయలక్ష్మి పరిస్థితిని మార్చారు. కలంకారీ కళను అక్కడివారికి పరిచయం చేశారు. రామాయణ ఘట్టాలను వస్త్రాలపై ఆవిష్కరిస్తూ తన ప్రత్యేకతను చాటు కున్నారు. ఆ చిత్రకళా ప్రయాణం ఆమెకు తాజాగా జాతీయ పురస్కారాన్నీ తెచ్చి పెట్టింది మాది శ్రీకాళహస్తి, కళాకారుల కుటుంబం. రంగుల పరిమళం, చేతిలో కలం... ఇవే మా లోకం. కలంకారీ కళను చూస్తూ... నాన్న దగ్గర ఓనమాలు నేర్చుకుంటూ పెరిగా. నా తొలి గురువు ఆయనే. పదో తరగతి పూర్తయ్యాక మా చిన్నాన్న ముని కృష్ణారెడ్డి నా కళకి మరిన్ని మెరుగులు దిద్దారు. అయితే నాకు స్ఫూర్తి మాత్రం అక్క మునిరత్నమ్మే. కలంకారీతో జాతీయ అవార్డు సాధించిన మహిళగా ఆమె పేరు మారుమోగుతోంటే... దేశంలోనే అడుగుజాడల్లో నడవాలని నిర్ణయించుకున్నా. పెళ్లయ్యాక వెంకటగిరి వ్యక్తి కుప్పంపల్లికి వచ్చా.. మారుమూల గ్రామం... నా కళకు ఆదరణ ఉంటుందా?




ఇంతటితో ప్రయాణం ఆగి పోతుందేమో అని నాలో ఎన్ని ప్రశ్నల్లో కానీ, నాన్న ఎప్పుడూ ఆడపిల్లలు తమ కాళ్ల మీద తాము నిలబడాలమ్మా. అంతేకాదు. నువ్వు నేర్చుకున్న కళ అంతరించిపోకుండా చూసుకోవాలి. దాంతో తోటివారికి ఉపాధి కల్పించగలగాలిఖి అనేవారు. ఆ మాటలే నన్ను ముందుకు నడిపాయి. మావారు, తమ్ముడు కూడా అండగా నిలవడంతో చిన్న కుటీర పరిశ్రమను మొదలు పెట్టాను. నాకంటూ ప్రత్యేకత చాటాలనుకుని వస్త్రంపై కలంకారీతో రామాయణ ఇతివృత్తాల్ని చిత్రించడం. పొట్టి సీతమ్మ అరణ్యవాస కష్టాలు, హనుమంతుని భక్తి, రామ పట్టాభిషేకం ఇలా ప్రధాన ఘట్టాలన్నీ ఆవిష్కరిస్తూ వచ్చా. కానీ.. ఇదంతా ఒకరోజులోనో, నెలలోనో సాధ్యమా? ప్రతి రేఖలో జీవం ఉండాలి. చూసేవారికి త్రేతాయుగం కళ్ల ముందు కదలాలి అనుకున్నా. రోజూ కొంత సమయం కేటాయిస్తూ చేశా ఒక ఘట్టం పూర్తయ్యాక దాన్ని సహజ రంగులతో ఉడకబెట్టడం, ఆపై ఆరబెట్టడం. వాతావరణం తేమగా ఉంటే రోజుల తరబడి ఎదురుచూడాల్సి వచ్చేది. కొన్నిసార్లు అనుకున్న రంగు రాకపోతే మళ్లీ మొదటి నుంచి మొదలు పెట్టాలి. ఒకవైపు అత్తారింట్లో బాధ్యతలు, తిరిగి కళ... రెండూ సమన్వయం చేసుకుంటూ వచ్చా. అలా పూర్తి చేయడానికి మూడేళ్లు ఓపికగా శ్రమించా. ఆ కష్టానికి ఫలితంగా రాష్ట్రపతి ప్రశంసలతోపాటు ఆమె చేతులమీదుగా ఇటీవల జాతీయ అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉంది. నిజం చెప్పాలంటే.. అవార్డుల కన్నా నా దగ్గర పనిచేసే మహిళల కళ్లలో కనిపించేమే నాకు ఎక్కువ సంతోషాన్ని స్తుంది. ఊళ్లో మహిళలు ఒకప్పుడు కలుపు తీయడానికి, ఇతర వ్యవసాయ పనులకు వెళ్లేవాళ్లు. పని ఉంటే సరే లేదా ఖాళీ. అది చూసి బాధేసింది. వాళ్లందరినీ పిలిచి కలంకారీ కళను నేర్పించా. 40 మందికి పైగా నేర్చుకున్నారు. □

# దయాస్వరూపిణి

కోల్‌కత్తా సమీపంలోని ఆ ఊరు కరవుకాటకాలతో విలవిల్లాడుతోంది. గ్రామస్థుల ఆకలి బాధలు చూసి పల్లెలోని రామచంద్రముఖర్జీ, శ్యామసుందరీదేవి దంపతులు చలించి పోయారు. రామభక్తులైన వాళ్లిద్దరూ తమకు పండిన ధాన్యంతో అన్నార్తులకు భోజన ఏర్పాట్లు చేశారు. వేడివేడిగా పులగం వండి కుటుంబసభ్యులతో కలసి వడ్డించసాగారు. గ్రామస్థులు ఆవురావురుమంటూ విస్తళ్ల వద్దకు వచ్చారు. ఆకలితో నకనకలాడుతూ ఉండటంతో పులగం వడ్డించిన వెంటనే గబగబా తిన బోయారు. కానీ అది చాలా వేడిగా ఉండటంతో తినటం ఇబ్బందిగా ఉంది. వాళ్ల పరిస్థితిని రామచంద్ర పదేళ్ల కూతురు దూరం నుంచి గమనించింది. పరుగున లోనికెళ్లి విసనకర్ర తెచ్చి, పదార్థాలు చల్లబడేందుకు విసంసాగింది. అది చూసి అంతా ఉద్విగ్నతకులోనయ్యారు. చిన్ననాటి నుంచే ఇలా తన మాతృ హృదయాన్ని, కరుణాంతరంగాన్ని ఆవిష్కరించిన ఆ దయామయి మరెవరో కాదు. రామకృష్ణపరమహంస ధర్మపత్ని, రామకృష్ణ సంఘజనని అయిన శారదాదేవి. పరుల కష్టాన్ని తన కష్టంగా భావించి పరితపించే సానుభూతి ఆధ్యాత్మిక జీవనానికి ప్రథమ అర్హత అని పసివయసులోనే నిరూపించారామె. తదనంతర కాలంలో ఆమె అన్నపూర్ణాదేవి అయ్యారు. పరమహంస శిష్యుల క్షుద్బాధనే కాదు. ఆధ్యాత్మిక పిపాసను కూడా తీర్చారు. స్థాయీ భేదం లేకుండా అందరూ శారదాదేవి మాతృప్రేమను ఆస్వాదించినవారే! ఎందరో విదేశీయులు కూడా ఆ ప్రేమమూర్తికి ప్రియశిష్యులయ్యారు. ఎవరు తనను ఆశ్రయించినా నీకొక అమ్మ ఉందని గుర్తుంచుకో! అమ్మను నేనుండగా.. ఇక భయమెందుకు? మంచివాళ్లే కాదు, తెలిసీ తెలియక చెడు నడత నడిచినవాళ్లు కూడా నా బిడ్డలే. పిల్లవాడు బట్టల్ని మురికి చేసుకుంటే. తల్లి దూరం పెడుతుందా? అంటూ అమిత ఆదరణతో అందరికీ సాంత్వననిచ్చేవారు. అందుకే రామకృష్ణ పరమహంస ప్రత్యక్ష శిష్యుడు స్వామి అభేదానంద శారదాదేవిని. శరణన్న ఆర్తుల దుఃఖాలను ఉపశమింపజేసే తల్లి, యోగీంద్రుడైన రామకృష్ణుల తో పూజలందుకున్న జగజ్జనని, యుగధర్మాన్ని ఆవిష్కరించిన తల్లి, భక్తి విజ్ఞానాలను ప్రసాదించే దయాస్వరూపిణి అయిన శారదాదేవికి నిత్యం నమస్కరిస్తున్నాను అంటూ కీర్తించారు. □

# బనానా బన్



**కావలసిన పదార్థాలు:**
అరటిపండు: ఒకటి, చక్కెర: రెండు టేబుల్ స్పూన్లు, పెరుగు: పావు కప్పు, మైదా: ఒక కప్పు, నెయ్యి: ఒక టేబుల్ స్పూన్, జీలకర్ర: పావు టీస్పూన్, బేకింగ్ సోడా: పావు టీస్పూన్, ఉప్పు: చిటికెడు, నూనె: వేయించడానికి సరిపడా.

తయారీ విధానంఒక గిన్నెలో తొక్కతీసిన అరటిపండు, చక్కెర వేసి మెత్తగా మెదపాలి. పెరుగు, నెయ్యి, ఉప్పు, బేకింగ్ సోడా జోడించాలి. మైదాపిండి, జీలకర్ర కూడా వేసి నీళ్లు పోయకుండా ముద్దలా చేసి నాలుగు గంటలపాటు మూతపెట్టి పక్కన పెట్టాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి వేడి చెయ్యాలి. పిండి మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని కాస్త మందంగా చిన్నచిన్న పూరీల్లా ఒత్తుకోవాలి. వీటిని కాగిన నూనెలో వేసి రెండు వైపులా కాల్చుకుంటే బనానా బన్‌లు సిద్ధం.కారంకారంగా చట్నీతో, తీయతీయగా తేనెతో తినవచ్చు.

# తీపి రుచి

ఆరోగ్య భాగ్యం

నాలుక కొన భాగంలో తీపి రుచిని తెలిపే రుచి మొగ్గలుంటాయి. తీపి తిన్నప్పుడు నోరు తియ్యగా అవుతుంది. స్వీట్‌నెస్ అనేది కాంప్లెక్స్ ఫిజయోలాజికల్ ప్రాసెస్ అని చెప్పవచ్చు. ఇవి రెండు రకాలు అని చెప్పవచ్చు. **1. నేచురల్ షుగర్స్:** గ్లూకోజ్, సూక్రోజ్, ఫ్రక్టోజ్, మాల్టోజ్, లాక్టోజ్ అనే 5 ఎనర్జీని, విటమిన్స్‌ని కల్గి ఉంటాయి. ఉదా: ఆపిల్ అరటి, చెర్రీస్, కివి. మాంగో, తేనె, మెలన్స్ బొప్పాయి, పియర్, పీచెస్, ఆప్రికాట్ వంటి పండ్లు. చిలగడదుంపలు, బీట్‌రూట్, క్యారట్, దోస, ఆలివ్, పొటాటో వంటి కూరగాయలు. జీడి, కోకోనట్స్, పిస్తావంటి నట్స్

**2. అన్‌నేచురల్ షుగర్స్ :** వీటిలో కెమికల్ కాంపౌడ్స్ అయిన ఆల్డహైడ్ కీటోన్స్, షుగర్ ఆల్కహాల్ ముఖ్యమైనవి. అమినో ఆసిడ్స్ గల పదార్థాలు అలనైట్, గ్లైసిన్, సెరీన్. ఉదా: కాండీ, ఫ్రూట్ జ్యూస్, కేక్, కుక్కీస్ ఆర్టిఫిషియల్ స్వీటెనర్స్ :దీన్నే షుగర్ సబ్‌స్టిట్యూట్స్ లేదా ఫుడ్ అడిటివ్స్ అంటారు. వీటినే కృత్రిమ చెక్కెర పదార్థాలు అంటారు. ఉదా: ఆస్పార్టెమ్, ఎసిసల్ఫేమ్ శాక్రిన్, సూక్రలోస్, మిరాక్యులిన్చ స్టీవియమా. దీనిలో ఎటువంటి కెలరీలుండవు. పెగటివ్ ఎఫెక్ట్స్ కల్గి ఉంటాయి. మామూలు షుగర్ కన్నా 600 రెట్లు ఎక్కువ తీపిగా ఉండడం వల్ల ఆరోగ్యంపై విపరీతమైన ప్రభావాన్ని చూపుతుంది. దీనివల్ల కేన్సర్స్ ఎక్కువగా వచ్చే అవకాశముంది.

**కారణాలు :** చక్కెర శరీరానికి శీఘ్రశక్తిని అందించే ఒక సాధారణ కార్బోహైడ్రేట్. ఇది వాత పిత్తాన్ని తగ్గించి కఫాన్ని ఎక్కువ చేస్తుంది. కీటోజెనిక్ డైట్‌ని తీసుకున్న, శ్వాసనాళాల్ని ప్రభావితం చేసే అంటువ్యాధులు వచ్చిన తక్కువ కార్బోహైడ్రేట్‌నవన తీసుకోవడం వల్ల జలుబు, ఫ్లూ, సైనస్ ఇన్ఫెక్షన్స్, దయాబెటిస్. థైరాయిడిజమ్. వచ్చినపుడు లాలాజలంలో అధిక గ్లూకోజ్ ఉంటుంది, న్యూరాలాజికల్ కండీషన్స్, నర్వ్‌డామేజ్, మూర్ఛలు, స్టోక్ ఆసిడ్ రిఫ్లెక్స్ ఉన్న గర్భధారణలో హార్మోనల్ ఇంబాలెన్స్, విటమిన్ల లోపం కల్గి కీమోథెరపీ వల్ల మందుల వాడకం వల్ల లంగ్, కోలన్ కేన్సర్, చెవి ఇన్ఫెఇక్షనర్, బి12 జింక్ లోపాలు, చిగుళ్ళ వాపు ఉన్న కొన్ని మందుల సైడ్ ఎఫెక్ట్స్ వల్ల, సెగార్స్, ముక్కు, గొంతు ఇన్ఫెక్షన్స్, దంత సమస్యలున్న, రసాయనాల వాడకం వల్ల సుడోమోనాస్ బాక్టీరియా ఇన్ఫెక్షన్ వల్ల నోటిలో తీపి రుచి వస్తుంది. స్ట్రెస్‌లో గ్లూకోకిర్టికాయిడ్స్ వల్ల డైరెక్ట్‌గా టేస్ట్ రిసెప్టర్స్ పై పని చేయడం వల్ల, కిడ్నీ, లివర్ డిస్‌ఫంక్షన్స్ వల్ల, కీటో అసిడోసిస్ వల్ల రుచిలో తేడా వస్తుంది. కొన్ని రకాల పురుగుల మందులు స్మోకింగ్ చేయడం వల్ల 30% జెనిటిక్‌గా టిఎఎస్1ఆర్-టిఎఎస్1 ఆర్2, టిఎఎస్1 ఆర్3జీన్స్ వల్ల, ఎన్విరానమెంటల్ ఫ్యాక్టర్స్ వల్ల తీపి రుచిలో తేడాలుంటాయి. రుచిని తెలిపే రుచి మొగ్గలు నోటిలోనే కాకుండా జీర్ణకోశం పొరల్లో, పాంక్రియాటిక్ కణాల్లో, ముక్కులోని నాసల్ ఎపిథిలియంలో, వృషణాల్లో,వీర్యకణాల్లో కూడా ఉంటాయి. ఇది ఆకలి, సంతృప్తి, రంగు, వాసనని బట్టి మారుతుంటుంది. తీపి లక్షణాలు: ఇది చల్లగా, ఆయిలీగా, మెత్తగా, బరువుగా ఉండి జీర్ణం కాదు ఇవి ఎక్కువ శక్తిని, సంతోషాన్ని శరీరానికి తేమని అందిస్తుంది. ప్రభావం : దీని ప్రభావం థైరాయిడ్, ఊపిరి తిత్తుల పైభాగం, నోరు, జీర్ణకోశం, యూరిన్, జననేంద్రియాలపై ప్రభావం చూపుతుంది. □



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

# 'సీతా పయనం' నుంచి 'పయనమే' సాంగ్



శ్రీ రామ్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై మల్టీ టాలెంటెడ్ నటుడు, దర్శకుడు యాక్షన్ కింగ్ అర్జున్ దర్శకత్వంలో రాబోతోన్న కొత్త చిత్రం 'సీతా పయనం'. ఈ మూవీలో యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్ హీరోయిన్‌గా తెరకు పరిచయం కాబోతోన్నారు. ఈ సినిమాలో నిరంజన్, సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ ఇతర ముఖ్య పాత్రల్ని పోషించారు. యాక్షన్ కింగ్ అర్జున్ కూడా ఓ ప్రత్యేకమైన పాత్రలో నటించారు. అతని మేనల్లుడు యాక్షన్ ప్రిన్స్ ధ్రువ సర్జా మరో స్పెషల్ కామియో రోల్ పోషించారు. ఈ మూవీని ఫిబ్రవరి 14న రిలీజ్ చేయబోతో న్నారు. ఇక ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటి వరకు వదిలిన కంటెంట్, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక ఈ క్రమంలో "పయనమ్మే పాటను చిత్రయూనిట్ రిలీజ్ చేసింది. ఈ పాటను కాసర్ల శ్యాం రచించారు. అనూప్ రూబెన్స్ అందించిన బాణీ ఎంతో క్యాచీగా ఉంది. ఈ మెలోడియస్, రొమాంటిక్ పాటను అనూప్ రూబెన్స్, సత్య ప్రకాష్ కలిసి ఆలపించారు. ఇక ఈ పాటలో అర్జున్, అనూప్ రూబెన్స్ కనిపించి అందరినీ సర్ ప్రైజ్ చేశారు. హీరో, హీరోయిన్ల కెమిస్ట్రీని కూడా ఈ లిరికల్ వీడియోలో చక్కగా చూపించారు. ప్రస్తుతం షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్ని పూర్తి చేశారు

# 'అసురగణ రుద్ర' మెలోడీ సాంగ్

యంగ్ ట్యాలెంటెడ్ నరేష్ అగస్త్య హీరోగా నటిస్తున్న థ్రిల్లర్"అసురగణ రుద్ర. సంగీర్తన విపిన్, ఆర్యన్ రాజేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మురళీ కాట్రాగడ్డ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కమ్ముల ప్రొడక్షన్స్ పతాకంపై మురళి కమ్ముల, వంశీ కాంజుల నిర్మిస్తున్నారు.తాజాగా మేకర్స్ "నీ మాయలో పడేట్టుగ్గా అనే సాంగ్‌ను రిలీజ్ చేశారు. శేఖర్ చంద్ర ఈ పాటను ఎంతో సున్నితంగా హృద యాన్ని తాకే బ్యూటీఫుల్ మెలోడీగా కంపోజ్ చేయగా, చైతు సత్సంగి అందించిన లిరిక్స్ పాటకు మరింత ప్రాణం పోశాయి. రమ్య బెహరా, సిద్ధార్థ్ మీనన్ వోకల్స్ మెలోడీని మరో స్థాయికి తీసుకెళ్లాయి. కొత్తగా పెళ్లయిన జంట ప్రేమను సెలబ్రేట్ చేసే ఈ సాంగ్‌లో లీడ్ పెయిర్ మధ్య కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. మొత్తం మీద ఈ పాట మ్యూజిక్ లవర్స్ మనసుల్లో ప్రత్యేక స్థానం సంపా దించుకుంటోంది.ఈ చిత్రానికి అమర్‌నాథ్ బొమ్మిరెడ్డి డీవోపీ, శ్రీకాంత్ పట్నాయక్ ఆర్ ఎడిటర్, ప్రొడక్షన్ డిజైనర్ రఘు కులకర్ణి. నటీనటులు : నరేష్ అగస్త్య, సంగీర్తన విపిన్, మురళీ శర్మ, శత్రు, రవివర్మ, శుభలేఖ సుధాకర్, ప్రియాంక శర్మ, ఆర్యన్ రాజేష్, అమిత్ శర్మ, దేవి ప్రసాద్, ఆమని, నిఖిల్ దేవదూల, బేబీ శ్రీదేవి



# 'భగవంతుడు' మూవీ టీజర్ రిలీజ్

హీరోలు సందీప్ కిషన్, విశ్వక్ సేన్ చేతుల మీదుగా హీరో తిరువీర్ "భగవంతుడు" మూవీ టీజర్



రిలీజ్..ప్రొడ్యూసర్ సెవెన్ హిల్స్ సతీష్ మాట్లాడుతూ రవి పనస నాకు మంచి మిత్రుడు. ఒకప్పుడు నన్ను ప్రొడక్షన్ వద్దు అనేవాడు. ఇప్పుడు తనే సినిమా చేస్తున్నాడు. నటుడు క్రిష్ మాట్లాడుతూ 'భగవంతుడు' సినిమాలో నేనొక ఇంపార్టెంట్ రోల్ చేశాను. నటుడు జబర్దస్త్ అభి మాట్లాడుతూ 'భగవంతుడు' మూవీ టీజర్ చూస్తుంటే గూస్ బంప్స్ వచ్చాయి.నటుడు రవీందర్ విజయ్ మాట్లాడుతూ వేణు ఊడుగుల అన్న నన్ను ప్రోత్సహిస్తుంటారు. నటుడు మైమ్ మధు మాట్లాడుతూ 'భగవంతుడు' నా కెరీర్ లో గుర్తుండిపోయే సినిమా అవుతుంది.దర్శకనిర్మాత మధుర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రవి పనస నాకు 2005 నుంచి తెలుసు. మేమిద్దరం ఒకేసారి ఇండస్ట్రీలో జర్నీ స్టార్ట్ చేశాం. మాతో పాటు ఎన్నో మూవీస్ కు వర్క్ చేశారు రవి పనస. ఆయన సినిమాలు ప్రొడ్యూస్ చేస్తానంటే నేనే ప్రొడక్షన్ రిస్క్ వద్దు అని చెప్పేవాడిని. 20 ఏళ్ల తర్వాత ఆయన కల నెరవేరుతుండటం సంతోషంగా ఉంది."ల మాట్లాడుతూ డైరెక్టర్ గోపి నాకు మంచి మిత్రులు. ఆయన నా విరాటపర్వం మూవీకి రైటర్ గా వర్క్ చేశారు. మీడియాలో పనిచేస్తున్న గోపిని ధైర్యంగా ఇండస్ట్రీకి రమ్మని నేనే ప్రోత్సహించాను. డైరెక్టర్ జి.జి. విహారి మాట్లాడుతూ నేను సినిమా పాత్రికేయుడిగా కెరీర్ స్టార్ట్ చేశా. "భగవంతుడు" మూవీ టీజర్ మీ అందరికీ నచ్చిందని నమ్ముతున్నాను. నాతో ట్రావెల్ చేసిన నాకు సపోర్ట్ చేసిన మా టీమ్ అందరికీ థ్యాంక్స్. నటుడు రిషి మాట్లాడుతూ సైతాన్ వెబ్ సిరీస్ తర్వాతనేను తెలుగు చేస్తున్న చిత్రమిది.

# 'ఓం శాంతి శాంతి శాంతిః ' ఆడియన్స్ సర్‌ప్రైజ్ అవుతారు: నిర్మాత సృజన్ యరబోలు



మల్టీ ట్యాలెంటెడ్ తరుణ్ భాస్కర్ లీడ్ రోల్ లో నటిస్తున్న హిలేరియస్ విలేజ్ కామెడీ ఎంటర్ టైనర్ 'ఓం శాంతి శాంతి శాంతిః.' ఈషా రెబ్బా హీరోయిన్‌గా నటిస్తున్నారు. సజీవ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఇప్పటికే విడుదలై ప్రమోషనల్ కంటెంట్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఓం శాంతి శాంతి శాంతిః జనవరి 30న వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా నిర్మాత సృజన్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ కథతో మీ జర్నీ ఎప్పుడు మొదలైంది?**
నాకు యూఎస్ లో ఫస్ట్ డే మార్నింగ్ షో సినిమా చూడటం అలవాటు. దాదాపు అన్ని భాషల సినిమాలు చూస్తుంటాను. ఈ సినిమా చూసిన మరుక్షణమే ఇది తెలుగులో బాగా వర్క్ అవుట్ అవుతుందని పించింది.

**మిమ్మల్ని అంతలా ఆకట్టుకున్న ఎలిమెంట్స్ ఏమిటి?**
చిన్నప్పుడు నుంచి ఊర్లో కనిపించిన పాత్రలు అనిపించాయి. అమ్మాయిలపై చేయి చేసుకోవడం చూస్తుంటాం. కానీ వాళ్లు రివర్స్ అయితే పరిస్థితి ఏమిటి అనే పాయింట్ నాకు చాలా నచ్చింది.

**ఈషా ఎంతవరకు తన పాత్రకు జస్టిఫికేషన్ చేశారు?**
దర్శనతో తనకి పోలికే ఉండదు. చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. తనదైన నటన కనబరిచింది. తన కెరీర్‌లో గుర్తిండిపోతుంది.

**తరుణ్ భాస్కర్ గారిని కేవలం నటుడుగానే అడిగారా?**
నిజానికి తరుణ్‌ని డైరెక్షన్ కూడా అడిగాను. అయితే తను రీమేక్స్ చేయనని చెప్పారు. కేవలం నటుడుగానే కొనసాగు తానని మొదటి నుంచి చాలా క్లియర్‌గా చెప్పారు.

**షూటింగ్ ఎక్స్పీరియన్స్ ?**
షూటింగ్ అంతా గోదావరి ప్రాంతంలో చేశాం. దర్శకుడు కి పూర్తి స్వేచ్ఛ ఇచ్చాము. జై క్రిష్ మ్యూజిక్ గురించి చాలా ప్రత్యేకంగా మాట్లాడుకుంటారు.

# తెర

# కోమలి ప్రసాద్ 'మండవెట్టి'



కోమలి ప్రసాద్ ప్రధాన పాత్రలో శరణ్ రాజ్ సెంథిల్ కుమార్ దర్శకత్వంలో మండవెట్టి.. హీరోయిన్ కోమలి ప్రసాద్ తన 'మండవెట్టి' చిత్రంతో తమిళంలో ఎంట్రీ ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇది పవర్‌ఫుల్ ఫిమేల్ ఓరియెంటెడ్ సూపర్ నేచురల్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. ఆమె సినీ కెరీర్‌లో ఇదొక ముఖ్యమైన, కొత్త చాప్టర్. ఈ సందర్భంగా తనకు ప్రేక్షకుల ప్రేమ, ఆశీస్సులు కావాలని కోరుతూ కోమలి మనస్ఫూర్తిగా కోరుకున్నారు. 'మండవెట్టి' సినిమాను ప్రారంభించటం తమకెంతో గర్వంగా ఉందని చెప్పిన చిత్ర యూనిట్ సినిమాకు సంబంధించిన విషయాలను బయటకు చెప్పలేదు.

# శ్రీరామ్ 'ది మేజ్' ఫస్ట్‌లుక్ అండ్ గ్లింప్స్



ఆడవారి మాటలకు అర్థాలే వేరులే, ఒకరికి ఒకరు వంటి సూపర్‌హిట్ చిత్రాలతో తెలుగులో అందరికి సుపరిచితుడైన కథానాయకుడు శ్రీరామ్. ఈయన తమిళంలో పలు విజయవంతమైన చిత్రాల్లో హీరోగా నటించిన సంగతి తెలిసిందే. తాజాగా శ్రీరామ్ హీరోగా తెలుగులో తెరకెక్కుతున్న చిత్రం 'ది మేజ్'. ప్రియాంక శర్మ , హృతిక శ్రీనివాసన్ నాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి డాక్టర్ రవికిరణ్ గడలే దర్శకుడు. కేఎస్‌ఆర్ సమర్పణలో ఉదయ్ రెడ్డి క్రియేషన్స్ పతాకంపై ఉదయ్ కె. రెడ్డి పల్వాయి, కె. శ్రీధర్ రెడ్డి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గురువారం ఈ చిత్రం ఫస్ట్‌లుక్‌తో పాటు టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేశారు మేకర్స్. దర్శకుడు డాక్టర్ రవికిరణ్ గడలే చిత్ర విశేషాలను తెలియజేస్తూ ఈ సినిమా ఒక మానసిక వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి జీవితాన్ని కేంద్రంగా తీసుకొని సాగుతుంది. అతని వాస్తవిక జీవితం మరియు మానసిక స్థితి అంతగా కలిసిపోయి ఉంటాయి కాబట్టి, అతను ఒక కలల ప్రపంచంలో జీవిస్తున్నట్టే అనిపిస్తుంది.ఈ సినిమా జ్ఞాపకాలు, గ్రహణశక్తి వంటి అంశాలను లోతుగా పరిశీలిస్తూ,"నిజం అంటే ఏమిటి?" అనే ప్రశ్నను ప్రేక్షకుల ముందుంచుతుంది. మర్మమైన ఆ వ్యక్తి ఉనికి చివరి వరకు ఒక ప్రశ్నగానే మిగులుతుంది. అతను కథానాయకుడి అవచేతన మనస్సుకు ప్రతీకనా? భయం, అపరాధభావం లేదా గతంలోని గాయాల రూపమా? లేక నిజంగానే అతని జీవితంతో ముడిపడి ఉన్న ఎవరైనా వ్యక్తినా? ఆ ప్రశ్నకు సమాధానం అతని మానసిక స్థితిని అర్థం చేసుకునేందుకు కీలకంగా మారుతుంది. మొత్తంగా, ఈ సినిమా వాస్తవం మరియు భ్రమల మధ్య సరిహద్దులను చెరిపేస్తూ, ప్రేక్షకులను చివరి వరకూ ఉత్కంఠలో ఉంచుతుంది.

31-1pg10.qxd:31-1pg10.qxd 1/1/02 6:03 AM Page 1





## ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో గాడెక్కి, పీర్స్‌కు మిక్స్‌డ్ డబుల్స్ కిరీటం

## ఫైనల్స్‌కు అల్కరాజ్

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో మిక్స్‌డ్ డబుల్స్ కిరీటాన్ని గాడెక్కి-పీర్స్ జోడీ దక్కించుకుంది. ఇదే సమయంలో స్పెయిన్ సంచలనం, వరల్డ నంబర్ 1 కార్లోస్ అల్కరాజ్ ఫైనల్లోకి అడుగుపెట్టాడు. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియన్లు ఒలివియా గాడెక్కి-జాన్ పీర్స్ 4-6, 6-3, 10-8 తేడాతో ఫ్రెంచ్ జంట క్రిస్టినా మ్లాడెనోవిక్-మాన్యుయెల్ గినార్డ్‌ను ఓడించి, 37 సంవత్సరాల తర్వాత ఆస్ట్రేలియన్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్‌ను నిలబెట్టుకున్న తొలి జంటగా నిలిచారు. తొలి గేమ్‌లో మ్లాడెనోవిక్-గినార్డ్ పీర్స్‌ను బ్రేక్ చేసి ఆధిక్యాన్ని పదిలం చేసుకున్నారు. కానీ ఆస్ట్రేలియన్లు 2-2తో సమం చేయడానికి తీవ్ర ప్రయత్నంలో తిరిగి పోరాడారు. సెట్ కోసం సర్వ్ చేస్తున్నప్పుడు మ్లాడెనోవిక్ బ్రేక్ అయ్యాడు. కానీ ఫ్రెంచ్ జంట గినార్డ్ సర్వ్‌లో 6-4తో దాన్ని ముగించింది. ఈ ఆస్ట్రేలియన్ ద్వయం రెండవ సెట్‌లో స్థిరపడి, ప్రారంభంలోనే బ్రేక్ వేసి 3-1 ఆధిక్యంలోకి వెళ్ళి సర్వ్‌ని నిలబెట్టుకోగలిగింది. పీర్స్ రెండవ సెట్‌ను ఏస్‌తో 10 పాయింట్ల టైబ్రేక్‌కు బలవంతం చేశాడు. మ్లాడెనోవిక్ తొలి డబుల్ ఫాల్ట్ రెండవ సర్వ్‌లో ఫ్రెంచ్ ద్వయం 7-5తో ఆధిక్యంలోకి వెళ్లే ముందు, సర్వింగ్ జట్టు వరుసగా ఐదు పాయింట్లు కోల్పోవడంతో ముగింపుకు దారితీసింది. అలాగే సెమీఫైనల్‌లో అలెగ్జాండర్ జ్వెరెవ్‌ను ఓడించి ఫైనల్‌లోకి అల్కరాజ్ చేరుకున్నాడు. హోరాహోరీ సాగిన ఈ పోరులో 6-4, 7-6(5), 6-7 (3), 6-7 (4), 75 తేడాతో అల్కరాజ్ విజయం సాధించాడు.



# స్వదేశంలో టీమిండియాకు షాక్

### టీ20ల్లో 210 + లక్ష్య ఛేదన అంటేనే టెర్రర్

### అతిపెద్ద పరాజయాల లిస్ట్‌లో విశాఖ అగ్రస్థానం

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టు సాధారణంగా స్వదేశంలో అద్భుతమైన ప్రదర్శనలతో ప్రత్యర్థులను మట్టికరిపిస్తుంది. అయితే కొన్ని సందర్భాల్లో మాత్రం నిరాశపరిచే రీతిలో పరాజయాలు కూడా ఎదురయ్యాయి. ప్రధానంగా పొట్టి ఫార్మాట్‌లో టీమిండియా దూసుకుపోతున్నప్పటికీ, త్వరలో ప్రారంభం కాబోతోన్న టీ20 వరల్డ్ కప్ ముంగిట ఓ అంశం కలవరపెడుతోంది. టీ20ల్లో ఇప్పటికే భారత్ వరుసగా 11 సిరీస్‌ల్లో విజయం సాధించి జోష్‌లో ఉంది. అయితే 210+ పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో మాత్రం తడబాటుకు గురవుతోంది. జట్టులో స్టార్ ప్లేయర్లు ఉన్నప్పటికీ టీ20 చరిత్రలో టీమిండియా ఇప్పటిదాకా 210 పరుగులకు పైగా లక్ష్యాన్ని ఒక్కసారి కూడా ఛేదించలేదు. దీంతో ఇది వరల్డ్ కప్ ముంగిట భారత్‌కు పెద్ద బలహీనత అయినా ఈ సారి అటువంటి అవకాశం ఇవ్వకుండా దూకుడుగా ముందుకు వెళ్లాలనే పట్టుదలతో ఉంది. భారత్ టీ20ల్లో ఇప్పటిదాకా 118 సార్లు ఛేజ్ చేసింది. అందులో 80 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. ఇందులో ఒక్క మ్యాచ్‌లో కూడా 210+ టార్గెట్ లేకపోవడం గమనార్హం. మరో 34 టీ20ల్లో ఓటమి పాలైంది. మిగిలిన నాలుగు మ్యాచ్‌ల ఫలితాలు తేలలేదు. ముఖ్యంగా భారీ పరుగుల తేడాతో ఓడిన మ్యాచ్‌లు భారత క్రికెట్ చరిత్రలో ప్రత్యేకంగా నిలిచిపోయాయి. సొంతగడ్డపై భారీ పరాజయాల జాబితా ఓసారి చూస్తే 2025లో ముల్లాన్పూర్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో భారత జట్టుకు స్వదేశంలో పరుగుల పరంగా ఎదురైన అతిపెద్ద పరాజయంగా నిలిచింది. ఈ మ్యాచ్‌లో భారత్ 51 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ ఫలితం భారత అభిమానులకు పెద్ద షాక్ అనే చెప్పాలి. ఇక టీమిండియా అతి పెద్ద ఓటముల్లో ఐదు టీ20 సిరీస్ భాగంగా ఈ నెల 28న విశాఖలో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్ రెండో స్థానంలో ఉంది. ఈ మ్యాచ్‌లో భారత్ 50 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. ఈ ఓటమి టీమిండియా ప్రదర్శనపై ప్రశ్నలు లేవనెత్తింది. 2022లో ఇండోర్లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ 49 పరుగుల తేడాతో ఓడింది. అప్పట్లో బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ జట్టు విఫల మైంది. 2016లో నాగ్పూర్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 47 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. న్యూజిలాండ్‌మంచి ప్రదర్శనతో భారత్‌పై ఆధిపత్యం చెలాయించింది. అలాగే 2017లో రాజ్‌కోట్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 40 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. స్వదేశంలో వరుసగా న్యూజిలాండ్ చేతిలో ఎదురైన ఈ ఓటములు అప్పట్లో పెద్ద చర్చకు దారి తీశాయి. మొత్తంగా చూస్తే భారత్ స్వదేశంలో బలమైన జట్టే అయినప్పటికీ కొన్ని మ్యాచ్‌లో మాత్రం చేతులెత్తేసింది.






## సెమీస్‌కు ఢిల్లీ వారియర్స్: పంజాబ్ రాయల్స్‌పై 5-4తో విక్టరీ

**న్యూఢిల్లీ:** ప్రో రెజ్లింగ్ లీగ్-2026 చివరి లీగ్ మ్యాచ్‌లో ఢిల్లీ దంగల్ వారియర్స్ పంజాబ్ రాయల్స్‌పై 5-4 తేడాతో అద్భుత విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరుకుంది. ఢిల్లీ జట్టు నిర్ణయాత్మక క్షణం మ్యాచ్‌లోని ఎనిమిదో టైలో వచ్చింది. దీనిలో తురాన్ బేరామోవ్ అండర్23 ఆసియా ఛాంపియన్ చంద్రమోహన్‌ను ఆధిపత్య ప్రదర్శనతో ఓడించి టైను 4-4తో సమం చేశాడు. తద్వారా ఢిల్లీ చివరి నాలుగు స్థానాలను కైవసం చేసుకుంది. అంతకుముందు, మహిళల 62 కిలోల పోటీలో ఫైటర్ ఆఫ్ ది మ్యాచ్ అనా గొడినెజ్ విజయంతో పంజాబ్‌ను పోటీలో నిలిపింది. 6 పాయింట్లతో ఇప్పటికే సెమీఫైనల్ బెర్త్‌ను నిర్ధారించుకున్న పంజాబ్ రాయల్స్ (76 కిలోల) మహిళల విభాగంలో ప్రియా మాలిక్ వ్యూహాత్మక పోటీలో అనస్తాసియా అల్పీవాను 2-0 తేడాతో ఓడించి టైను బలంగా ప్రారంభించింది. పురుషుల విభాగంలో (86) ఢిల్లీ వాఫైపూర్ హది భక్తియార్ ధీటుగా స్పందించి నిరంతర దాడితో సందీప్ మాన్‌ను 20-7 తేడాతో ఓడించి టైను సమం చేశాడు. ఆ తర్వాతపురుషుల విభాగంలో (65) అనుజ్ కుమార్‌పై కెప్టెన్ సుజీత్ కల్కల్ 10-1 తేడాతో గెలుపొందగా, చిరాగ్ చికారాపై శుభమ్ కౌశిక్ 9-0 తేడాతో ఆధిక్యాన్ని 3-1కి పెంచడంతో ఢిల్లీ దూసుకెళ్లింది. మహిళల విభాగంలో (57) రజనితా జాంగ్రా పంజాబ్ ను వెనక్కి నెట్టి, కార్లా గొడినెజ్ గొంజాలెజ్ పై 5-1 తో విజయం సాధించింది. మహిళల బౌట్‌లో (62) మళ్లీ జోరు పెంచిన అనా గొడినెజ్ మొదటి పీరియడ్‌లో 5 పాయింట్ల భారీ త్రోతో ఆధిక్యాన్ని సాధించగా, రెండవ పీరియడ్‌లో అంజ్లీ ప్రతిఘటనను ఎదుర్కొన్నప్పటికీ, 11-7 విజయాన్ని సాధించింది.

## స్క్వాష్ ఆన్ ఫైర్ ఓపెన్‌లో చోత్రాణి, అనాహత్ విజయం




**న్యూఢిల్లీ:** స్క్వాష్ ఆన్ ఫైర్ ఓపెన్‌లో భారత్ షట్లర్లు వీర్ చోత్రాని, అనహాత్ సింగ్ ప్రత్యర్థులను మట్టికరింపించగా, వేలవన్ సింథిల్ కుమార్ ఓటమిపాలయ్యాడు. వాషింగ్టన్‌లో శుక్రవారం జరిగిన 16వ రౌండ్‌లో ఐదు గేమ్‌ల థ్రిల్లర్‌లో చోత్రాని ఫ్రెంచ్ ప్రపంచ 19వ నంబర్ బాప్టిస్ట్ మసోట్టిని ఓడించింది. ప్రపంచ 49వ ర్యాంకర్ చోత్రాని వరుసగా రెండోసారి పునరాగమనం చేసి 4వ ర్యాంకర్ మసోట్టిని 11-6, 7ı11, 8-11, 11-1, 11-9తో ఓడించాడు. మొదటి రౌండ్‌లో బాలాజ్ ఫర్కాస్‌ను చోత్రాని 2-1, 8-2 తేడాతో ఓడించాడు. తదుపరి 24 గంటల తర్వాత ఫ్రాన్స్‌కు చెందిన మసోట్టిని ఓడించడానికి మరోసారి ఐదు గేమ్‌లు అవసరమయ్యాయి, ఉత్కంఠత నిండిన ఐదవ గేమ్‌లో అతను ఐదు మ్యాచ్ బంతులతో 10-4,ఆపై 10-9 వద్ద స్మార్ట్ బ్యాక్ హ్యాండ్ డ్రాప్‌తో ఆరవదాన్ని తీసుకున్నాడు. ఐదు మ్యాచ్‌లలో ముహమ్మద్ అసిమ్ ఖాన్‌పై గెలవడానికి డెక్లాన్ జేమ్స్ 2-0 తేడాతో వెనుకబడి ఉన్నప్పటికీ, చోత్రాని ఈ మ్యాచ్‌లో 72 నిమిషాల పాటు జరిగిన పోరును 11-7 తేడాతో ముగించాడు. అలాగే నంబర్ 2 సీడ్ కార్డెనాస్ సెంథిల్‌కుమార్‌పై మరో అద్భుత ప్రదర్శన చేసి గెలుపొందాడు. మహిళల విభాగంలో ఏడో సీడ్ అనహత్ సింగ్ రెండో రౌండ్‌లో హేలీవార్డ్ (రిపబ్లిక్ ఆఫ్ సౌతాఫ్రికా)ను 11-5, 11-8, 12-14, 11-5 తేడాతో ఓడిం చింది. ఆమె క్వార్టర్ ఫైనల్స్‌లో ఈజిప్టుకు చెందిన రెండో సీడ్ సనా ఇబ్రహీంతో తలపడనుంది.

## థాయిలాండ్ మాస్టర్స్‌లో ఇషా చేతిలో రెండో సీడ్ ఓటమి

కిరణ్ జార్జ్ నిష్క్రమణ



**న్యూఢిల్లీ:** థాయిలాండ్ మాస్టర్స్- 2026, సూపర్ 300 టోర్నమెంట్‌లో భారత్ షట్లర్ ఇషారాణి బారువా రెండవ సీడ్‌ను ఓడించగా, కిరణ్ జార్జ్ నిష్క్రమించాడు. చైనీస్ తైపీకి చెందిన రెండవ సీడ్ సంగ్ షో యున్‌పై విజయం సాధించి భారత్‌కు చెందిన ఇషారాణి బారువా క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. మహిళల సింగిల్స్‌లో ప్రపంచ 48వ ర్యాంక్‌లో ఉన్న ఇషా, 1 గంటా 2 నిమిషాల పాటు జరిగిన పోరులో 21-13, 14-21, 21-14 తేడాతో విజయం సాధించింది. 16వ రౌండ్‌లో మెరిసిన ఏకైక భారత మహిళల సింగిల్స్ షట్లర్ బారువాతో పాటు, దేవిక సిహాగ్ కూడా సీడెడ్ ప్రత్యర్థిని ఓడించింది. చైనీస్ తైపీకి చెందిన ఎనిమిదో సీడ్ తుంగ్ సియోటాంగ్‌పై జరిగిన మ్యాచ్‌లో సిహాగ్ కేవలం 32నిమిషాల్లోనే 21-14, 21-14 తేడాతో సునాయాసంగా విజయం సాధించాడు. అలాగే మన్నెపల్లి తరుణ్ కూడా పురుషుల సింగిల్స్‌లో చైనీస్ తైపీకి చెందిన టింగ్‌యెన్ చెన్‌పై 21-17, 14-21, 24-22 తేడాతో గట్టి పోరా టంతో గెలిచి క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. గంటా 18 నిమిషాల తర్వాత విజయం సాధించాలని భారత ఆటగాడు తీవ్రంగా ప్రయత్నించడంతో ఇది ఉత్కంఠభరితంగా సాగింది. ఇక పురుషుల సింగిల్స్‌లో ఏడో సీడ్ కిరణ్ జార్జ్ ఇండోనేషియాకు చెందిన ప్రహ్దిస్కా బాగాస్ షుజివో చేతిలో కేవలం 36 నిమిషాల్లోనే 16-21, 11-21 తేడాతో ఓడిపోయాడు. వలిశెట్టి శ్రియాన్షి, అన్మోల్ ఖర్బ్ కూడా మూడు ఆటల నిర్ణయాత్మక మ్యాచ్‌లలో వారివార మహిళల సింగిల్స్ మ్యాచ్‌లలో ఓడిపోవడం ద్వారా థాయ్‌లాండ్ మాస్టర్స్‌లో వారి ప్రచారాలకు తెరపడింది.

## నెస్లే ఇండియా నికరలాభం రూ.1018 కోట్లు




**ముంబయి,జనవరి 30:** నెస్లే ఇండియా నికరలాభాల్లో 46శాతం వృద్ధిని నమోదుచేసింది. ప్యాకేజ్డ్ ఫుడ్ ఐటమ్స్‌లో భారీ వృద్ధి కనిపించింది. మ్యాగీ నూడిల్స్,కిట్‌క్యాట్ చాకొలేట్స్ వంటివాటిలో భారీ మార్కెట్ జరిగింది. పన్ను రాయితీలు కూడా కొంతమేర వ్యయాన్ని పెంచాయి. స్విస్ ఫుడ్ మేజర్ భారత యూనిట్ నికరలాభం మూడో త్రైమాసికంలో రూ.1018 కోట్లుగా వెల్లడించింది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో రూ.696 కోట్లు ఆర్జించింది. కంపెనీ షేర్లు నాలుగుశాతం పెరిగినట్లు కంపెనీ ప్రకటించింది. ద్రవ్యోల్బణం దిగిరావడం కూడా ప్రభుత్వ ఆదాయవనరులు, వినియోగరంగంలో పన్ను రాయితీలు అంటే జిఎస్టీ హేతుబద్ధీకరణ వంటివి కంపెనీ లాభాలకు కలిసొచ్చాయి. మూడోత్రైమాసికంలో నెస్లే రాబడులు 19శాతం పెరిగి 5667 కోట్లుగా ఉన్నాయి. కిట్‌క్యాట్, మంచ్ చాకొలేట్‌బ్రాండ్‌లు రెండంకెల వృద్ధిని నమోదుచేసాయి. గ్రామీణప్రాంతాల్లోకూడా డిమాండ్ పెరిగి ఆన్‌లైన్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌ల్లో ఎక్కువ ఆర్డర్లు వచ్చాయి. సిఎండి మనీష్ తివారి మాట్లాడుతూ జిఎస్టీ హేతుబద్ధీకరణ, మా పెట్టుబడులు ఉత్పత్తిసామర్థ్యం పెంపు వంటివి కలిసొచ్చాయని చెప్పారు. తోటి సంస్థలయిన గోద్రెజ్ కన్సూమర్ ఉత్పత్తులు,ఐటిసిలు కూడా తక్కువ నికరలాభాలు ప్రకటించాయి. భారత్‌లోని కొత్త లేబర్‌కోడ్‌లు ఒకపర్యాయం అదనపు భారాన్ని వేసినట్లు కంపెనీలు చెప్పుకొచ్చాయి. అయితే నెస్లె ఇండియాకు కూడా లేబర్‌కోడ్‌లు భారం పడినా తక్కువస్థాయిలోనే ఉంది.

# వారాంతంలో సెన్సెక్స్, నిఫ్టీలు రివర్స్‌గేర్

**ముంబయి, జనవరి 30:** బెంచ్‌మార్క్ ఈక్విటీ సూచీలు వారాంతంలో స్వల్పంగా తగ్గాయి. మూడురోజుల ర్యాలీనుంచి తిరోగమించాయి. గ్లోబల్‌మార్కెట్ల ధోరణులు క్షీణించడం, కేంద్ర బడ్జెట్ రానుండటంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ట్రేడింగ్ చేసారు. విదేశీ నిధులు కూడా కొంతమేర విత్‌డ్రాలు పెరిగాయి. మూడోత్రైమాసిక ఫలి తాలు, భౌగోళిక ఉద్రిక్తతలు, కేంద్ర బడ్జెట్ అంశాలపైనే ట్రేడర్లు ఫోకస్ పెంచడంతో సూచీలు కొంతమేర క్షీణించాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 296.59 పాయింట్లు క్షీణించి 82,269.78 పాయింట్లవద్ద ట్రేడింగ్‌ముగిస్తే నిఫ్టీ 50 సూచీ కూడా 98.25 పాయింట్లు క్షీణించి 25,320.65 పాయింట్లు వద్ద ట్రేడింగ్ నిలిపి వేసింది. గడచిన మూడు సెషన్లలో సెన్సెక్స్ 1.26శాతం, నిఫ్టీ 1.48 శాతం క్షీణించాయి. హిందాల్కో 5.98శాతం, టాటాస్టీల్ 4.81 శాతం, ఐసిఐసిఐబ్యాంకు 1.92శాతం క్షీణించాయి. బిఎస్‌ఇలో మిడ్‌క్యాప్ సూచీ 0.09శాతం తగ్గితే స్మాల్‌క్యాప్ సూచీ 1.25శాతంపెరిగింది. డాలరుతో రూపాయి మారకం విలువలు 91.97గా చెలామణి అయితే ఎంసిఎక్స్‌లో పసిడి ఫిబ్రవరిఫ్యూచర్స్ 4.29శాతం క్షీణించి రూ.1,62,352గా కొనసాగాయి. కమోడిటీ మార్కెట్‌లో బ్రెంట్‌ముడిచమురు 63 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 70.08 డాలర్లుగా కొనసాగాయి. నిఫ్టీలోమెటల్‌సూచీ 5.21శాతం పెరిగింది. హిందూస్థాన్‌జింక్ 12.4 శాతం వేదాంత 11.27శాతం, హిందూస్థాన కాపర్‌లు 11.07శాతం క్షీణించాయి. ఇక ఎన్‌ఎంసి 10.69 శాతం, హిందాల్కో 5.98శాతం, టాటాస్టీల్ 4.81శాతం, ఎన్ఎండిసి 4.26 శాతం, సెయిల్ 3.94శాతం, జిందాల్ స్టీల్ 2.97శాతం, ల్లాయిడ్స్ మెటల్స్ 2.77శాతం చొప్పున క్షీణించాయి. ఇక ఆటోమొబైల్ పరంగా టాటా మోటార్స్ 2.54శాతం క్షీణించింది. డాబర్ ఇం డియా 0.57శాతం పడిపోయింది. ఐటిసి మాత్రం 1.11శాతం, కాల్గేట్ పామోలివ్ 0.39శాతం, ఎంటార్ టెక్నాలజీస్ 7శాతం, అల్లీడ్ బ్లెండర్స్ డిస్టిలరీస్ 6.58శాతం, నిప్పన్‌లైఫ్ ఇండియా అసెట్‌మేనేజ్‌మెంట్ 1.30 శాతం చొప్పున పెరిగాయి. వన్97 కమ్యూనికేషన్స్ 2.71శాతం క్షీణించింది. స్విగ్గీ కూడా 4.98శాతం షేర్లుపతనం అయ్యాయి. జిల్లెట్ ఇండియా 5.83శాతంపెరిగింది .కంపెనీ నికర లాభాలు పెరగడమే ఈ షేర్లు పెరగడానికి కారణం.

అలాగే ప్రభుత్వరంగంలోని హిందూస్తాన్ ఏరోనాటిక్స్ కూడా 0.34శాతం పెరిగింది. పవన్ హ్యాన్స్‌నుంచి 10 ధృవ్ ఎన్‌జి హెలికాప్టర్ల తయారీకి ఆర్డరును సాధించడంతో షేర్లుపెరిగాయి. పదేళ్ల బెంచ్‌మార్క్ యుఎస్ బాండ్లు కూడా 0.13శాతం క్షీణించి 6.690శాతంగా కొనసాగాయి. విదేశీ కరెన్సీ మార్కెట్‌లో రూపాయి డాలరుకు చెలామణి కొంత క్షీణించడం కూడా ఇందుకు దోహదంచేసింది. అయితే ముందురోజు 91.99కంటే కొంతమెరుగుపడింది.




## బజాజ్ ఆటో నికరలాభం రూ.2759 కోట్లు




**ముంబయి,జనవరి 30:** ఆటోమొబైల్ మేజర్ బజాజ్ ఆటో శుక్రవారం ప్రకటించిన త్రైమాసిక ఫలితాల్లో 25శాతం నికరలాభాల్లో వృద్ధిని నమోదుచేసింది. డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో నికరలాభం రూ.2759 కోట్లుగా ఉందని ప్రకటించింది. గత ఏడాది ఇదే కాలంలో లాభాలు రూ.2195.65 కోట్లుగా ఉన్నాయి. కంపెనీ రాబడులు త్రైమాసికంలో 21.2 శాతం పెరిగి రూ.15,378.24 కోట్లకు చేరాయి. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో రూ. 12,688.96 కోట్లు మాత్రమే ఉండగా ఈసారి భారీ వృద్ధిని నమోదుచేసింది. ఎగుమతులు రెండంకెల వృద్ధిని సాధించడమే ఇందుకు మూలకారణం టూవీలర్లు, వాణిజ్యవాహనాల సెగ్మెంట్‌లోనే ఎక్కువ అమ్మకాలుజరిగాయి. మొత్తంగా బజాజ్ ఆటో అమ్మకాలు ఈత్రైమాసికంలో ఏడు శాతం పెరిగి 1.13 మిలియన్‌యూనిట్లుగా ఉన్నట్లు కంపెనీ వెల్లడించింది. వాణిజ్య వాహనాలు తొమ్మిది శాతంపెరిగి 1,29,829గా ఉంటే ఎగుమతులు టూవీలర్లు 5,31,175 వరకూ ఉన్నాయి. 14శాంపెరిగినట్లుకంపెనీ వెల్లడించింది. అలాగే వాణిజ్య వాహనాలు కూడా 56శాతం వృద్ధిని నమోదుచేసి 1,29,829 యూనిట్లుగా ఉన్నాయి.

## ఆర్థికలోటు తొమ్మిదినెలలకు రూ.8.56 లక్షలకోట్లు: వార్షిక లక్ష్యంలో 54.5% చేరిక

**న్యూఢిల్లీ,జనవరి 30:**భారత్ ఆర్థికవ్యవస్థలో లోటు అనేది కీలకంగా పరిగణిస్తారు. భారత్ ఆర్థికలోటు ఏప్రిల్‌డిసెంబరునెలలమధ్యకాలంలో మరింతగాపెరిగి రూ.8.56 లక్షలకోట్లుగా ఉంది. వార్షికటార్గెట్‌లో 54.5శాతం వరకూ ఉన్నట్లు కాగ్ శుక్రవారం ప్రకటించింది. తొలి తొమ్మిది నెలల్లో గత ఏడాది లోటు రూ.9.1 లక్షలకోట్లుగా ఉంది. అంటే వార్షిక టార్గెట్‌లో 56.7శాంగా ఉంది. పన్ను వసూళ్లు గణనీయంగా పెరగడం, రూ.19.39 లక్షలకోట్లు పన్నువసూళ్లు జరగడం ఇందుకు కీలంగా భావిస్తున్నారు. వార్షిక టార్గెట్‌లో వసూళ్లు 19.39 లక్షలుగా ఉన్నాయి.



మూలధన వ్యయం కూడా పెరిగింది. 2026 ఆర్థికసంవత్సర టార్గెట్‌లో 70.3వాతం చేరుకుని రూ.7.87 లక్షలకు చేరింది. అంతకుముందునెలలోనే మూలధనవ్యయం రూ.6.58 లక్షలకు చేరింది. 58.7శాతంగా ఉందని కాగ్ ప్రక టించింది. అంతకుముందు ఏడాది అధిక పన్నుల వసూళ్లు అధిక ఆదాయపు పన్నురేట్లు పరోక్షపనుల రేట్లు కూడా కొంతమేర పెరగడంతో జిఎస్టీ శ్లాబ్‌లు కొంతమేర రాబడికి గండకొట్టాయి. కేంద్రం రెవెన్యూ లోటు ఏప్రిల్ డిసెంబరు మధ్యకాలంలో రూ.1.13 లక్షలకోట్లుగా ఉంది. వార్షిక టార్గెట్ 21.8శాతం సాధిస్తుందన్న అంచనా ఉంది. ఏడాదిక్రితం ఈ లోటు 44.1 శాతంగా ఉంది. తొలితొమినమదినెలల్లో మొత్తం వ్యయం రూ.33.8 లక్షలకోట్లుగా ఉంది. అఈంచనా బడ్జెట్‌లో 66.7శాతంగా ఉంది. మొత్తం రాబడులు తొమ్మిదినెలల కాలానికిగాను రూ.25.25 లక్షలకోట్లుగా ఉన్నాయి. వార్షిక లక్ష్యంతో 72.2శాతంగా ఉంది. పన్నువసూళ్లే 72.5శాతంగా ఉన్నాయి. తొమ్మిది నెలల్లో రూ.24.8 లక్షలకోట్లు రాబట్టింది. పన్నేతర ఆదాయం విభాగంలో ప్రభుత్వం వార్షిక టార్గెట్‌లో 92.6శాతం సాధించింది. డివిడెండ్లు, లాభాలు డిసెంబరు చివరినాటికి రూ.3.5 లక్షల కోట్లుగా ఉన్నాయి. వసూళ్లు వార్షిక లక్ష్యంలో 98శాతానికి చేరుకున్నట్లు కాగ్ అంచనావేసింది.

## సౌత్‌ఇండియన్ బ్యాంకు ఎండిసిఇఒగా వైదొలగుతున్న పిఆర్ శేషాద్రి

**త్రిచూర్, జనవరి 30:** ప్రైవేటురంగంలోని సౌత్ ఇండియన్ బ్యాంకు ఎండి సిఇఒ పిఆర్ శేషాద్రి తన పదవినుంచి వైదొలుగాలని నిర్ణయించుకున్నారు. మరోసారి ఆ పదవిలో కొనసాగేందుకు ఆయన సుముఖంగా లేరు. దీన్నిబట్టి ఇకపై ఆయన బ్యాంకులో తన పదవీకాలం 2026 సెప్టెంబరువరకుమాత్రమే కొనసాగాలని నిర్ణయించుకన్నట్లు తెలుస్తోంది. తన వ్యక్తిగత కారణాలపైపైనే శేషాద్రి రాజీనామాచేయాలని నిర్ణయించుకున్నారు. ఎస్‌ఐబి శేషాద్రి స్థానం భర్తీకోసం ఇప్పటినుంచే అన్వేషణ ప్రారంభించింది. అయితే కొత్త అపాయింట్‌మెంట్ రిజర్వుబ్యాంకు ఆమోదం పొందాల్సి ఉంటుంది.




శేషాద్రి నిర్ణయం ప్రకటించినవెంటనే బ్యాంకు షేర్లు 18శాతం పడిపోయాయి. ఇంట్రాడేలో రూ.36.05 రూపాయలకు చేరాయి. మూడు నెలల కనిష్టంగా చెపుతున్నారు ఐఐఎం బెంగళూరు పూర్వ విద్యార్థి అయిన శేషాద్రి ఎండిసిఇఒగా 2023 అక్టోబరులో బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు కరూర్ వైశ్య బ్యాంకులో ఎండి సిఇఒగా పనిచేసారు. బిఎఫ్‌సి బ్యాంకు సిఇఒగాను ఎండిగాను పనిచేసిన ఆయన సిటీబ్యాంకు ఆసియా పసిఫిక్ విభాగం ఎండిగా కూడా పనిచేసారు. బ్యాంకు తన మూడోత్రైమాసికంలో నికరలాభాలు రూ.374 కోట్లు ఆర్జించింది. అంతకుముందు ఏడాది 442కోట్లతో పోలిస్తే 9శాతం వృద్ధిని నమోదుచేసింది. ఇపుడు శేషాద్రి వైదొలుగుతుండటంతో బ్యాంకు ఆర్థికపరిపుష్టివైపుయాజమాన్యం మళ్లీ ఫోకస్ పెంచింది.

## గిఫ్ట్‌సిటీ వైపు గ్లోబల్ రీఇన్సూరెన్స్ కంపెనీలు




**అహ్మదాబాద్,జనవరి 30:** ప్రపంచంలోని అతిపెద్ద రీఇన్సూరెన్స్ కంపెనీలన్నీ ఇపుడు గుజరాత్‌లోని గిఫ్ట్‌సిటీవైపు చూస్తున్నాయి. ఇతర అంతర్జాతీయ ఆర్థిక హబ్‌లకంటే భారత్‌లోని గిఫ్ట్‌సిటీ పై వీరి దృష్టిపడింది. ఇందుకోసం అనుమతుల సాధించేందుకు ఇప్పటికే దరఖాస్తులుచేసుకున్నారు. వీటిలో లండన్‌కు చెందిన ల్లాయిడ్‌సంస్థ కూడా ఉంది. గ్లోబల్‌కంపెనీల్లో దక్షిణ కొరియా శాంసగ్‌రే, కన్యారే, స్పెయిన్ మాప్‌ఫ్రీరే వంటి కంపెనీలతోపాటు సుమారు డజనుకు పైగా గ్లోబల్ రీఇన్సూరర్లు యూరోప్; మధ్యప్రాచ్యం, ఆసియా దేశాలనుంచి కొత్త గిఫ్ట్‌సిటీవైపు దృష్టిసారించారు. భారత్‌లోని రూ.129.78 బిలియన్ డాలర్ల బీమా మార్కెట్‌పై వీరి కన్ను పడింది. భారత్ బీమా రంగం ప్రపంచంలోనే పదో అతిపెద్ద రంగంగా ఈ సంస్థలు పేర్కొంటున్నాయి. ఈ ఏడాదిలోనే ఈకంపెనీలకు ఆమోదం లభిస్తుందని అంచనా వేస్తున్నారు. గిఫ్ట్‌సిటీలో శాఖలుప్రారంభిస్తే సానుకూల పన్నుల వ్యవస్థ ఇబ్బందికరంగా లేని వాతావరణం ఉంటుందని, పదేళ్లపాటు ట్యాక్స్ హాలిటీ కూడా ఉంటుందని, మూలధన లబ్ధిపై పన్నుకు కూడా మినహాయింపులు ఉంటాయని తెలుస్తోంది. అయితే భారత్‌తోపాటు సింగపూర్, దుబాయిల్లో కూడా అం తర్జాతీయ ఆర్థికకేంద్రాలున్నాయి. ప్రస్తుతం రీఇన్సూరెన్స్ మార్కెట్ స్విస్‌రే, మ్యునిచ్‌రేలు ఆధిపత్యంతో ఉన్నాయి. ప్రభుత్వపరిధిలోని జ ఐసిరే కూడా ఇపుడిపుడే వృద్ధిలోకి వస్తుంది. ఇప్పటికే గిఫ్ట్‌సిటీలో సాదీరే, కొరియన్‌రే, పీకేరే, కువైటోరే, అబుదాబి నేషనల్ ఇన్సూరెన్స్, కజక్‌కేంద్రంగా ఉన్న యూరేసియా బీమా కంపెనీ, జెఎస్‌సి సంస్థలు కూడా అనుమతులు పొందినట్లు తెలుస్తోంది. గ్లోబల్ రీఇన్సూరెన్స్‌కంపెనీలు 14 వరకూ గిఫ్ట్‌సిటీలో పనిచేస్తున్నాయి. సాలీనా 700 నుంచి 800 మిలియన్ డాలర్లు ప్రీమియంల రూపంలో వస్తున్నట్లు సమాచారం. మార్చినాటికి 20 సంస్థలకు పెరిగే అవకాశాలు న్నాయి. డాలరుకు రూపాయి విలువలు కూడా 91.90గా కొనసాగుతుం డటంతో డాలర్ల పరిధిలోనే ఇక్కడి టర్నోవర్‌ను కూడా లెక్కిస్తున్నారు. అందుకే గ్లోబల్ సంస్థలన్నీ ఇపుడు గుజరాత్ గిఫ్ట్‌సిటీవైపు చూస్తున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త





## మా పేరు వాడుకుని భూకబ్జాలకు పాల్పడితే ఊరుకోం

చింతకాయల విజయ్ హెచ్చరిక



**నర్సీపట్నం, ప్రభాతవార్త**

స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యుల పేర్లను అడ్డుపెట్టుకుని అక్రమ భూదందాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ స్పష్టం చేశారు. శుక్రవారం నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో బొడ్డెపల్లి సమీపంలోని 33 సెంట్ల భూమిని దక్కించుకోవడానికి కొందరు వ్యక్తులు ఫోర్జరీ సంతకాలు, నకిలీ పత్రాలు సృష్టించారని విజయ్ ఆరోపించారు. ఈ అక్రమ రిజిస్ట్రేషన్ల కోసం పద్మావతి, రాజేష్, మరియు తమ కుటుంబ సభ్యుల పేర్లను వాడుతూ అధికారులను మభ్యపెట్టే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. ఈ విషయం తెలియగానే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమ కుటుంబం ఎప్పుడూ చట్టవిరుద్ధమైన పనులకు పాల్పడదని, అక్రమాలకు పాల్పడిన వాసిరెడ్డి హరిబాబు, సత్తిబాబులను అదుపులోకి తీసుకున్న పోలీసులను ఆయన అభినందించారు. ఎవరైనా సరే తమ పేర్లు చెప్పి భూముల జోలికి వస్తే నాన్‌బైలబుల్ కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని విజయ్ హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన పట్టణ సీఐ గఫూర్, ప్రాథమిక విచారణ అనంతరం హరిబాబు, సత్తిబాబు అనే ఇద్దరు వ్యక్తులను నిందితులుగా గుర్తించారు. గతంలో ఐపీసీ సెక్షన్ 467 కింద వచ్చే ఈ నేరాన్ని, ప్రస్తుతం కొత్త చట్టం భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 336 కింద నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు. ఈ అక్రమాల్లో ప్రమేయం ఉన్న మిగిలిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## నేడే గవరపాలెం గౌరీ పరమేశ్వరుల మహోత్సవం



**అనకాపల్లి, జనవరి 30, ప్రభాతవార్త**

ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన గతంలో 140 సంవత్సరాల చరిత్ర కలిగిన అనకాపల్లి గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం ఈ నెల 31వ తేదీన ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ. "ప్రతి ఏడాది వలె ఈ ఏడాది కూడా అత్యంత ఘనంగా గౌరీ పరమేశ్వరుల మహోత్సవం జరిపేందుకు ఏర్పాట్లు పూర్తి చేసామని, పండగరోజు అనగా శనివారం ఉదయం అమ్మవారిని భక్తులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతస్థాయి అధికారులు, పట్టణ ప్రజలు దర్శించుకుంటారని తెలియజేశారు. ఉదయం 12.45 నిముషములకు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చే రథయాత్ర ప్రారంభింపచేసి అమ్మవారిని పురవీధులలో వీధులలో ఊరెగించి ఆదివారం రాత్రి నిమజ్జనం చేస్తామన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీస్, విద్యుత్, జీవీఎంసీ, ఫైర్, ఆరోగ్య అధికారుల, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సహకారంతో.. స్థానిక వ్యాపారులు, ప్రజాప్రముఖుల విరాళ ప్రోత్సాహం తో.. పలు వీధుల యువకుల సౌజన్యం తో.. ఈ ఏకరాత్రి ఉత్సవంలో సుమారు 36 స్టేజ్ ప్రోగ్రాములు, జానపద కళాకారుల నృత్య ప్రదర్శన లతో కూడిన నేలవేషాలు , కలకత్తా వారి ట్రిక్ లైటింగ్, వీధులలో ప్రత్యేక విద్యుత్ అలంకరణ, మందు గుండుసీతారామయ్యగారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో రింగ్ రోడ్డు సెంటర్ వద్ద బాణాసంచా విన్యాసాలు, పలు స్వచ్ఛంద సంఘాల సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత ప్రసాదం పంపిణీ లాంటి అనేక కార్యక్రమాలు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసామని తెలియజేసారు. కావున భక్తులందరు అమ్మవారిని దర్శించుకొని, కుటుంబసమేతంగా ఉత్సవం తిలకించి క్షేమంగా తమ ఇళ్లకు చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రణరంగాన్ని తలపించిన గ్రేటర్ కౌన్సిల్

- గీతంభూముల క్రమబద్ధీకరణ..కౌన్సిల్లో 15 అంశాల ఆమోదం
- పోడియంను చుట్టుముట్టిన వైసీపీ కార్పొరేటర్లు తోపులాట

**విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త:**





గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం గీతం యూనివర్సిటీ భూముల క్రమబద్ధీకరణ అంశంపై తీవ్ర ఉద్రిక్తతల నడుమ రణరంగాన్ని తలపించింది. అజెండాలోని 15 అంశాలను ఆమోదిస్తున్నట్లు మేయర్ పీలా శ్రీనివాసరావు ప్రకటించడంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. గీతం యూనివర్సిటీకి చెందిన సుమారు 54.79 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని క్రమబద్ధీకరించాలన్న ప్రతిపాదనకు వైసీపీ, కమ్యూనిస్టు పార్టీల కార్పొరేటర్లు తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేశారు. సమావేశం ప్రారంభానికి ముందే విపక్ష సభ్యులు నల్ల కండువాలు ధరించి నిరసన చేపట్టారు. సంతాప తీర్మానం అనంతరం ఈ అంశంపై చర్చ జరుగుతుందని మేయర్ హామీ ఇచ్చినప్పటికీ, ప్రభుత్వం విలువైన భూములను ప్రైవేట్ సంస్థలకు కట్టబెడుతోందని ఆరోపిస్తూ వైసీపీ కార్పొరేటర్లు పోడియంను చుట్టుముట్టి ధర్నాకు దిగారు. ఈ క్రమంలో అధికార కూటమి, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుని తోపులాటకు దారితీసింది. పోడియం వైసిపి కార్పొరేటర్లు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బైఠాయించారు. వైసీపీ వర్గాలతో టీడీపీ, జనసేన కార్యకర్తలు వాగ్వాదానికి దిగారు. ఇదే సమయంలో.. జీవీఎంసీ చరిత్రలో లేనివిధంగా పోలీసులు రంగ ప్రవేశం చేశారు. మార్షల్స్ ఊసే లేకుండా.. అంతా పోలీసులే చూసుకున్నారు. సభ మధ్యలో చెప్పా పెట్టకుండా మేయర్.. కౌన్సిల్ హాల్ పక్కనున్న ఛాంబర్ కి వెళ్ళిపోయారు. తిరిగి వచ్చిన మేయర్.. నిరసనల మధ్యే అజెండాలోని కీలక అంశాలు ఆమోదించబడినట్లు ప్రకటించిన మేయర్ అనంతరం సభను విడిచిపెట్టారు. కౌన్సిల్ సమావేశం నేపథ్యంలో సభా ప్రాంగణంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉద్రిక్త వాతావరణం మధ్య జరిగిన ఈ సమావేశం మున్సిపల్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## భూ ఆక్రమణలపై పవన్ కళ్యాణ్ స్పందించాలి

- లెజెండ్రీ పాలనని గొప్పలు చెప్పుకునే చంద్రబాబు మాట్లాడాలి
- మండల ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి, బొత్స సత్యనారాయణ

**విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త:**



గీతం యూనివర్సిటీ ఆక్రమణలపై విశాఖలో ఉన్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించాలని, అలాగే లెజెండ్రీ పాలనని గొప్పలు చెప్పుకునే సీఎం చంద్రబాబు మాట్లాడాలని మండల ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారా యణ డిమాండ్ చేశారు. విశాఖలో గీతం విద్యాసంస్థలకు 54.79 ఎకరాల భూమిని బదలా యింపు క్రమబద్ధీకరణను వ్యతిరేకిస్తూ గురువారం వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి గీతం యూనివర్సిటీ గేటు వరకు భారీ ర్యాలీగా వైసీపీ నాయకులు, శ్రేణులు తరలివచ్చారు. వారంతా గీతం యూనివర్సిటీ గేట్ తెరిచి లోపలికి వెళ్లడానికి ప్రయత్నించగా భారీగా పోలీసులు అక్కడికి చేరుకొని అడ్డుకున్నారు. దీంతో గేటు ముందు వైసీపీ నేతలు బైఠాయించి భారీ నిరసన చేపట్టారు. ఒక్కసారిగా ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో ఆ ప్రాంతం అంతా హోరెత్తింది. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ రూ. 5 వేలు కోట్ల విలువైన ఆస్తులను గీతం యాజమాన్యానికి అప్పగించడం వెనుక పెద్ద ఎత్తున అవినీతి దాగి ఉందని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో కట్టించిన భవనాలను ఇప్పటివరకు ప్రస్తుత ప్రభుత్వ వినియోగించుకోలేక లేకపోయిందని, కానీ ఇటువంటి భూ ఆక్రమణలు మాత్రం సక్రమం చేయడానికి కూటమి ప్రభుత్వం పూనుకుందని విమర్శించారు. వేలకోట్ల రూపాయల విలువగల ప్రభుత్వ భూముల కబ్జాను వైసిపి అడ్డుకొని నిరంతర పోరాటం చేస్తామని స్పష్టం చేస్తూ,

మిగతా 10 ..లో

## కొండకర్ల ఆవను అంతర్జాతీయపర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం..

- స్పీకర్ అయ్యన్నపాత్రుడు
- అట్టహాసంగా ప్రారంభమైన అనకాపల్లి ఉత్సవ్
- కొండకర్ల ఆవలో బోటింగ్‌ను ప్రారంభించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు..
- అనకాపల్లి జిల్లాలో ఉత్సవాల సందడి: పర్యాటక శోభతో మురిసిపోతున్న కొండకర్ల ఆవ

**కొండకర్ల(అనకాపల్లి), జనవరి 30 :( ప్రభాత వార్త)**

అనకాపల్లి జిల్లాలో పర్యాటక రంగానికి కొత్త ఊపిరి పోస్తూ రెండు రోజుల పాటు నిర్వహించనున్న 'అనకాపల్లి ఉత్సవ్' శుక్రవారం అత్యంత అట్టహాసంగా ప్రారంభమైంది. అచ్యుతాపురం మండలం, కొండకర్ల ఆవ తీరాన ఏర్పాటు చేసిన ఈ వేడుకలను ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పర్యాటకుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన బోటింగ్ సౌకర్యాన్ని ప్రారంభించడమే కాకుండా, స్వయంగా బోటులో ప్రయాణించి ప్రకృతి అందాలను తిలకించారు.

మిగతా 10 ..లో



## కాలుష్యాన్ని నివారించలేం.. నియంత్రించవచ్చు

- పరిశ్రమలు కాలుష్య నియంత్రణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- ఉత్తరాంధ్రలో అభివృద్ధితోపాటు కాలుష్యమూ పెరిగిపోయింది
- గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టులో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలి
- విశాఖపారిశ్రామికవేత్తల సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**ప్రభాతవార్త, విశాఖపట్నం**

కాలుష్యం మన దైనందిన జీవి తంలో అంతర్భాగంగా మారి పోయింది. రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే కొంత వరకు కాలుష్యాన్ని భరించక తప్పని పరిస్థితి. అయితే కాలుష్యాన్ని పూర్తి స్థాయిలో నివారిం చలేకపోయినా నిలువరించి నియంత్రించే ప్రయత్నం అయితే జరగాలి. ముఖ్యంగా పారిశ్రామికవాడల్లో కాలుష్య నియంత్రణపై ప్రత్యేక శ్రద పెట్టాల్సని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ పర్యా వరణశాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ నిర్దేశించారు.

మిగతా 10 ..లో



## రాష్ట్రపర్యాటక చిత్రపటంలో అగ్రగామిగా అనకాపల్లి





- జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర
- బెల్లం మార్కెట్ యార్డ్‌లో అట్టహాసంగా పుష్ప ప్రదర్శన..
- ప్రారంభించిన స్పీకర్ అయ్యన్న పాత్రుడు, ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ సిఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

**అనకాపల్లి, జనవరి 30, ప్రభాతవార్త**

అనకాపల్లి ఉత్సావ్ లో బాగంగా వియంఆర్డీఎ ఆధ్వర్యంలో జిల్లా ఉద్యన, మార్కెటింగ్, జివిఎంసి సహకారంతో అనకాపల్లి పట్టణం స్థానిక ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన పుష్ప ప్రదర్శనను శుక్రవారం ఆంధ్రప్రదేశ్ శాసన సభా స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ డాక్టర్ సి ఎం రమేష్, ఎమ్మెల్యే కొణతల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, విఎంఆర్డీఎ కమిషనర్ ఎస్.తేజ్ భరాత్ లతో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్పీకర్ మాట్లాడుతూ పుష్ప ప్రదర్శన ఎంతో నయనానందకరంగా ఉందని, ముఖ్యమంత్రి

మిగతా 10 ..లో

## గ్రామీణ విద్యార్థినులకు గీతం స్నాతకోత్సవ పట్టాలు

- ఫైజర్ సహాయంతో గీతం లో ఉచితంగా బిఎస్సీ పూర్తిచేసిన విద్యార్థినులు



**ప్రభాతవార్త, విశాఖపట్నం**

ఉత్తరాంధ్ర జిల్లాలలోని గ్రామీణ ప్రాంతాలలో బాలికల అభ్యున్నతి కోసం ప్రపంచ ప్రఖ్యాత ఔషధ పరిశ్రమ ఫైజర్ హెల్త్ కేర్ ఇండియా లిమిటెడ్ సంస్థ గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయంతో కలసి నిర్వహిస్తున్న బిఎస్సీ కెమిస్ట్రీ కోర్సును పూర్తిచేసిన 118 మంది విద్యార్థినులకు శుక్రవారం ప్రత్యేక స్నాతకోత్సవాన్ని నిర్వహించారు. స్నాతకోత్సవ పట్టాతో పాటు విద్యార్థినులు అందరు ఫైజర్ కంపెనీలో ఉద్యోగం సాధించడం విశేషం. ఫైజర్ అటానమస్ టీమ్స్ (ప్యాట్) పేరిట బిఎస్సీ కెమిస్ట్రీ కోర్సులో మూడేళ్ళ క్రిందట ప్రవేశం పొందిన బాలికలకు ఉద్యోగంతో పాటు డిగ్రీ పూర్తి చేసేంతవరకు ఫైజర్ కంపెనీ సహాయం అందించింది. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక స్నాతకోత్సవంలో ఫైజర్ విశాఖ అధిపతి మురళీధర శర్మ మాట్లాడుతూ 175 సంవత్సరాల చరిత్ర గల ఫైజర్

మిగతా 10 ..లో

## ప్రారంభమైన అనకాపల్లి ఉత్సవ్..

- జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన స్పీకర్ అయ్యన్న
- ప్రత్యేక ఆకర్షణగా సింగర్ సునీత సంగీత విభావరి అనూహ్యంగా తరలివచ్చిన జనవాహిని



**అనకాపల్లి, జనవరి 30, ప్రభాతవార్త**

అనకాపల్లి ఉత్సవ్ వేడుకలు శుక్రవారం రాత్రి స్థానిక మున్సిపల్ స్టేడియంలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో బాగంగా నిర్వహించి నప్రముఖ సినీగాయని సునీత నిర్వహించిన సంగీత విభావరి ఆద్యంత ప్రేక్షకులు బాగా ఉర్రూత లూగారు. జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసనశభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు, పార్లమెంట్ సభ్యులు సిఎం రమేష్ జ్యోతి ప్రజ్వలనతో ఈ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అధ్యక్షోపన్యాసం చేస్తూ కూటమి ప్రభుత్వం

మిగతా 10 ..లో

## ఆకాశ వీధిలో విహరిద్దాం..

- అరకు ఫెస్టులో సరికొత్త అనుభూతి చొంపి వద్ద హెలికాప్టర్ పెరామోటింగ్ రైడ్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**పాడేరు/అరకు రూరల్, జనవరి 30:ప్రభాతవార్త**



అరకు ఫెస్టు వేడుకలను పురస్కరించుకుని ప్రజలకు సరికొత్త అనుభూతిని అందించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. ఆకాశ వీధిలో విహరించాలనుకునే వారి కోసం హెలికాప్టర్ రైడ్ తీసుకువచ్చాం అని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం చొంపి వద్ద హెలికాప్టర్ రైడ్‌ను ఆయన రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. జిల్లా కలెక్టర్, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీ పూజ, సహాయ కలెక్టర్ సాహిత్, డిఆర్‌ఓ లోకేశ్వర రావు, హెలికాప్టర్‌లో విహరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు హెలికాప్టర్ రైడ్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. దీనికోసం ఒక్కొ క్కరికి రూ. 4000, పెరమోటింగ్ ఒక్కొక్కరికి రూ. 2500/ గా నిర్ణయించా మని, ఆఫ్‌లైన్ టికెట్ల ద్వారా ఎవరైనా ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చన్నారు.

## ఈనెల 4న ఉపమాక వెంకన్న ఆలయానికి చాగంటి కోటేశ్వరరావు రాక..!

- ఏర్పాట్లు చేస్తున్న ఆలయ అధికారులు..

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



పాయకరావుపేట శాసనసభ్యులు రాష్ట్ర హోం మంత్రివర్యులు వంగలపూడి అనిత ఆహ్వానం మేరకు ఫిబ్రవరి 4న సాయంత్రం 4గంటలకు ఉప్మాక శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నాకు వస్తున్నట్లు టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ స్థానిక విలేకరులకు తెలిపారు. ఆరోజు సాయంత్రం ఉపమాక దేవస్థాన ఆవరణలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు భక్తులు ఉద్దేశించి మాట్లాడుతారని చెప్పారు అందుకు సంబంధించి వేలాదిగా భక్తులు వస్తారని అంచనాలకు తగ్గట్టు ఏర్పాటు చేసేందుకు ఆలయ అధికారులతో పాటు కూటమి నాయకులు సిద్ధమయ్యారు. అందుకు సంబంధించి శుక్రవారం సాయంత్రం స్థానిక పార్టీ నాయకులు కొప్పిశెట్టి బుజ్జి, మాజీ చైర్మన్ కొండబాబు, దేవస్థానం ఇన్స్పెక్టర్ కూర్మేశ్వరరావు తో కలిసి స్థలపరిశీలన చేశారు. వెంకటేష్ తో పాటు దార్ల కృష్ణ, వ్యాపారవేత్త సత్య నారాయణ, టీడీపీ నాయకులు ఏరిపిల్లి అప్పలరాజు, తోలేటి శ్రీను, ఏడిద శ్రీను పాల్గొన్నారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు



శ్రీమతి & శ్రీ రేగులగడ్డ నర్సింహమూర్తి గారు
తహశీల్దార్, నక్కపల్లి

విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి ఉన్నతాధికారుల మన్ననలు పొంది, మీకంటూ ప్రత్యేకమైన బానికి అలవరుచుకొని సహోద్యోగులతో తలలో నాలుకలా ఉంటూ... అభిమానం చూరగొన్న మీరు నేడు పదవీ విరమణ చేయుచున్న మీకు మా శుభాకాంక్షలు. మీ భావిజీవితం సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ...

భార్య : ఈశ్వరీబాయి

కుమారులు : సాయి విజ్ఞాన్, సాయి బంగారు వింజిత్
మరియు కుటుంబసభ్యులు

నక్కపల్లి మండల ఉప తహశీల్దార్, సర్వే, ఎన్నికల విభాగాలు
మరియు ఉద్యోగులు, విఆర్ఓలు మరియు సిబ్బంది

## అక్రమ మద్యం విక్రయాలపై దాడి

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)



పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ మద్యం విక్రయాలు, బెల్ట్ షాపుల నిర్మూలనలో భాగంగా పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. పెందుర్తి ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు బంటా కాలనీ, నాయుడు తోట ప్రాంతంలో ఉన్న ఒక పాన్ షాప్‌పై దాడి నిర్వహించారు. లైసెన్సు లేకుండా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని 6 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. అక్రమ మద్యం విక్రయాలపై ఇకపై కూడా కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు సమాచారం అందించి సహకరించాలని కోరారు.

## మంచి అలవాట్లు అలవరుచుకుంటే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు

- విద్యార్థులకు పోలీసుల అవగాహన కార్యక్రమం

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)



పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని కె.కె.కె.ఆర్. గౌతమ్ స్కూల్, లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లలో విద్యార్థులకు పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెందుర్తి ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ సూచనల మేరకు సబ్ ఇన్స్పెక్టర్ షేక్ జిలాని ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో సమావేశమయ్యారు. సోషల్ మీడియా ఫ్రాడ్స్‌ను ఎలా నివారించాలి, మాదకద్రవ్యాలైన గంజాయి కలిగి ఉండటం, సేవించడం, రవాణా చేయడం చట్ట ప్రకారం నేరమని, వాటి వల్ల కలిగే దుష్ప్రభావాలను సులభంగా వివరించారు. క్రమశిక్షణతో జీవిస్తూ మంచి అలవాట్లు అలవరుచుకుంటే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమం ఉపయోగకరంగా నిర్వహించబడినందుకు స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

## దేశం..ధర్మం కోసం నిస్వార్థంగా పని చేస్తున్న సంస్థ ఆర్.ఎస్.ఎస్

గాజువాక,జనవరి 30,ప్రభాతవార్త



ఆర్.ఎస్.ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా విజయవాడలో 'భవిష్య భారతం - దృష్టి, దిశ' సమావేశం జరిగింది. విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ భవనంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దేశం, ధర్మం కోసం నిస్వార్థంగా పని చేస్తున్న సంస్థ ఆర్.ఎస్.ఎస్ అని ఆయన పేర్కొన్నారు. గత వందేళ్ల సేవా కార్యక్రమాలు, రాబోయే పాతికేళ్ల కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. సనాతన హిందూ ధర్మ పరిరక్షణ బాధ్యతను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డా.కరణంరెడ్డి నరసింగరావు (కేఎన్ఆర్), బాస్కరబట్ల ప్రసాద్ శర్మ, మాజీ సైనికులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ సేవలు మరువలేనివి

గాజువాక,జనవరి 30,ప్రభాతవార్త



మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని 71వ వార్డు శ్రీరామ్ నగర్, శ్రీనగర్‌లో ఆయన విగ్రహానికి టీడీపీ రాష్ట్ర పరిశీలకులు, ఏపీ వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పప్పు రాజారావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వదేశీ నినాదంతో బ్రిటిష్ వారిని తరిమికొట్టిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. ముఖ్యంగా విదేశీ వస్త్రాలను బహిష్కరించి, చేనేత రంగానికి ఆయన అందించిన ప్రోత్సాహం మరువలేనిదన్నారు. ప్రతి భారతీయుడు స్వదేశీ విధానాన్ని గౌరవించాలని, రైతులకు, చేతివృత్తుల వారికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొరికిన చంద్రరావు, వానపల్లి జగ్గారావు, ఎస్.కె. మోళి, డాక్టరు రాజు, తమరాన నాయుడు, శీల రామారావు, కొండా వెంకటేష్ పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి:మార్డుపూడి పరదేశి

గాజువాక,జనవరి 30,ప్రభాతవార్త



మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్డుపూడి పరదేశి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పరదేశి మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహాత్మా గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోందేశి శ్రీనివాస్ రెడ్డి, వెంకటరమణ రెడ్డి, ములకలపల్లి వెంకటేష్, బొద్ద గోవింద్, మంత్రి శంకర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కమిషనర్ ఆదేశాలు అమలు చేయాలి - స్టీల్ సిఐటియు

గాజువాక,జనవరి 30 ప్రభాతవార్త




విశాఖ స్టీల్ కార్మికులకు ఉత్పత్తి ఆధారంగా జీతాలు చెల్లించడం తప్పని లేబర్ కమిషనర్ పేర్కొన్న నేపథ్యంలో, పూర్తి జీతాలు సకాలంలో చెల్లించాలని స్టీల్ యాజమాన్యాన్ని స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి జె. అయోధ్యరామ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉక్కు పరిపాలన భవనం ఎదుట శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఉత్పత్తి ఆధారిత జీతాల సర్క్యులర్ ఉపసంహరణ, హెచ్ఆర్ఏ పునరుద్ధరణ, కరెంటు చార్జీల తగ్గింపు డిమాండ్ చేశారు. ఆదేశాలు అమలు చేయకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామని సిఐటియు నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయ సాధనకు చిత్తశుద్ధితో పనిచేద్దాం

గాజువాక,జనవరి 30,ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డు పరిధిలోని కణితి గాంధీ బొమ్మ జంక్షన్ వద్ద శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. అహింసా మార్గంలో కోట్ల మందిని నడిపించి దేశానికి స్వతంత్రం సాధించిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. ఆయన బోధించిన సత్యం, అహింస, శాంతి సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. గ్రామ స్వరాజ్యం, పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత వంటి గాంధీజీ ఆశయాలను నిజం చేసేందుకు అందరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు బొడ్డ గోవింద, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, బొడ్డ సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## మామిడిపూత అమోఘం..రైతుల వదనాలలో ఆనందం

పద్మనాభం, జనవరి 30, ప్రభాతవార్త





ఈ సంవత్సరం ప్రకృతి అనుకూలించడంతో ఈ సంవత్సరం మామిడిపూత అమోఘంగా పూసింది. దీంతో రైతుల వదనాలలో ఆనందం వ్యక్తమవుతుంది. మండలంలో కొవ్వాడ, అనంతవరం, గందవరం, రెడ్డిపల్లి, నర్సాపురం, కోరాడ,చిన్నాపురం, నేరెళ్లవలస, తునివలస, గెద్దపేట, కోరాడ,పెంట గ్రామాలలో విస్తారంగా మామిడి తోటలు ఉన్నాయి. అయితే గత సంవత్సరం వర్షాలు అధికంగా కురవడం, డిసెంబరు నుండి నేటి వరకు చలి ఎక్కువగా ఉండడంతో మామిడి పూత అమోఘంగా పూసిందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ పూత ఇలాగునే ఉంటే తమకు లాభాలు వచ్చి,గతంలో చేసిన అప్పులు తీరుతాయని దీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈపూత నిలబడడానికి రైతులు దేవునికి పూజలు చేస్తున్నారు.

## గాంధీజీ సిద్ధాంతాలు నేటికీ అనుచరనీయం

గాజువాక,జనవరి 30,ప్రభాతవార్త



మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస, గ్రామ స్వరాజ్యం వంటి సిద్ధాంతాలు ఎప్పటికీ ఆచరణ యోగ్యమని ఎన్.ఎస్.ఎస్ జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మీ అన్నారు. సబ్బవరంలోని ఇండియన్ మారిటైం యూనివర్సిటీ లో బి.టెక్ విద్యార్థుల ఆధ్వర్యంలో గాంధీజీ వర్ధంతి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విలువలతో కూడిన జీవితంపై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం స్వాతంత్ర్య సంగ్రామంలో గాంధీజీ పాత్రపై విద్యార్థులు చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య కేశవ దేవ్, ఆచార్య శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

## లేగ దూడల పెంపకంలో మెళకువలు పాటించాలి

ఆనందపురం, జనవరి 30, ప్రభాతవార్త:



లేగ దూడల పెంపకంలో పశుసంవర్ధక శాఖ సూచించిన మెళకువలు పాటించాలని ఉపసంచాలకులు, పశు ఆరోగ్య శిబిరాల ప్రత్యేకాధికారి గోపీచంద్ చెప్పారు. ఆనందపురం మండలంలోని తర్లువాడలో శుక్రవారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సౌజన్యంతో లేగ దూడల ప్రదర్శన, పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దూడ పుట్టిన 30 నిమిషాల లోపల దూడ బరువులో 10వ వంతు మురిపాలను తప్పనిసరిగా పట్టించాలన్నారు. బొడ్డు తాడును బొడ్డు నుండి రెండు అంగుళాలు వదిలి క్రిమిరహితం చేసిన దారంతో కట్టే శుభ్రమైన కత్తెరతో కత్తిరించి టించర్, అయోడిన్ వంటి ఆంటీ సేప్టీ ద్రావణాన్ని పూయాలని చెప్పారు. రెండు వారాల వయసు నుంచి పోషకాలతో కూడిన కాఫ్ స్టాటరు, లేత పచ్చ గడ్డిని అలవాటు చేయాలన్నారు. పుట్టిన 15 రోజుల తర్వాత నుండి క్రమం తప్పకుండా నట్టల మందులు, అంటువ్యాధుల నుంచి రక్షించడానికి సకాలంలో టీకాలు వేయించడంతో పాటు మూడు నెలల తర్వాత పూర్తిగా దానాను అందించాలన్నారు. ఈ కార్యక్రమానికి తర్లువాడ, పందలపాక, గుడిలోవ గ్రామాల నుంచి సుమారు 45 దూడలను ప్రదర్శనలో ఉంచారు. దూడలను పెంచుతున్న ముగ్గురు పాడి రైతులకు ప్రత్యేక బహుమతులును, మిగిలిన రైతులందరికీ బహుమతులతో పాటు ఖనిజ లవణ మిశ్రమాలను అందిం చారు. ఈ కార్యక్రమంలో ఎం పి పి మజ్జి శారద ప్రియాంక, తాత్రాజు అప్పారావు, మజ్జి వెంకటరావు, ఉపసంచాలకులు చంద్రశేఖర రావు, సజ్జ శ్రీనివాస్ రావు, సహాయ సంచాలకులు అప్పారావు, వైద్యులు అశ్విని, సౌజన్య, సంతోష్ కుమార్, మండల పశువైద్య సిబ్బంది, మొబైల్ వెహికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగ,ఉపాధ్యాయ పెన్షనర్ల హామీలను నెరవేర్చాలి

పద్మనాభం, జనవరి 30, ప్రభాతవార్త



ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్లకు మేని ఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయా లని ఎస్‌టియు దశలవారి ఆంధోళనలో భాగంగా శుక్రవారం ఉపాధ్యాయులు పద్మనాభం ఆర్ ఎస్ డిప్యూటీ తహాశీల్దారు కె.శ్రీనివాసరావుకు పలు డిమాండులతో వినతిపత్రంను అందజేసారు.వెంటనే 12వ వేతన సంఘంను ఏర్పాటు చేసి 30 శాతం మంధ్యతర భృతి మంజూరు చేయాలని,సి పి ఎస్ ను రద్దు చేసి పాత పెన్షను విధానంను అమలు చేయాలని పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఉద్యోగ విరమణ చేసిన మరుసటి రోజునే పెన్షన్ సౌకర్యం కల్పించాలని తదితర డమాండ్లపై వారు వినతిపత్రంను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, రామకృష్ణ, వి శంకరరావు,పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర సంగీత కళ్యాణోత్సవాలు ప్రారంభం

విశాఖపట్నం జనవరి 30 ప్రబాతవార్త





పెద్దవాల్తేర్ కరక చెట్టు పోలమాంబ అమ్మవారి దేవస్థానంలో గల కళ్యాణ మండపంలో శృతిలయ భక్తి సంగీత సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో 5వ శ్రీ వెంకటేశ్వర సంగీత కళ్యాణోత్సవాలు మంగళధ్వని వేదమంత్రాలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక సంస్థ శృతిలయ గౌరవాధ్యక్షులు కేప రాజు, పి రంగనాథ అచార్యులు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజు గారు ప్రసంగిస్తూ శరణాగతి భావంతో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ప్రార్థించాలన్నారు ఎవరైతే భక్తి భావంతో గోవిందా అని స్వామిని ప్రార్థిస్తారో వారికి సకల శుభాలు కలుగుతాయి అన్నారు. శృతిలయ ఆధ్యాత్మిక సంగీత సేవా సంస్థ వ్యవస్థాపకులు వి ప్రభాకర్ భక్తి సంగీత స్వరార్చన అకొండి వెంకటరావు సారథ్యంలో వారి బృందంతో నిర్వహించిన అన్నమాచార్య సంకీర్తన, కూచిపూడి నృత్య ప్రదర్శన, కోలాటం, భజనలు, వీణవాదనం, వేణు గానం సంకీర్తనలతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్ర మాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వి ప్రభాకర్ శారదా దంపతులు, శ్రీ వెంకటేశ్వర సంగీత కళ్యాణోత్సవ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గంటాకు వినతి




ఆనందపురం, జనవరి 30, ప్రభాతవార్త:

వాహనాల తాకిడి ఎక్కువగా ఉన్న వెల్లంకి సర్వీస్ రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు వృక్ష ఫౌండేషన్ చైర్మన్ కాకర సురేష్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తగరపువలస నుంచి ఆనందపురం వెళ్లే వాహనాలు మెయిన్ రోడ్డుపై నుంచి ప్రయాణించే అవకాశం లేకపోవడంతో సర్వీస్ రోడ్డులో వాహనాలు అధికంగా రాకపోకలు సాగించడంతో ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతోందని స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి

## వేదాంత మెటల్ బజార్‌లో హిందుస్థాన్ జింక్ జింక్ మూల్యను ప్రారంభం

- భారతీయ ఎంఎస్ఎంఈలకు రియల్‌టైమ్ మార్కెట్ సదుపాయం

విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త

భారత 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రపంచంలో అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ జింక్ ఉత్పత్తిదారు, ప్రపంచవ్యాప్తంగా టాప్5 వెండి ఉత్పత్తిదారులలో ఒకటైన హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ తన ఫ్లాగ్‌షిప్ మెటల్ ఈకామర్స్ ప్లాట్‌ఫారమ్ వేదాంత మెటల్ బజార్ పై జింక్ మూల్య అనే లైవ్ ప్రైసింగ్ మాడ్యూల్‌ను ప్రారంభించింది. ధరల యాక్సెస్‌ను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి ఈ 'జింక్ మూల్య దేశవ్యాప్తంగా ఉన్న వ్యాపారాలు, ముఖ్యంగా ఎంఎస్ఎంఈలు, చిన్న తరహా కొనుగోలుదారులు గ్లోబల్ బెంచ్‌మార్క్‌లకు అనుగుణంగా పారదర్శకమైన, రియల్‌టైమ్ లోహపు ధరలను భారతీయ రూపాయలలో చూడటానికి, బుక్ చేసుకోవడానికి, లాక్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. డిజిటల్ శక్తితో కూడిన, స్వయం సమృద్ధి గల పారిశ్రామిక ఎకోసిస్టమ్‌ను నిర్మించాలనే హిందుస్థాన్ జింక్ నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది. లోహాల సేకరణను సరళీకృతం చేయడానికి, ఆధునీకరించడానికి 2022లో ప్రారంభించబడిన వేదాంత మెటల్ బజార్ భారతదేశపు మొట్టమొదటి ఆన్‌లైన్ మెటల్ మార్కెట్‌ప్లేస్. ఈ ప్లాట్‌ఫారమ్ వినియోగదారులకు లైవ్ ధరలను యాక్సెస్ చేయడానికి, ఆర్డర్‌లు చేయడానికి పూర్తి పారదర్శకతతో లావాదేవీలను నిర్వహించడానికి డిజిటల్ అనుభవాన్ని అందిస్తుంది. దేశవ్యాప్తంగా వేలాది వ్యాపారాల నమ్మకాన్ని పొందిన ఈ వీఎంబీ భారతదేశంలో లోహాల సేకరణ విధానాన్ని మార్చడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

## సాలిహుండం క్షేత్రంలో మోడేకుర్తి సేవలు

గాజువాక, జనవరి 30, ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా గార మండలం సాలిహుండం పుణ్యక్షేత్రంలో భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గాజువాకకు చెందిన ప్రముఖ కవి, రచయిత మోడేకుర్తి వీరవేంకట సత్యనారాయణ తన సేవాభావాన్ని చాటుకున్నారు. శుక్రవారం కొండపై ఏర్పాటు చేసిన పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి పబ్లిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్ (మైక్) ద్వారా భక్తులకు అవసరమైన జాగ్రత్తలు, సూచనలు, స్వామివారి మహత్యాన్ని వివరిస్తూ 13 గంటల పాటు (తెల్లవారుజామున 5 నుండి సాయంత్రం 6 వరకు) నిరంతరాయంగా అనౌన్సర్‌గా స్వచ్ఛంద సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను శ్రీకాకుళం డీఎస్పీ వివేకానంద, సీఐ పైడపు నాయుడు, ఇతర పోలీస్ అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. మోడేకుర్తి గతంలో కూడా సింహాచలం, అన్నవరం, అరసవిల్లి, కనకమహాలక్ష్మి దేవస్థానం, అప్పికొండ సోమేశ్వరస్వామి ఆలయాల్లో పర్వదినాల సమయంలో స్వచ్ఛంద అనౌన్సర్‌గా సేవలు అందించి అధికారుల ప్రశంసలు పొందారు.

## డిజిటల్ అక్షరాస్యతపై యువతకు అవగాహన

ఆనందపురం, జనవరి 30, ప్రభాతవార్త:



విశ్వనాథ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శుక్రవారం ముచ్చెర్ల గ్రామంలో ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహించారు. డిజిటల్ అక్షరాస్యత, మహిళా విద్య, ప్లాస్టిక్ వ్యతిరేకత, ఆడపిల్లల డ్రాపౌట్లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలనికోరుతూ ఇంటింటికీ వెళ్లి డిజిటల్ భద్రతను ప్రోత్సహించడం గురించి వివరించారు. అనంతరం గ్రామంలో ఔషధాలు వలన కలిగే ఉపయోగాల గురించి ప్రజలకు వివరించారు. ఎన్ఎస్ఎస్ పీవో ఎ. సౌధామిని ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు.

## ముఖ్య నేతలతో బీజేపీ నేత వెన్నా శ్రీరామమూర్తి భేటీ

గాజువాక,జనవరి 30,ప్రభాతవార్త



అనకాపల్లి ఉత్సవం సందర్భంగా విశాఖ వచ్చిన ఎంపీ సీఎం రమేష్, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి కొల్లి రవీంద్ర, కలెక్టర్ విజయ కృష్ణన్లను శుక్రవారం బీజేపీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణతో పాటు ప్రజలకు సంక్షేమ పథకాలను చేరవేయడంపై చర్చించారు. కేంద్ర బడ్జెట్ అంశాలను, కూటమి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## ఫిబ్రవరి 26 నుండి అనంతపద్మనాభస్వామి వార్షిక కళ్యాణ ఉత్సవాలు

పద్మనాభం, జనవరి 30, ప్రభాతవార్త





పద్మనాభం గ్రామంలో వేంచేసియున్న అనంతపద్మనాభస్వామి వార్షక కళ్యాణ ఉత్సవాలు ఫిబ్రవరి 26 నుండి నిర్వహించడానికి ఆలయ అధికారులు, అర్చక బృందం ముహూర్తం ఖరారు చేసారు. ఫిబ్రవరి 26 నుండి మార్చి నాలుగు వరకు స్వామివారి కళ్యాణ ఉత్సవాలు జరుగుతాయని అధికారులు చెప్పారు. ఈ ఉత్సవాలకి సంబందించి నిర్వాహక సమావేశంను ఫిబ్రవరి నాలుగున నాయకులతో కుంతీమాధవస్వామి ఆలయంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. అయితే 26న రాత్రి ఏడు గంటలకు పుట్టబంగారం తీసుకురావడం, 27న రాత్రి తొమ్మిది గంటలకు స్వామివారి కళ్యాణం, మార్చి ఒకటిన స్వామివారి తెప్పోత్సవం, రెండున రథోత్సవం, మూడున ఉదయం డోలామండప ఉత్సవం, చక్రస్నానం, నాలుగున స్వామివారి పుష్పాంజిలి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఎన్డిపిఎస్ కేసులలో పరారీలో ఉన్న నిందితుల అరెస్ట్

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు, డిసిపి1 మణికంఠ, ఈస్ట్ ఏసిపి లక్ష్మణమూర్తి ఆదేశాల మేరకు ఎన్డిపిఎస్ కేసులలో పరారీలో ఉన్న నిందితులను పట్టుకోవడానికి టూ టౌన్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. టూ టౌన్ సీఐ ఎర్రం నాయుడు పర్యవేక్షణలో, ఎస్సై.ఏ. మన్మధరావు నేతృత్వంలోని ప్రత్యేక బృందం నేరస్తుల వేటకై ఒడిశా రాష్ట్రం వెళ్లి వారిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు..వీరిలో కోరపుట్ నుండి ధనురాజై ను జ్యుడీషియల్ రిమాండ్‌కి కోర్టులో హాజరుపరిచినట్టు పోలీసులు తెలిపారు.. నందివలస గ్రామం, దంబ్రిగూడ మండలం, ఏఎస్ ఆర్ జిల్లా కు చెందిన షోబ కార్తీక్ అలియాస్ రాజు ను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కి పంపారు.అలాగే బేజా, అరకు చెందిన అంటూ దానయ్య పై పిటీ వారెంట్ ఉండడంతో త్వరలో కోర్టులో హాజరు పరచున్నట్టు తెలిపారు.. అలాగే అరకు చెందిన వెంకటలక్ష్మి పై ఉన్న కేసు విచారణలో నిర్దోషిగా నిరూపితురాలు కావడంతో కోర్టులో మెమో దాఖలు చేయబడుతున్నట్టు తెలిపారు. ఒడిస్సా కు చెందిన నవీన్ చంద్ర అండ్ పద్దు లపై ఉన్న కేసు త్వరలో పరిష్కరించబడనున్నట్టు తెలిపారు. వీటితో పాటు, పోలీసులు మరికొన్ని కేసులను పరిష్కరించడంలో విజయవంతం అయ్యారు. టూ టౌన్ సీఐ ఎర్రం నాయుడు కేసుల పరిష్కారంలో చూపిన ప్రతిభకు పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు..

## పార్టీ బలోపేతంలో యువత పాత్ర కీలకం

- విశాఖ పశ్చిమ సమన్వయ కర్త డా.మళ్ల విజయప్రసాద్

గాజువాక,జనవరి 30,ప్రభాతవార్త



సీతమ్మధార కార్యాలయంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ఆత్మీయ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త డా. మళ్ళ విజయప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలో యువజన విభాగం అత్యంత కీలకమని, వైఎస్సార్‌సీపీ బలోపేతానికి యువత శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ వార్డు స్థాయిలో చురుగ్గా పాల్గొంటూ పార్టీని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అరమలో పశు వైద్య శిబిరం

డుంబ్రిగుడ, జనవరి 30, ప్రభాతవార్త

మండలంలోని అరమ పంచాయతీ కేంద్రంలో శుక్రవారం స్థానిక పశు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మూగ జీవులైన పశువులు, 237 మేకలు,237 గొర్రెలకు 79కి మూగజీవులకు వైద్య సేవలు అందించారు. పశువైద్యాధికారిని రాజేశ్వరి మాట్లాడుతూ గ్రామాల్లో మూగజీవులకు ఎటువంటి వ్యాధులు వ్యాప్తి చెందిన తక్షణమే స్థానిక పశువైద్య సిబ్బందికి సమా చారం అందిస్తే వెంటనే వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. వ్యాధులకు సంబంధించిన అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని వీటిని గిరి రైతులు దృష్టిలో ఉంచుకొని సద్వినియోగం చేసుకొని మూగజీవ సంపదను కాపాడుకోవాలని ఆమె కోరారు. మూగజీవులకు ఎటువంటి వ్యాధులు వ్యాప్తి చెందిన అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. స్థానిక సర్పంచ్ కే ముల, ఎల్ఎస్ఏలు దివ్య, ప్రసన్న, సచివాలయం విహెచ్ఎలు సింహాచలం, అప్పారావు, లక్ష్మి, బాలచందర్, ఆనోకుబాబు, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోనో అమలు పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు : గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాంగదయ్య

రాజవొమ్మంగి, జనవరి 30, ప్రభాతవార్త



గిరిజన విద్యార్థులకు మెనో అమలు పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలవరం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాంగదయ్య అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో ఏకలవ్య, గిరిజన బాలురు ఆశ్రమోన్నత పాఠశాల, కళాశాల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. రికార్డులు, స్టోర్ రూమ్‌లను చూసారు. విద్యార్థుల విద్యా సామర్థ్యలను పరిశీలించారు. రాజవొమ్మంగి బాలురు ఆశ్రమోన్నత పాఠశాలలో నీటి సమస్య పరిష్కారానికి ఒక బోరు కావాలని ఉపాధ్యాయులు డి.డి.కు తెలిపారు. 300 మందికి నీటి ఇబ్బందులుపై డి.డి.కి వివరించారు. గిరిజన బాలికల ఆశ్రమ కళాశాల వసతిగృహాన్ని చూసారు. మోనో పరిశీలించారు. అనంతరం ప్రభాతవార్తతో అయన మాట్లాడుతూ పోలవరం జిల్లాలో 78 అశ్రమ పాఠశాలల్లో 16 వేల మంది విద్యార్థినీ, విద్యార్థులు విద్యాభ్యాసం పొందుతున్నారన్నారు. 58 ఆశ్రమోన్నత పాఠశాలల్లో 2,200 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలను మార్చిలో వ్రాయనున్నారని అన్నారు. నూరుశాతం ఉత్తీర్ణతకు అదనపు బోధనా తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి.డి. రుక్మాంగదయ్య, ప్రిన్సిపాల్ కృష్ణారావు, ప్రధానోపాధ్యాయులు రాజ్ దినకర్, కళాశాల వెల్ఫర్ ఆఫీసర్ లోసుల చిరంజీవి పాల్గొన్నారు.

## వృద్ధుడు సజీవ దహనం కేసులో భార్యాభర్తలు అరెస్ట్

### నిందితులను రిమాండ్‌కు తరలింపు : పాడేరు ఇన్ స్పెక్టర్ పి.దీనబంధు

పాడేరు,జనవరి30, ప్రభాతవార్త



అప్పు ఇచ్చిన గిరిజన వృద్ధుడిని సజీవదహనం చేసి దారుణంగా హత్య చేసిన భార్యా భర్తలను అరెస్టు చేసినట్టు పాడేరు పోలీస్ ఇన్ స్పెక్టర్ డి.దీనబంధు తెలిపారు. శుక్రవారం పాడేరు సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వృద్ధుడు సజీవ దహనం సంఘటనపై వివరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పాడేరు మండలం ఐనాడ పంచాయతీ అటవీ ప్రాంతమైన అంతపాలెంగ్రామశీలో ఈనెల 23 తేదీ శుక్రవారం కొర్రా రామన్న ను అదే గ్రామానికి చెందిన వంతాల సోమన్న, అతని భార్య దేవి కలిసి తాటాకు ఇంటికి నిప్పంటించి కిరాతకంగా సజీవదహనం చేసి హత్య చేసినట్టు ఆయన తెలిపారు. ఈ సంఘటన అలస్యంగా ఆదివారం మధ్యాహ్నం పోలీసులకు సమాచారం అందిందని దీంతో సమాచారం తెలిసిన వెంటనే చింతలపాలెం గ్రామానికి ఆదివారం రాత్రి 7 గంటలకు తన సిబ్బందితో సంఘటనా ప్రదేశానికి చేరుకొని దగ్ధం అయిన రామన్న తాటాకు ఇల్లు పరిశీలించడం జరిగిందని సిఐ దీనబంధు తెలిపారు. నిందితులు జీలుగు కళ్ళు కోసం వెళ్ళగా ముందుగా తీసుకున్న అప్పు డబ్బులు నగదు ఇవ్వాలని రామన్న అడగటంతో వారి ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసు కుందన్నారు. దీంతో సోమన్న భార్య దేవి వీరిని చంపేస్తే మనం డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని పథకం ప్రకారం ముందుగా రామన్న కుమారుడు చిన్నబాబును సోమన్న తన వద్ద ఉన్న కత్తితో దాడి చేయడంతో పరుగులు తీశాడు జీరుగు చెట్టువద్ద ఉన్న రామన్న మా అబ్బాయికి ఎందుకు దాడి చేస్తున్నారు. అంటూ తండ్రి సోమన్న నిలదీశాడు దీంతో రామన్నపై దాడిచేసి ఇంటో పెట్టి తలుపు గడియ పెట్టి వారి వద్ద ఉన్న అగ్గిపెట్టెతో నిప్పు అంటించారని దీంతో రామన్న మంటల్లో చిక్కుకుని సజీవ దహనం అయ్యాడని సీఐ దీనబంధు వివరించారు. మృతుడు రామన్న కుమారుడు చిన్నబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులైన భార్య భర్తలను పట్టుకోవడానికి మూడు రోజుల పాటు అటవీ ప్రాంతంలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టి చేపట్టినట్టు సిఐ తెలిపారు. పోలీసులను చూసి చెట్ల పొదల్లో దాగి పోవడం, పారిపోవడం చేయడంతో నిందితులను డ్రోన్ ద్వారా పట్టుకొవడం జరిగిందనీ సిఐ పేర్కొన్నారు. అరెస్టు చేసి నిందితులైన భార్యాభర్తలను రిమాండ్‌కు తరలిస్తున్నారని సిఐ తెలిపారు. నిందితులను పట్టుకునే కార్యక్రమంలో పాడేరు పోలీసులు పాల్గొన్నారని సిఐ దీనబంధు తెలియజేశారు.

## మహాశివరాత్రి ఉత్సవాలపై ముందస్తు సమావేశం

పాడేరు, జనవరి 30, ప్రభాతవార్త



పాడేరు,గిరి కైలాస క్షేత్ర మహాశివరాత్రి ఉత్సవాలు- 2026 ముందస్తు ఏర్పాట్లలో సమావేశ మైన ఆధ్యాత్మిక సేవా బృంద సభ్యులు ఆలయ ప్రధాన అర్చకులు సీతారామ శాస్త్రి, ధర్మకర్త మండలి సభ్యులు కొట్టగుల్లి రమాదేవి, ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, ఉపాధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, కీముడు ప్రభాకర్‌రావు, కాత్సాయని దంపతులు, కొట్టగుల్లి రమేష్ నాయుడు, కోశాధికారి దేశీది బాబురావు, సంయుక్త ప్రధాన కార్యద ర్శులు యాదగిరి శ్రీనివాసరావు, సలుగు మోహన్ ఆధ్యాత్మిక సేవ బృంద సభ్యులు. సుప్రసిద్ధ గిరి కైలాస క్షేత్ర మహాశివరాత్రి ఉత్సవాలలో అందరూ భాగస్వాములు కావాలని ఆధ్యాత్మిక బృంద సభ్యులు కోరారు.

# తవ్వుకున్న వారికి తవ్వుకున్నంత..

### మున్సిపాలిటీ పరిధిలోను మండల పరిధిలోని అడ్డు అదుపు లేకుండా గ్రావెల్ తవ్వకాలు... ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతర్.. చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు.. ఏఎంఆర్ సంస్థ బిల్లు ఉంటే కొండను కూడా తవ్వుకోవచ్చా?







ఎలమంచిలి, జనవరి 30, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోను మండల పరిధిలోని గ్రావెల్ తవ్వకాలు అడ్డు అదుపు లేకుండా జరుగుతున్నాయి. ఎక్కడ చూసినా ఎటు చూసినా గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ మధ్యకాలంలో గ్రావెల్ తవ్వకాలు మరి ఎక్కువగా జరుగుతున్నాయి. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన వెంటనే అక్రమంగా గ్రావెల్ కానీ మట్టి గాని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. దీంతో కొన్ని నెలలుగా ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోను మండలంలోని గ్రావెల్ తవ్వకాలు ఎక్కడా జరగలేదు, కానీ ఈ మధ్యకాలంలో తిరిగి గ్రావెల్ తవ్వకాలు యధావిధిగా కొనసాగుతున్నాయి. మరి ఎమ్మెల్యే దృష్టిని మలిచి కొందరు గుడిలకు దేవాలయాలకు నిర్మాణాలకు గ్రావెల్ కావాలంటూ మభ్యపెట్టి ఇతర ప్రయోజనాలకు గ్రావెల్ తవ్వకాలు చేస్తున్నారంటూ పలువురు విమర్శిస్తున్నారు. పట్టపగలే ఈ తవ్వకాలు జరుగుతున్నాయంటే వీటి వెనకాల ఎవరు ఉన్నారనేది, మరి అధికారులు ఎందుకు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు అన్నది ముఖ్యంగా ప్రశ్నార్థకంగా మారింది. ఎక్కడైనా గ్రావెల్ గాని మట్టి గాని తవ్వాలంటే అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి కానీ అధికారుల అనుమతి ఉన్నదంటూ బకాయిస్తూ మరి గ్రావెల్ దందా నడుపుతున్నారు. వీరికి కొందరు తోడై ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తూ ఉన్నారు. వీరి అనుమతి ఉంటేనే గ్రావెల్ తవ్వుకొని తరలించుకునే పరిస్థితి ఏర్పడిందంటే అసలు అధికారులు ఉన్నారా లేదా అన్నది ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరి రెవెన్యూ అధికారులు కానీ పోలీస్ సిబ్బంది గాని ఎందుకు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు లేక మనకెందుకులే అంటూ వదిలేస్తున్నారా అన్నది ప్రశ్నార్థకముగా మారింది. కొందరు ఏఎంఆర్ అనే సంస్థకు చెందిన బిల్లులు చూపిస్తూ మరీ దర్జాగా గ్రావెల్ మట్టి రాయిని తరలిస్తున్నారు . ఏఎంఆర్ సంస్థకు చెందిన బిల్లు ఉంటే కొండను కూడా తవ్వుకోవచ్చా అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది..

# అరకు చలి ఫెస్ట్ గిరిజన సంస్కృతిని ప్రపంచానికి చాటే అద్భుత వేదిక

### అత్యాధునిక సౌకర్యాలతో కూడిన క్యారవాన్ పార్క్ : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్






అరకులోయ/ అరకులోయ రూరల్, జనవరి 30,ప్రభాతవార్త

ప్రకృతి రమణీయతకు నెలవైన అరకు లోయలో 'అరకు చలి ఫెస్ట్' వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ అన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అరకులోని పైనరీ వంటి ప్రాంతాలు పర్యాటకులకు ఒక కల లాంటి అనుభూతిని అందిస్తాయని కొనియాడారు. ఈ ప్రాంతంలోని పైనరీ చెట్లు 40 నుండి 50 ఏళ్ల నాటివని, ఇటువంటి సహజ సిద్ధమైన అడవిని సృష్టించడం సామాన్యం కాదని వారు పేర్కొన్నారు. మన గిరిజన సంప్రదాయాలను, ఇక్కడి జీవనశైలిని పర్యాటకులకు పరిచయం చేయడానికి ఈ 'చలి ఫెస్ట్' ఒక గొప్ప అవకాశమని అభివర్ణించారు. ఇలాంటి ఉత్సవాల ద్వారా స్థానిక సంస్కృతి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందుతుందన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ఇందులో భాగంగానే అనేక అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయని వివరించారు. పర్యాటక ప్రాంతాలను అనుసంధానించేలా గత ఏడాది కాలంలోనే దాదాపు రూ.100 కోట్ల నిధులతో రహదారుల నిర్మాణం చేపట్టారన్నారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మారుమూల గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక ప్రేమతో అనేక ప్రాజెక్టులను మంజూరు చేశారనీ ఆయన తెలిపారు. అడవి తల్లి బాట కార్యక్రమం కింద 1000 కోట్లతో ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నారు. ప్రకృతిని సంరక్షిస్తూనే పర్యాటక అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేలా పకడ్బందీ యాక్షన్ ప్లాన్‌తో ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు. ముఖ్యమంత్రి మార్గనిర్దేశంలో జరుగుతున్న ఈ వేడుకలు, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సరికొత్త బాటలు వేస్తాయన్నారు. జిల్లాలోని ప్రకృతి అందాలకు నిలయమైన అరకులోయ పర్యాటక రంగంలో సరికొత్త పుంతలు తొక్కుతోంది. పర్యాటకుల కోసం త్వరలోనే అత్యాధునిక సౌకర్యాలతో కూడిన క్యారవాన్ పార్క్ అందుబాటులోకి రానుందన్నారు. అరకులోని అద్భుతమైన ప్రకృతి దృశ్యాలు, కొత్తగా నిర్మించిన రోడ్లు, ఉదయాన్నే కురిసే పొగమంచు పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. విశాఖపట్నం నుండి కేవలం రెండు గంటల ప్రయాణంతో ఈ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని చేరుకోవచ్చు. యువతకు స్ఫూర్తి- 'సే నో టు డ్రగ్స్': జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో యువతను ప్రోత్సహిస్తూ సైక్లింగ్ వంటి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. అలాగే గంజాయి నిర్మూలన' 'డ్రగ్స్ రహిత సమాజం' పట్ల పర్యాటకులకు యువతకు అవగాహన. రాబోయే 3 నుండి 4 నెలల్లో క్యారవాన్ పార్క్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుంది. రుచికరమైన ఆహారం పొందేందుకు వీలుగా రెస్టారెంట్లు సిద్ధమవుతున్నాయన్నారు. అరకులో పర్యావరణాన్ని కాపాడుతూ, పర్యాటక అభివృద్ధికి కృషి చేస్తున్న డి.ఎఫ్.ఓ, అటవీ శాఖ బృందానికి ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు.ఇకపై అరకు సందర్శన కేవలం ఫోటోలు తీసుకోవడానికే పరిమితం కాకుండా, ఒక మధురమైన బస అనుభూతిని అందించే అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా మారబోతోందని కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం అరకు ఫెస్ట్ కార్యక్రమంలో భాగంగా ఉదయం 09.00 గంటలకు లోతేరు జంక్షన్ నుండి అరకు పైనరీ వరకు నిర్వహించిన సైక్లింగ్ కార్యక్రమాన్ని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీ పూజ జండా ఊపి ప్రారంభించిన. ఈ సైక్లింగ్ కార్యక్రమం గంజాయి నిర్మూలన నినాదంతో కొనసాగింది.

### అరుకు సైక్లింగ్ విజేతలు

విశాఖపట్నంకి చెందిన కె.వంశీ కిరణ్ మొదటి స్థానం. కైవసం చేసుకొని రూ.25,000, ఎన్.అఖిలేష్ ద్వితీయ స్థానంలో కైవసం చేసుకొని రూ.15,000 జి శ్యాం మనోహర్ తృతీయ స్థానం కైవసం చేసుకొని రూ.10,000 జిల్లా కలెక్టర్, అతిథులు అభ్యర్థులకు నగదు పారితోషికం అందజేశారు. మొదటి స్థానం కైవసం చేసుకున్న జాతీయ సైక్లింగ్ ప్లేయర్ కె.వంశీకిరణ్ తన స్పందన వివరించారు. ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ అరకు ఫెస్టివల్‌లో మోస్ట్ వెల్కమ్. ఈరోజు మన ఈ సైకిల్ ర్యాలీలో ముఖ్యమైన విశాఖపట్నం నుండి మరియు మిగతా ప్రాంతం నుండి వచ్చిన వాళ్ళు బాగా పార్టిసిపేట్ చేసి.. ఈ సే నో టు డ్రగ్స్ క్యాంపెయిన్ మనకి గతంలో ఈ వన్ అండ్ హాఫ్ ఇయర్ నుండి జరుగుతున్న పనిని ఒక స్టేట్ లెవల్ ప్లాట్‌ఫార్మ్‌లో ఈ రోజు మనకి ప్రెసెంట్ చేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అతిథులు సే నో టు డ్రగ్స్ టీ-షర్ట్స్ ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపుజ, డిఎస్పి అభిషేక్, సహాయకలెక్టర్ సాహిత్,ఇంచార్జ్ డిఎఫ్ఓ కె. ఉమామహేశ్వరి, ఆర్డిఓ ఎం.వి.ఎస్ లోకేశ్వరరావు, ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ దొన్ను దొర, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ తేజవతి, అరుకు పార్లమెంట్ అబ్జర్వర్ శివరామకృష్ణ, జనసేన ఇన్చార్జి శెట్టి చిరంజీవి, ఏఎంసీ ఛైర్మన్ లక్ష్మి, సర్పంచ్లు పూజారి, దాస్, తదితరులు ఉన్నారు.













అరకు చలి ఉత్సవాల్లో సందడి చేస్తున్న కలెక్టర్ దినేష్ కుమార్, జేసి ఇంచార్జి పీఓ తిరుమణి శ్రీ పూజ (ప్రభాతవార్త, అరకులోయ రూరల్)

## అవంతిలో రెండు రోజుల జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు- సినర్జీ 2కె26 ప్రారంభం



మాకవరపాలెం జనవరి ప్రభాతవార్త

అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం సినర్జీ-2కె 26- షేపింగ్ టుమారో విత్ టెక్నాలజీ అనే శీర్షికతో రెండు రోజుల జాతీయ సాంకేతిక సమావేశం ఘనంగా ప్రారంభమైంది. అవంతి విద్యా సంస్థలు వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా (ఎన్ఐటి)రాయపూర్ డైరెక్టర్ ఆచార్య ఎన్.వి, రమణారావు, ప్రత్యేక అతిధులుగా ఆంధ్రవిశ్వవిద్యాలయం,ఇఇ విభాగం విశాఖపట్నం, ప్రొఫెసర్ సి.హెచ్.వి.వి.ఎస్.భాస్కరరెడ్డి, ఆంధ్ర విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం,విశాఖపట్నం. ప్రొఫెసర్,కె.ఎన్.ఎస్.సుమన్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ (ఐఐపి), గణితశాస్త్ర విభాగం, విశాఖపట్నం. డా.ఆర్. రాముసాయుడు, టెక్ మహీంద్రా, విజయవాడ, సెంటర్ హెడ్, శ్రీ శ్రీనివాస్ రెడ్డి వీరంరెడ్డి, మౌరిటెక్, విశాఖపట్నం- హెడ్ అనలిటిక్స్ ప్రాక్టీస్, మేకా దీపకహాజరయ్యారు. ఈసమావేశాన్ని ముఖ్య అతిధిగా (ఎన్ఐటి) రాయపూర్, డైరెక్టర్ ఆచార్య ఎన్.వి.రమణారావు, అవంతి విద్యా సంస్థలు వ్యవస్థాపకులు, ముత్తం శెట్టి శ్రీనివాసరావు ప్రత్యేక అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసారు. రాయపూర్ డైరెక్టర్ ఆచార్య ఎన్.వి. రమణారావు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థిలో కష్ట పడే సామర్థ్యం, దాగి ఉంటుందని, ఆశక్తి వెలికి తీయాలన్నారు. ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యతో జ్ఞానం, గౌరవం, అధికారం వంటివి పొందవచ్చని, అందుకు గాను ప్రతీ విద్యార్థి ప్రస్తుత సాంకేతికతను, అందిపుచ్చు కోవాలని సూచించారు. ప్రొఫెసర్ సి.హెచ్. వి.వి.ఎస్.భాస్కర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల విద్యార్ధువ పత్రాలు చూసి ఉద్యోగాలు రావని వాటితో పాటు నైపుణ్యం ఉండాలని, ప్రస్తుత సాంకేతిక నైపుణ్యాన్ని పొందాలన్నారు. ప్రొఫెసర్ కె.ఎన్.ఎస్. సుమన్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలలో ఉత్తీర్ణత సాధించే విధంగా చదవటం నుంచి విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించే విధంగా చదవాలని చూచించారు. డా.ఆర్.రామునాయుడు మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం కొత్త విషయాలను నేర్చుకోవడం కొనసాగించాలన్నారు. టెక్ మహీంద్రా, సెంటర్ హెడ్, శ్రీనివాస్ రెడ్డి వీరంరెడ్డి మాట్లాడుతూ మన భవిష్యత్తు కృత్రిమ మేధస్సుతోనే ఉంటుందని, ప్రతీ పారిశ్రామిక సంస్థ కృత్రిమ మేధస్సు ఉపయోగి స్తున్నాయని, కృత్రిమ మేధస్సు (ఎ1)లో పట్టు సాధించడం ద్వారా ఉత్తమమైన అవకాశాలు పొందవచ్చని చెప్పారు. మౌరిటెక్-హెడ్ అనలిటిక్స్ ప్రాక్టీస్, మేకా దీపక్ మాట్లడుతూ కృత్రిమ మేధాశక్తి, డేటా సైన్స్ నందు మరింత జ్ఞానాన్ని పొందడం ద్వారా విరివిగా అవకాశాలు పొందవచ్చని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్డా సి.మోహనరావు మాట్లడుతూ అవంతి ఇంజనీరింగ్ కళాశాల 25 సంవత్సరాలు క్రితం స్థాపించి గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు బి.టెక్, ఎమ్.టెక్ వంటి టెక్నికల్ కోర్సులతో పాటు ఎమ్.బి.ఎ., ఎమ్.సి.ఎ.వంటి ప్రొఫెషనల్ కోర్సులు ప్రవేశ పెట్టి, ఎన్.బి.ఎ,నాక్ వంటి విద్యా ప్రామాణిక సంస్థలతో ఉత్తమ రేటింగ్ సాధించి 2024లో కళాశాలకు 10 సంవత్సరాల పాటు స్వయంప్రతిపత్తి హోదా సంపాదించిందిన మాకళాశాల నైతిక విలువలతో కూడిన సాంకేతిక విద్య అందిస్తుందని చెప్పారు. చైర్మన్ అవంతి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మోహన్‌రావు ముఖ్య అతిధులను సాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.సాంకేతిక సమావేశంలో విన్నూతన సాంకేతిక నమూనాలు ప్రదర్శన, పరిశోదన పత్రికలపై ఉపన్యాసాలు, పోస్టర్ ప్రెసెంటేషన్,ప్రశ్న వినోద పోటీలు(క్విజ్) వంటి ఎన్నో వైజ్ఞానిక విజ్ఞానాన్ని పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలు, జాతీయ అంతర్జాతీయ సంస్థలలో పనిచేస్తున్న డా.బి.నరసింహరావు,పి.గోపాలకృష్ణ బెంగళూరు, డా.చి.శ్రీలత, కొంచాద కిశోర్‌కుమార్, విశాఖపట్నం, శ్రీనివాస రెడ్డి విజయవాడ, ప్రొఫెసర్ చి.వి.వి.ఎస్, భాస్కర రెడ్డి, పి.నారాయణరావు, ప్రొఫెసర్ కె.ఎన్.ఎస్.సుమన్ హరీష్ దేవరకొండ, హైదరాబాద్., డా.ఆర్. రామునాయుడు మేకా దీపక్ విశాఖపట్నం. నిష్ణాతులైన అధ్యాపకులు, వివిధ స్థాయిల నిర్వహణాధికారులచే, వివిధ విభాగాల విద్యార్థులకు ప్రస్తుత సాంకేతికత పోకడలపై ఉపన్యాసాలు చేసారు. వివిధ శాఖాధిపతులు ఉపాధ్యాయులు, 4వేలు, విద్యార్థులు కార్యాలయ సిబంది పాల్గొన్నారు.

## ప్రారంభమైన పారిశుధ్య పనులు

(నక్కపల్లి, ప్రభాతవార్త)



మండలంలోని వేంపాడు గ్రామ సచివాలయ పరిధిలో ఇటీవల పారిశుధ్య పనులు కోసం గ్రామం నుంచి చెత్తను బయటకు తరలించేందుకు ప్రభుత్వం అందజేసిన ట్రాక్టర్ను గ్రామ పెద్దలు చేతుల మీదుగా కార్యదర్శి కాకర సత్యం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. ప్రతి రోజు పారిశుధ్య సిబ్బంది గ్రామంలో ఉన్న చెత్తను ఒక చోటకు చేర్చి ఆ చెత్త ట్రాక్టర్ ద్వారా బయటకు పంపించేందుకు ఈ ట్రాక్టర్ ఎంతో ఉపయోగపడుతుందని పిఏసిఎస్ మాజీ చైర్మన్ అయినంపూడి బంగారు రాజు (మణి రాజు), సర్పంచ్ ఏడిద నూకరత్నం, ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, వార్డు సభ్యులు అయినంపూడి సురేష్ రాజులు అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లేపల్లి వెంకటపతి రాజు, ధారబాల బుజ్జి, సూరిబాబు, ఎం. శ్రీను, ఏడిద సూర్యనారాయణ తో పాటు పలువురు ఉన్నారు.

## బొడ్డేడ ప్రసాద్‌ను సత్కరించిన 'వీసం'

(నక్కపల్లి, ప్రభాతవార్త)



అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్‌ను రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి జన్మ దినోత్సవం సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఆయనను సత్కరించిన వారిలో సర్పంచ్ భార్గవ్, ఎంపీటీసీ గంట తిరుపతిరావు తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ పథకంలో అవకతవకలు ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావచ్చు : ఎంపిపి కె.వెంకటలక్ష్మి

ఎస్.రాయవరం, జనవరి 30, ప్రభతవార్త



గత ఏడాది 24.25 సంవత్సరం నిర్వహించిన పనులపై శుక్రవారం ఎస్.రాయవరం గ్రామ సచివాలయంలో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వెంకటలక్ష్మి మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో ఏమైనా అవకతవకలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం ఏపీ ఏపీవో యరకయ్య మాట్లాడుతూ గ్రామంలో 155 ఉపాధి పనుల్లో 85 లక్షలు ఖర్చు చేశామని అలాగే మెటీరియల్ మొత్తం మూడు అక్షరాలు మొత్తం 85 లక్షల ఖర్చు చేసామన్నారు. అలాగే 830 జాబ్ కార్డులు ఉన్నాయని. వీరిలో 706 మంది ఉపాధి కూలీలు పనిలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూపతి అప్పారావు. పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు డి.ఆర్.పి అశోక్. టెక్నికల్ అసిస్టెంట్ రమేష్ ఈసీ సతీష్. ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి ఘన నివాళులు

నక్కపల్లి,ప్రభాతవార్త



జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఉపమాక గ్రామంలో ఉన్న మహాత్ముని విగ్రహానికి పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయనతోపాటు నివాళులు అర్పించిన వారిలో తోలేటి శ్రీను, విష్ణు, కొప్పిశెట్టి జగదీష్, తదితరులు ఉన్నారు.

## అగ్ని బాధితులకు సహాయం

(నక్కపల్లి, రూరల్, ప్రభాతవార్త)



మండలంలోని ముకుందరాజుపేట గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన మనబాల చంద్రకాంత కుటుంబానికి ఆ గ్రామ సర్పంచ్ వియ్యపు శ్రీనివాసరావు, భార్య వెంకటరమణలు కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం కుటుంబానికి బియ్యం కొంత నగదు అందజేశారు.

## మాఘపౌర్ణమి జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

ఎస్.రాయవరం జనవరి 30, ప్రభాతవార్త



ఎస్ రాయవరం మండలం రేవు పోలవరం తీరంలో మాఘ పౌర్ణమి సందర్భంగా ఆదివారం జరిగే జాతరకు శుక్రవారం అధికారులు గ్రామస్తులు సమీక్ష నిర్వహించారు. జాతర సందర్భంగా చేపట్టవలసిన ఏర్పాట్లపై జాతర జరుగు ప్రదేశాన్ని సీఐ రామకృష్ణ. తాసిల్దార్ జి.రమేష్ బాబు ఎంపీడీవో మీనాకుమారి ఎస్సై విభీషణ రావు తదితర అధికారులు పరిశీలించి స్థానికలతో చర్చించారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు అసౌకర్యాలు కలగకుండా తీరంలో చేపట్టవలసిన పారిశుధ్య పనులు.మరుగు దొడ్లు ఏర్పాటు.వైద్య శిబిరాలు. తీరంలో గజఇతగాలను అలాగే తాగునీటి ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండ ఏర్పాటు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం. డిప్యూటీ ఎంపీడీవో బి.సత్యనారాయణ. పాల్గొన్నారు.

## నేడు తహశీల్దార్ 'నరసింహమూర్తి' పదవి విరమణ.. ఏర్పాటు చేసిన రెవెన్యూ వర్గాలు

నక్కపల్లి, అడ్డు రోడ్డు, ప్రభాతవార్త



అతి తక్కువ రోజుల్లోనే అత్యంత ఆదరణ మండలం లో పనిచేసిన ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, ప్రజల్లో పొందిన ఆదరణ బట్టి తనను అత్యంత సంతోషంగా పదవి విరమణ సందర్భంగా గౌరవించాలని ఉద్దేశ్యము తో ఉప తాసిల్దార్ జీవి నారాయణరావు ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగులు, వీఆర్వోలు, ఇతర సిబ్బంది ఘనం గా ఏర్పాటు చేసింది. తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి శనివారం పదవి విరమణ చేయనున్నారు. ఈ సందర్భంగా నరసింహమూర్తిని ఘనంగా సత్కరించాలని ఉద్దేశంతో అన్ని వర్గాలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. తాసిల్దార్ ఆర్ .నరసింహమూర్తి నక్కపల్లి మండలం అతి తక్కువ కాలంలో పనిచేశారు. పనిచేసిన కాలంలో పారిశ్రామిక ప్రాంతంలో అత్యంత పరిస్థితులు ఎదురైనప్పటికీ జిల్లా, డివిజన్ స్థాయి, అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ మండలానికి ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కాకుండా రాజకీయాలకు అతీతంగా అందరితో మాట్లాడి ఆ సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించే విధంగా ముందడుగులు వేసేటట్లు ఆయన పని చేశారు.. అనడానికి ఎటువంటి సందేహం లేదు.! కార్యాలయానికి సమస్యలపై వచ్చేవారికి ఆప్యాయతగా పలకరిస్తూ వారి సమస్యను సకాలంలో తెలుసుకొని సంబంధిత మండల స్థాయి సిబ్బందికి బాధ్యతలు అప్పచెప్పి నివేదిక రప్పించుకొని వాటి పరిష్కార దిశగా పనిచేసిన నానుడు ఉంది. ఇదే కాకుండా అనేకమైన రెవెన్యూపరమైన సమస్యలపైన ప్రధానమైన రీ-సర్వే విషయంలో తాసిల్దార్ ఆర్ .నరసింహమూర్తి, జిల్లా కలెక్టర్, డివిజన్ అధికారితో ప్రశంసలు అందుకున్న పరిస్థితులు కూడా ఉన్నాయి. ఏపీఐఏసి భూసేకరణ విషయంలో సామరస్య పూర్వకంగా రైతులతో మాట్లాడిన పరిస్థితులు ,ఏపీఐఐసీ అధికారులను సమన్వయం చేస్తూ ఉప తాసిల్దార్ సర్వే విభాగం రెవెన్యూ కార్యదర్శి లతో ప్రతిరోజు చర్చిస్తూ జిల్లా అధికారులకు సక్రమమైన నివేదిక సకాలంలో అందించే వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. ఉమ్మడి జిల్లాతో పాటు జిల్లాలో ఎన్నో సందర్భంలో తన పనితీరును తన క్రమశిక్షణను మెచ్చుకొని ఉత్తమ ప్రశంసలు ఎన్నోసార్లు అందుకున్న పరిస్థితులు కూడా నరసింహమూర్తి జీవితంలో ఉన్నాయి. ఇటీవల జరిగిన మండల స్థాయి సమావేశంలో ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి ఉద్యోగులు ఒక మంచి అధికారి పదవి విరమణ పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. అటువంటి తాసిల్దార్ నరసింహారెడ్డిని ఘనంగా పదవి విరమణ సందర్భంగా వీడ్కోలు పలకాలనే ఉద్దేశంతో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. తాసిల్దార్ ఆర్ .నరసింహమూర్తి పదవి విరమణకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత తో పాటు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఆర్డీవో వివి రమణులు హాజరవుతారని తెలిసింది.! ఆ నరసింహమూర్తి పదవి విరమణ సభను జయప్రదం చేయాలని ఉప తాసిల్దార్ జీవి నారాయణరావు, సర్వే పొడగట్ల సత్తిబాబు, ఆర్ ఐ రవి, వీఆర్వో సంఘ అధ్యక్ష కార్యదర్శులు పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం క్రీడా మైదానానికి ఉపయోగించాలి

### పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజుకు వినతి పత్రం అందజేసిన డిగ్రీ కాలేజ్ విద్యార్థులు

పాడేరు,జనవరి30, ప్రభాతవార్త:



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం మెడికల్ డ్రోన్ మైదానంగా పనులు ప్రారంబించారు. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థులు, సుండ్రుపుట్టు గ్రామ క్రీడాకారులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజుకి మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు, విద్యార్థులు, క్రీడాకారులు ఎమ్మెల్యేకి కోరుతూ ఆ మైదానం ఉండడం వల్ల క్రికెట్, వాలీబాల్, అథ్లెటిక్ వంటి క్రీడలు ఆడుతూ అలాగే ప్రతి రోజు యువత మొదలుకుని ముసలి వయసు వారందరూ ఉదయం సాయంత్రం పూట నిత్యం రన్నింగ్ వాకింగ్ చేస్తున్నారు, ఆ ఏకైక క్రీడా మైదానం ఉండడం వల్ల ఆరోగ్యం మరియు క్రీడా స్ఫూర్తికి కేంద్రబిందువుగా నిలిచిందని అన్నారు. అందువల్ల దయచేసి ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మెడికల్ డ్రోన్ పనులు నిలిపి ఆ మైదానం క్రీడా మరియు ప్రజా వినియోగం కోసమే వినియోగించాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లో ఆ మైదానం క్రీడా మైదానం కే ఉపయోగించే విధంగా జిల్లా అధికారులకు తెలియపరచి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు, క్రీడాకారులకు అన్నారు.

## అమ్మవారి భక్తులకు అన్న సమారాధన

పాడేరు,జనవరి30,ప్రభాతవార్త:



గిరిజన ఆరాధ్య దైవం కోరికలు తీర్చే కొంగు బంగారం పాడేరు శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మ వారి ఆలయంలో ఎమ్మెల్యే, ఆలయ కమిటీ చైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు శుక్రవారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు వారి కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమరాధన కార్యక్రమం నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి రోబ్బ ఉషారాణి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లుకోటి బాబునాయుడు, ఆలయ కమిటీ సభ్యులు బోనంగి వెంకటరమణ, కిల్లు చంద్రమోహన్ కుమార్, కొణతాల సతీష్, బింగినపల్లి హరిబాబు, లకే రత్నాబాయి, పలాసి రమణమ్మ, కూర రాము, గూడెపు సూర్యప్రకాష్, గబలంగి శంకర్రావు, తిరుపతి, సాంబమూర్తి, కొట్టగుల్లి నాగేంద్ర, కొట్టగుల్లి కొండాజి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: రాజవొమ్మంగి సిఐ గౌరీ శంకర్

రాజవొమ్మంగి, జనవరి 30, ప్రభాత వార్త



సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని రాజవొమ్మంగి సిఐ గౌరీ శంకర్ అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగి జడ్పీ ఉన్నత పాఠశాలలో సిఐ గౌరీ శంకర్, ఎస్.ఐ శివకుమార్‌లు సైబర్ నేరాలులో వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్.ఐ శివకుమార్ మాట్లాడుతూ ఐటీ రంగం అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో మనీ అంతా ఆన్లైన్ ద్వారానే బదిలీ అవుతుందన్నారు. మోసపూరితమైన మెసేజ్ పంపించి, తద్వారా డబ్బులు ఆన్లైన్ ద్వారా బదిలీ చేసుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తుల నుండి ఏపీకే ఫైల్స్, యాప్ లింక్స్, క్యూఆర్ కోడ్ వంటి వాటి విషయంలో జాగ్రత్తగా ఉండి డబ్బులను కాపాడు కోవాలని సూచించారు. సైబర్ నేరం జరిగి డబ్బులను పోగొట్టుకున్న బాధితులు వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కి కాల్ చేసి మీ వివరాలు వెంటనే తెలియజేసి ఫిర్యాదును రిజిస్టర్ చేసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. యువత గంజాయి వంటి డ్రగ్స్‌కి అలవాటు పడి వాళ్ళ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారన్నారు. తల్లిదండ్రుల కష్టాలను గుర్తించి విద్యార్థులు తమ జీవితాలను క్రమశిక్షణతో చక్కదిద్దుకోవాలని వివరించారు. డ్రగ్స్ విషయంలో ఎటువంటి సమాచారం ఉన్న 1972 టోల్ ఫ్రీ నెంబర్ కాల్ చేసి చెప్పాలన్నారు. ఈకార్యక్రమంలో హెచ్. యం. ఆదిలక్ష్మీ, విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర గిరిజన యూనివర్సిటీని పరిశీలించిన రాష్ట్ర గిరిజన సంఘు బృందం

రాజవొమ్మంగి, జనవరి 30, ప్రభాతవార్త



విజయనగరంలో తాత్కాలిక భవనంలో నడుస్తున్న సెంట్రల్ గిరిజన యూనివర్సిటీ క్యాంపస్ ను శుక్రవారం ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర బృందం, గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులైన ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ నాయకులు వి.తిరుపతిరావు, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షు, కార్యదర్శలు లోతా రామారావు, కిల్లో సురేంద్ర, కె.చిన్నంనాయుడు, మూసిక గౌరీశంకర్ తో కలిసి పర్యటించారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య టి.శ్రీనివాసన్, రిజిస్టర్ జాతిన్ మోహన్ మిశ్రాతో సమస్యలపై చర్చించారు. యూనివర్సిటీలో శాశ్వత భవనాలు, సిబ్బంది, లేబరేటరీలు, బ్రైబ్రరీలు కొరత వలన ఇబ్బందులు పడుతున్నారనీ అతని దృష్టిలో తీసుకుని వెళ్లారు. యూనివర్సిటీ ఛాన్సలర్ ఆచార్య టి.శ్రీనివాసన్ మాట్లాడుతూ వచ్చే ఏడాది విద్యా సంవత్సరంలో కొత్త భవనాలకు తరలించే ఏర్పాటు జరుగుతున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది విద్యా సంవత్సరం కోర్సులు చేరుటకు నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు. వచ్చే విద్యా సంవత్సరానికి అర్హత కల్గిన గిరిజన విద్యార్థులు చేర్చుకోవడం జరుగుతుందన్నారు. మెంటాడలోని కుంతినవల్సలో నూతనంగా నిర్మిస్తున్న కేంద్ర గిరిజన యూనివర్సిటీ ప్రాంతాన్ని పరిశీలించారు. తక్షణమే శాశ్వత భవనాలు, సిబ్బంది కొరత, లాబొరేటరీస్, లైబ్రరీలు ఏర్పాటు త్వరితగతిన పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు చేసి త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. విజయనగరం జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు టీ.సోములు పాల్గొన్నారు

## ఉపాధి హామీని పునరుద్ధరించాలి..

డుంబ్రిగుడ, జనవరి 30, ప్రభాతవార్త



సాగర పంచాయతీ అడపవలస గ్రామంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పునరుద్ధరించాలిని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన ఉపాధి హామీ పథకం పేరు మార్పు కోసం కొత్త చట్టం బీవీజీ రామ్ జీ చట్టన్ని ప్రతి ఉపాధి కూలి వ్యతిరేకించాలని ఆయన డిమాండ్ చేశారు.ఉపాధి చట్టం పరిరక్షణకు ఫిబ్రవరి 5న మండల కేంద్రంల్లో జరిగే ధర్నాను వేలాది మంది ఉపాది కూలీలు పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టి నూకరాజు, టి సింహాద్రి,చెద్ద ప్రసాద్,బి సుమిత్, కె సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీనేతపై దాడి కేసులో ముగ్గురు అరెస్టు.. ఎస్.ఐ శివకుమార్

రాజవొమ్మంగి, జనవరి 30, ప్రభాత వార్త



ఈనెల 26వ తేదీ రాత్రి సుమారు 8:30 గం. కింద్ర జంక్షన్ దగ్గరలో లబ్బర్తి వైపు వెళ్తున్న రోడ్డులో, రాజవొమ్మంగి నుండి లబ్బర్తి గ్రామానికి కారులో వెళ్తున్న దాట్ల వెంకటేష్ రాజు, ఎంపీపీ శ్రీమతి గోము వెంకటలక్ష్మీలపై గుర్తు తెలియని వ్యక్తులు చేసిన దాడిలో ముగ్గురుని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు రాజవొమ్మంగి ఎస్.ఐ శివకుమార్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నారు. జరిగిన దాడిపై రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఉన్నతస్థాయి అధికారులు ఆదేశాలతో రాజవొమ్మంగి సీఐ గౌరీ శంకర్, ఎస్ఐ శివకుమార్, జడ్డంగి ఎస్ఐ చినబాబుల ఆధ్వర్యంలో మూడు టీములుగా వెళ్లి ముద్దాయిలు ఆచూకీ కోసం రాజమండ్రి, ఏలేశ్వరం, సీతానగరం ప్రాంతాలలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టి 29 తేదీ సాయంత్రం 04 గం.లకు ముగురు ముద్దాయిలను పట్టుకున్నామన్నారు. వారిలో అంబటి అఖిల్ బాబు, కొమ్ముల జోహిరామ్స్, చిడిపి వెంకటేష్‌లను అరెస్ట్ చేసి,రంపచోడవరం కోర్టులో హాజరు పర్చి అక్కడ నుండి రిమాండ్‌కు తరలించిన్నట్లు తెలిపారు. ఈ కేసులో ఇంకా కొంతమందిని అరెస్టు చేయాల్సి ఉందన్నారు. ఒకరు పరారీలో ఉన్నట్లు రాజవొమ్మంగి ఎస్సై శివకుమార్ తెలిపారు. రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ పరిధిలో పర్యాటకులుగా వచ్చిన వ్యక్తులు అసాంఘిక కార్యక్రమాలు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరు కూడా బహిరంగ మద్యపానం తాగడం చేయకూడదని, బహిరంగ మద్యపానం సేవిస్తే ఎవరిని కూడా ఉపేక్షించేది లేదని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పై అధికారుల ఆదేశాల మేరకు ప్రతిరోజు పగలు రాత్రి సమయంలో పటిష్ట గస్తీ ఏర్పాటు చేసి శాంతి భద్రతల సమస్యలు లేకుండా చూసుకుంటామని ఎస్ఐ శివకుమార్ తెలియజేశారు. ఈకార్యక్రమంలో వీఆర్వో గొర్లె సూర్యకాంతం, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు వ్యక్తిగత శరీర పరిశుభ్రతను పాటించాలి : డా.పావని

రాజవొమ్మంగి, జనవరి 30, ప్రభాతవార్త



గిరిజన విద్యార్థులు వ్యక్తిగత శరీర పరిశుభ్రతపై దృష్టి సారించాలని జడ్డంగి పి. హెచ్. సి డా. పావని విద్యా ర్థులకు అవగాహన కల్పించారు. శుక్రవారం బోర్నగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలను డా.పావని, వైద్య సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, మరుగుదొడ్లు, త్రాగునీటి పరిస్థితిని చూసారు. 303 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలను డా. పావని చేశారు. 10 మంది గజ్జి ఉన్నట్లు గుర్తించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. హెచ్. బి. పరీక్షలను చేశారు. శరీరం అనుమానాస్పద స్పర్శ లేని మచ్చలు ఉంటే పి. హెచ్. సి ని సంప్రదించాలన్నారు. ఈకార్యక్రమంలో డా. పావని, హెచ్. యం. రమేష్ బాబు, హెచ్. వి నీలాద్రి లక్ష్మీ, యం. ఎల్. హెచ్. పి. రమ్య, హెల్త్ అసిస్టెంట్ సింగిరెడ్డి పద్దరాజు, ఏ. ఎన్. యం. నూకరత్నం, ఆశ వర్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జడ్డంగి పి.హెచ్.సిలో గాంధీ వర్ధంతి..

### (కుష్టి వ్యాధి అవగాహన కార్యక్రమం)

రాజవొమ్మంగి, జనవరి 30, ప్రభాతవార్త



కుష్టివ్యాధిపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జడ్డంగి పి.హెచ్.సి డా.నాగార్జున అన్నారు. శుక్రవారం జడ్డంగి పి.హెచ్.సిలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం జరిగింది. గాంధీజీ చిత్రపటానికి సర్పంచ్ కె.మురళీకృష్ణతో కలిసి అయన పూలమాలలు వేశారు. అనంతరం కుష్టి వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం జరిగిన కార్యక్రమం డా.పావని మాట్లాడుతూ వచ్చే నెల 13 తేదీ వరకూ కుష్టివ్యాధిపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యాధి లక్షణాలు, నివారణపై వివరించారు. చర్మంపై తేలికపాటి లేదా ముదురు రంగు మచ్చలు, ఆ మచ్చల చుట్టూ స్పర్శ (సంచలనం) లేకపోవడం, నరాల వాపు, దట్టమవ్వడం, చేతులు, కాళ్ళలో తిమ్మిరి, కండరాల బలహీనత జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మల్టీడ్రగ్ థెరపీ ఉచితంగా లభిస్తుందన్నారు. 6 నుండి 12 నెలల పాటు వాడాల్సి ఉంటుందన్నారు. ఇది కేవలం బ్యాక్టీరియా వల్ల వచ్చే వ్యాధి. చికిత్స మొదలుపెట్టిన వెంటనే అంటువ్యాధి ఇతరులకు వ్యాపించదని వివరించారు. చర్మంపై అనుమానాస్పద మచ్చలు ఉండి, అక్కడ స్పర్శ లేకపోతే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, డా.నాగార్జున, యం.పి. హెచ్.ఇ.ఓ గౌడుగు నాగవాసు, హెచ్.వి.లు భూముల వెంకటరమణ, నీలాద్రి లక్ష్మీ, హెల్త్ అసిస్టెంట్స్ కంచెం శ్యామ్యూల్, సింగిరెడ్డి పద్దరాజు, కోన్ల రాజబాబు, ఏ.ఎన్.యం.లు, ఆశ వర్కర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రహదారి భద్రత ముగింపు మాసోత్సవాలు

పాడేరు,జనవరి30,ప్రభాతవార్త:



పాడేరుప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్),జిల్లా రవాణాశాఖ అధికారులు ఆధ్వర్యంలో రహదారి భద్రత మాసోత్సవాలు ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా ముందుగా విద్యార్థినీ విద్యార్థులకు రహదారి భద్రత నియమాలు గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశం గూర్చి జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (ఆర్టీవో) సిహెచ్ సాయి రమేష్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనం నడపకపోవడం, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వాడటం వంటి నియమాలపై ప్రజల్లో యువత అవగాహన కల్పించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధన గురించి వివరించారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ టి. ఎన్.రసూల్ మాట్లాడుతూ యువతీ యువకులు ద్విచక్ర వాహనం నడిపినప్పుడు తప్పనిసరిగా ఎలిమిట్టను ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, మద్యం తాగి వాహనాలను నడపరాదని, తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ జి.గౌరీ శంకర్రావు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు దత్తత గ్రామాలలో రహదారి భద్రతా మహోత్సవాల సందర్భంగా ప్రజల్లో ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వాడటం, మద్యం తాగి వాహనాలు నడపకపోవడం వంటి అంశాలపై తరచూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. చివరి రోజున కళాశాల నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు, ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు అవగాహన ర్యాలీని నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## 10 లీటర్ల సారాతో పట్టుబడిన వ్యక్తిని రిమాండ్‌కు తరలింపు: ఎస్.ఐ శివకుమార్

రాజవొమ్మంగి, జనవరి 30, ప్రభాతవార్త



రాజవొమ్మంగి గ్రామంలో ఆసుపత్రి రోడ్డులో శుక్రవారం కర్రి సత్యనారాయణ (45సం.) అనే వ్యక్తి తన నివాసం వద్ద సారాయి దుకాణం పెట్టి అమ్ముతున్నాడనే సమాచారం రావడం జరిగిందని ఎస్.ఐ శివకుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. వీఆర్వో, వి.ఆర్.ఏ సమక్షంలో కర్రి సత్యనారాయణను 10 లీటర్ల సారాతో పట్టుకోవడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసి సత్యనారాయణను కోర్టులో హాజరు పర్చామన్నారు. అక్కడ నుండి రిమాండ్‌కి తరలించినట్లు ఎస్.ఐ వెల్లడించారు. ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమణ, కానిస్టేబుల్ చందు, వీఆర్వో భూలక్ష్మీ, వి.ఆర్.ఏ. రాజు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో డ్రగ్స్ రహిత సమాజ స్థాపనే లక్ష్యం

### జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్

డుంబ్రిగుడ, జనవరి: 30, ప్రభాతవార్త

అరకు చలి ఉత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యాన యువతను ప్రోత్సహిస్తూ అరకులోయ మండలం లోతేరు నుంచి అంజోడ సిల్క్ ఫాం పీసరి వరకు సైకింగ్ క్రీడా పోటీలను ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజ జెండాను ఊపి ప్రారంభించారు. అంజోడ సిల్క్ ఫాంలోని పీసరిలో చేరుకున్న సైకింగ్ సభ్యులకు పోలీసులు సాదర స్వాగతం పలికారు. అనంతరం అధికారయ యంత్రాంగం, క్రీడాకారులతో సేటు నో డ్రగ్ టీ-షర్టులను ఆయతో కలిసి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అవిష్కరించారు. డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు పోలీసు శాఖ చర్యలు చేపడుతుందని, యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ సాహిత్, డీఎస్పీ అభిషేక్, అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు తేజవతి, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ దొన్నుదొర, ఇన్చార్జి డీఎఫ్వో ఉమామహేశ్వరి, సీఐ హిమగిరి, ఎస్సైలు సురేష్ గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.





## ధనిక్ భారత్ విద్యాసంస్థలు ప్రారంభం

### ఒత్తిడి లేని విద్యే లక్ష్యం : విద్యాసంస్థల డైరెక్టర్ బాలలత

**శ్రీకాకుళం, జనవరి 30 ప్రభాతవార్త:** శ్రీకాకుళం పట్టణంలోని ఒక ప్రైవేట్ హోటల్‌లో ధనిక్ భారత్ విద్యాసంస్థల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్య దేశ అభివృద్ధికి ప్రధాన శక్తి అన్న దృఢ విశ్వాసంతో ధనిక భారత్ విద్యాసంస్థలను ప్రారంభించినట్లు సంస్థ డైరెక్టర్ మల్లవరపు బాలలత తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించే లక్ష్యంతో ముందుకు సాగుతూ ఒత్తిడి లేని చదువును అందించేందుకు కృషి చేస్తున్నామని ఆమె అన్నారు. శ్రీకాకుళం పట్టణంలో 9, 10 తరగతి విద్యార్థులకు కెరీర్ నిర్వహణకు తీసుకోవల్సిన చర్యల గురించి వివరించారు. 9, 10 తరగతుల తర్వాత విద్యార్థులు అధిక ఒత్తిడితో ఇంటర్మీడియెట్ విద్యను అభ్యసిస్తున్నారని, మార్కులు ర్యాంకులతో సహవాసం చేసి ముందుకు సాగేందుకు చేస్తోన్న ప్రయత్నంలో అనేక అవరోధాలు ఎదుర్కొంటున్నారని, వాటిని అధిగమించేందుకు ఒత్తిడి లేని విద్య లక్ష్యంగా ధనిక్ భారత్ సంస్థలు పని చేస్తున్నాయని బాలలత వివరించారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులు సత్యం అహింస ధర్మం మార్గంలో నడవాలి



**కంచిలి, జనవరి 30 ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కంచిలి మండలం బూరగాం ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమేశ్వరరావు కాంతారావు సంయుక్తంగా గాంధీ విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన పుష్పాలంకరణ చేశారు. విద్యార్థులచే గాంధీ పుట్టిన దేశం రఘురాముడు ఏలిన రాజ్యం గేయాన్ని ఆలపింపజేశారు. అహింసా మార్గాన్ని ఎంచుకొని సత్యాగ్రహమే ఆయువుగా పోరాడి స్వేచ్ఛ స్వాతంత్రాన్ని అందించిన మహనీయుడు గాంధీ అని తెలిపారు. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ గాంధీకి ఫుట్బాల్ అంటే ఇష్టమని, ఆయన స్వాతంత్రం తెచ్చిన తేదీ ఆగస్టు 15 శుక్రవారం, మరణించిన తేదీ కూడా శుక్రవారం అని అన్నారు. 1937, 1938, 1939, 1947, 1948లో నోబుల్ బహుమతులు అందుకున్నారని, గాంధీజీ 70 ఏళ్ల వయసులో 46 కిలోల బరువు ఉండే వారిని రోజుకి ఐదు గంటలు మాత్రమే నిద్రపోయే వారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ చంద్రశేఖర్ రోజా రాణి, ఎం.వి.రమణ, నిరంజన్ ఖడంగా, చలపతి, కాంతారావు, పుణ్యావతి, కుశరాజు, కిరణ్, గణేష్, విజయలక్ష్మి, సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నీలమణి దుర్గా అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు



**పాతపట్నం, జనవరి 30 ప్రభాతవార్త:** ఉత్కళాంధ్రుల ఆరాధ్యదైవం పాతపట్నంలో వెలసియున్న శ్రీ నీలమణి దుర్గా అమ్మవారి దేవస్థానం నందుగల ధర్మ హుండీలను దేవాదాయ శాఖ సహాయ కమీషనర్ వారి ఆదేశముల మేరకు శ్రీ ఉమారుద్ర కోటేశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం.సుకన్య, స్థానిక ఆలయ కార్యనిర్వహణాధికారి టి.వాసుదేవరావు పర్యవేక్షణలో శుక్రవారం లెక్కించారు. 43 రోజులకు గాను రూ.5,99,274లు ఆదాయం లభించిందని ఆలయ సిబ్బంది ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ హుండీ లెక్కింపునకు ఆలయ అర్చకులు, ధర్మకర్తల మండలి చైర్మన్ అక్కంద్ర సన్యాసిరావు, ధర్మకర్తల మండలి సభ్యులు వి.ఉమాశంకర్ మిశ్రో, యస్.బుల్లిబాబు (ధర్మకర్త ప్రతినిధి), డి.వెంకటరమణ, అనుమంచిపల్లి శ్రావణి, శ్రీ వేంకటేశ్వరస్వామి సేవా సమితి సభ్యులు, భక్తులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## డోలి రహిత గ్రామాలుగా తీర్చదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం -ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్



**సీతంపేట, జనవరి 30 ప్రభాతవార్త** సీతంపేట ఐటిడిఏ పరిధిలోని గిరిజన గ్రామాలను డోలి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ అన్నారు. శుక్రవారం సీతంపేట మండలంలోని ఎగువ ద్వారబంధం, నడిమి ద్వారబంధం, దిగువ ద్వారబంధం గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆ గ్రామాలలో గిరిజనులతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ గ్రామాలకు ఉపాధి హామీ నిధులతో మంజూరైన రోడ్డు పనులను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అదే విధంగా గిరిజన గ్రామాల్లో భౌతిక వసతుల కల్పనకు కృషి చేస్తామని త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గిరిజనలకు సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని గిరిజన గ్రామాలకు అంబులెన్స్ వచ్చేలా రహదారి నిర్మాణాలు చేపడతామని పీవో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ రమాదేవి, డిఈ నాగభూషణ. తహసీల్దార్ శ్రీకన్య, పాలకొండ డిఎస్పి రాంబాబు. ఎస్సై అమ్మనరావు,పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడం అన్యాయం




**కొత్తూరు, జనవరి 30 (ప్రభాతవార్త) :** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ తీసుకొచ్చిన జిఆర్ఏఎంజి 2025 చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్, సీఐటీయూ కన్వీనర్ పనస రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గ్రామీణ పేదలకు, రైతులకు అండగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడానికి ఎంతటి పోరాటానికైనా సిద్ధమని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సిర్ల ప్రసాద్ మాట్లాడుతూ గతంలో వామపక్ష పార్టీల మద్దతుతో యూపీఏ1 ప్రభుత్వం తెచ్చిన 2005 ఉపాధి హామీ చట్టం గ్రామీణ కూలీలకు పని హక్కును కల్పించిందని గుర్తుచేశారు. అయితే, కార్పొరేట్ సంస్థలకు చౌకగా శ్రమను అందించేందుకే మోదీ ప్రభుత్వం పాత చట్టాన్ని రద్దు చేసి కొత్త నిబంధనలు తెచ్చిందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వలసలు పెంచి, తక్కువ వేతనాలతో కూలీలను దోచుకోవాలన్నదే కార్పొరేట్ల దురాలోచన అని ఆయన మండిపడ్డారు. నిధుల తగ్గింపు రాష్ట్రాలపై భారం పథకాన్ని ఎత్తివేసే కుట్రలో భాగంగానే నిధులను భారీగా తగ్గించారని పనస రమేష్ ఆరోపించారు. కేంద్రం తెచ్చిన ఈ దుష్ట చట్టాలకు రాష్ట్రంలోని టీడీపీ, జనసేన పార్టీలు మద్దతు పలకడం దుర్మార్గమని వారు విమర్శించారు. కొత్త విత్తన బిల్లు, విద్యుత్ చట్టాలు రైతుల ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తాయని హెచ్చరించారు. నిరసన తెలిపే వారిపై పీడీ చట్టం ప్రయోగించి భావప్రకటన స్వేచ్ఛను హరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, అప్రజాస్వామిక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బసవల వసంతరావు, అప్పలస్వామి, శ్రీను, గౌరమ్మ, దేవి, కమలమ్మ, జవరాజు, మోహన్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లేగ దూడల పెంపకంలో మెలకవులు పాటించాలి



**కోటబొమ్మాళి, జనవరి 30 (ప్రభాతవార్త):** లేగదూడల పెంపకంలో పాడిరైతులు మెలుకవులు పాటించాలని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ (డిఎల్‌డిఎ) ఉపసంచాలకులు డాక్టర్ సిహెచ్.సత్యప్రకాష్ అన్నారు. శుక్రవారం మండలంలోగల రేగులపాడు రైతు సేవా కేంద్రం పరిధిలో లక్ష్మీపురం గ్రామంలో లేగదూడల ప్రదర్శన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రేగులపాడు, లక్ష్మీనారాయణపురం, సోడాం గ్రామాలకు చెందిన 54 దూడలను రైతులు ప్రదర్శించగా అందులో మూడు దూడలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ వయసులో ఏపుగా పెరిగిన దూడలను, జాతి బట్టి నిర్ధారించుకొని బహుమతులు ఇవ్వడం జరిగినది. మొదటి మూడు బహుమతులు రేగులపాడు గ్రామం రైతులు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డా.ఎమ్.లోకనాథం, డా.ఎమ్.ప్రజ్ఞ చైతన్య, డా. ఎల్.కిరణ్ కుమార్, మండల పశువైద్యసహాయక సిబ్బంది పాల్గొన్నారు. మండలం సరియాపల్లి, శ్రీ జగన్నాథపురం, సింహాద్రిపురం, చిన్నబమ్మిడి గ్రామాలలో పశువైద్యాశిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, బెండి అన్నపూర్ణ, సాసుమహంతి ఆనందరావు, కొర్రాయి మల్లేసు, పూతి సింహాచలం మొదలగు ప్రజాప్రతినిధులు పాల్గొని కరపత్రికను ఆవిష్కరించారు.

## యోగాతోనే మానసిక ఉల్లాసం



**వీరఘట్టం, జనవరి 30 ప్రభాతవార్త** యోగాతోనే మానసిక ఉల్లాసం లభిస్తుందని, తద్వారా అనుకున్న పనిని సునాయాసంగా చేజిక్కించుకుంటారని యోగ టీచర్ మురపాక శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని గంగంపేట ఆశ్రమం పాఠశాలలో ఆయన విద్యార్థులకు యోగ విద్యను తర్ఫీదునిస్తున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్క విద్యార్థి ఇష్టపడి చదవాలని, పరీక్షలలో శత శాతం విజయం సాధించాలని శ్రీనివాసరావు అన్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్న కొద్ది విద్యార్థులలో మానసిక ఒత్తిడి అధికమవుతుందని అందువలన ప్రతి విద్యార్థి ఉదయం 15 నిమిషాల పాటు ధ్యానం యోగ చేయాలని వివరించారు. పద్మాసనం, వజ్రాసనం, వృక్షాసనము, తడాసానంతో సుమారు 20 ఆసనాలు విద్యార్థులతో వేయించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మురపాక భాస్కరరావు మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థులు యోగా సాధన చేయాలని దాని వలన మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు యోగా టీచర్ శ్రీనివాసరావుని ఘనంగా శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, కైలాసరావు, విశ్వేశ్వరరావు, చిన్నారావు, కోటేశ్వరరావు, పిడి వెంకటరమణ, కిషోర్ కుమార్, శ్రీనివాసరావు, మన్మథరావు, రామన్న దొర, రాజేశ్వరి, డిప్యూటీ వార్డెన్ సంతోష్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## విబిజీ రాంజీ ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలి : సిపిఎం డిమాండ్



**వీరఘట్టం, జనవరి 30 ప్రభాతవార** వికసత్ భారత్ గ్యారంటీ రాజ్ గార్ అజీవిక మిషన్ గ్రామీణ(విబిజిఆర్ఏఎంజి) అనే కొత్త ఉపాధి చట్టాన్ని రద్దు చేసి పాత ఉపాధి చట్టం (ఎన్ఆర్ఈజీఎస్) పునరుద్ధరించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. శుక్రవారం వీరఘట్టం హనుమాన్ జంక్షన్ వద్ద గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకుందామని, ఉపాధి కూలీలతో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఎన్.సింహాచలం మాట్లాడుతూ ప్రతి ఒక్కరి దగ్గరికి వెళ్లి సంతకాలు సేకరణ చేయడం జరిగిందనీ, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి చట్టం వలన ప్రతి ఒక్కరికి ఉపాధి కలిగిందని, వలసలు నివారించబడ్డాయని, ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగిందని, దీనివలన రాష్ట్ర ఆదాయం పెరిగి సంక్షేమ పథకాల అమలుకు వీలు కలిగిందన్నారు. కొత్తగా వచ్చిన వి బి జి రామ్ జి ఉపాధి చట్టం వలన రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం నిధులు ఉపాధి కూలీలకు వేతనాలు సమకూర్చాలి. పేద రాష్ట్రంలో నిధులు సమకూర్చలేక ఉపాధి పథకాన్ని నిర్వీర్యం అవుతుందనీ , కావున ఉపాధి చట్టాన్ని రక్షించుకో వడం కోసం అందరము కలిసి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. వామపక్షాల మద్దతు తో కాంగ్రెస్ గవర్నమెంట్ ఏర్పడి 2025లో గ్రామాల్లో వలస నివారణ కొరకు, ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించే లక్ష్యంతో ఈ పథకాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడం కోసం ప్రజలందరూ సంతకాలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు వై.ప్రసాద్, ఎన్.ప్రసాద్, పి.మజ్జి. వి.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం కోసం కిడ్నీ బాధితుడు వినతి



**సంతబొమ్మాళి, జనవరి 30 ప్రభాతవార్త :** సంతబొమ్మాళి మండలం నౌపడా గ్రామానికి చెందిన తామాడ ప్రసాద్‌బాబు కిడ్నీ వ్యాధితో బాధ పడుతున్నారు. శ్రీకాకుళంలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో డయాలసిస్ చికిత్స పొందుతున్నారు. తన రెండు కిడ్నీలు పాడవడంతో వైద్యులు తక్షణమే కిడ్నీ మార్పిడి చేయించుకోవాలని సూచించారు. కిడ్నీ మార్పిడికి 15 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడంతో, డబ్బులు లేక దిక్కు తోచని పరిస్థితిలో దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. దయచేసి దాతలు ముందుకు వచ్చి తమరికి తోచిన సహాయం చేయగలరని ప్రసాద్‌బాబు తల్లిదండ్రులు కోరుతున్నారు. వారికి సంబంధించిన వారి ఫోన్ పే నెంబర్ 7330753565. ఈ నెంబర్‌కు సహాయం అందించగలరని ఆయన కోరారు.

## బుడ్డివలస గ్రామానికి నిర్మించిన బీటీ రోడ్డు ప్రారంభోత్సవంలో కూన రవికుమార్



**సరుబుజ్జిలి, జనవరి 30 ప్రభాతవార్త:** మండలంలో చిన్న కాగితపల్లి పంచాయతీ పరిధిలోని బుడ్డివలస గ్రామంలో రూ.78 లక్షల వ్యయంతో, ఏఐబీ నిధులతో నిర్మించిన బీటీ రోడ్డును ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగానే నాణ్యమైన రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ బీటీ రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజల ఎన్నో సంవత్సరాల కలను నెరవేర్చామని రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారుతాయని, విద్య, వైద్యం, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ సంకల్పమని కూన రవికుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి ముఖ్య నాయకులు, ప్రభుత్వ అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై సమావేశం



**కంచిలి, జనవరి 30 ప్రభాతవార్త** కర్తలి గ్రామంలో 31 మహిళా సంఘాలతో ప్రకృతి వ్యవసాయం మీద ఐటీడీపి కంచిలి మండలం అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రేవతి ఐసీఆర్‌పి, హేమలత టీఐసీఆర్‌పీ, వివోఏ పార్వతి పాల్గొన్నారు.

## యువత ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు కావాలి



**పాతపట్నం, జనవరి 30 ప్రభాతవార్త:** స్థానిక మహేంద్ర డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ వరల్డ్ బ్యాంక్ సహాయంతో ఔత్సాహిక పారిశ్రామిక శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పరిశ్రమల సందర్శన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజగోపాల్ ఆచార్యులు, ట్రైనర్ బి.రవికుమార్ యువతీ, యువకులకు పరిశ్రమల యొక్క ముఖ్య ఉద్దేశంను మరియు పరిశ్రమలు స్థాపించుట ద్వారా నిరుద్యోగ సమస్య, పేదరిక నిర్మూలన వాటి యొక్క ముడి సరుకులు, వ్యాపార ప్రకటనలు, ఉత్పత్తుల యొక్క అమ్మకాలు మొదలగు అంశాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యా ప్రగతిలో అందరికీ చదవడం, రాయడం రావాలి



**సీతంపేట, జనవరి 30 ప్రభాతవార్త** విద్యా ప్రగతిలో భాగంగా గిరిజన విద్యార్థుల అందరికీ చదవడం రాయడం రావాలని ఐటిడిఏ ఉప విద్యాశాఖాధికారి పాలక నారాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం లబ్బ. గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఉద్దేశించి మాట్లాడుతూ టెన్త్ క్లాస్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించడానికి అవసరమైన సబ్జెక్టు వైస్ ప్రణాళిక తయారు చేసుకొని ఆ విధంగా విద్యార్థులకు బోధించినట్లయితే శత శాతం ఉత్తీర్ణత సాధించడానికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు. జి ఎఫ్ ఎల్ ఎన్ మూడో తరగతి నుంచి టెన్త్ క్లాస్ వరకు సక్రంగా అమలు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో రాములమ్మ. హెచ్‌ఎం కామేశ్వరరావు, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ నెయ్యి బాధ్యులను వెంటనే అరెస్ట్ చేయాలి- ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన



**ఆమదాలవలస, జనవరి 30 (ప్రభాతవార్త)** తిరుమల తిరుపతి తిరుమల లడ్డు తయారీలో కల్తీ నెయ్య బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలో వన్ వే జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుపతి లడ్డు ప్రసాదం తయారీలో 68.17 లక్షల కిలోలు కల్తీ నెయ్యి వినియోగించినట్లు సిట్ స్పష్టం చేసిందని తెలిపారు. ఈ కల్తీ నెయ్యి కారణంగా సుమారు 20 కోట్ల లడ్డు ప్రసాదాలు కలుషితమయ్యావని, ఇది కోట్లాదిమంది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే చర్యని ఎమ్మెల్యే రవికుమార్ విమర్శించారు. లడ్డులో వాడినది నెయ్యి కాదని, పామాయిల్, రసాయనాలు, జంతువుల కొవ్వుతో తయారుచేసిన సింథటిక్ గీ అని ఆరోపించారు. ఈ కల్తీ నెయ్యి కేసులో వైసీపీ పెద్దలు రూ.251 కోట్లు రూపాయలు అక్రమంగా వైకాపా నాయకులు తమ జేబుల్లో వేసుకున్నారని ఎమ్మెల్యే రవికుమార్ తీవ్రంగా విమర్శించారు. తిరుపతి లడ్డులో ఘోరానికి బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రవికుమార్ డిమాండ్ చేశారు. పవిత్రమైన దేవాలయాలు, ప్రసాదాలను కలుషితం చేసిన వారిని ప్రజలు ఎప్పటికీ క్షమించరని ఎమ్మెల్యే రవికుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా పార్టీ అధ్యక్షుడు మొదలవలస రమేష్, రాష్ట్ర కాలింగా కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, జనసేన మండల పార్టీ నాయకుడు వీరగొట్టపు బాలమురళి, బిజెపి నాయకులు పేడాడ సూరపనాయుడు, తమ్మినేని సుజాత, తెలుగు యువత అధ్యక్షుడు తమ్మినేని నాని, మాజీ వైస్ చైర్మన్ కె.వి రాజ్యలక్ష్మి, నూకరాజు, సనపల ఢిల్లేశ్వరరావు, చాపర విజయలక్ష్మి, గోండు రమణమూర్తి, బోయిన సునీత, ఎండ అప్పలనాయుడు, నియోజవర్గం టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పాల పోలమ్మ తల్లి ఆలయంలో కుంకుమ పూజలు



**సంతబొమ్మాళి, జనవరి 30 ప్రభాతవార్త** సంతబొమ్మాళి మండలం బోరుభద్రలో శ్రీ పాలపొలమ్మ తల్లి 6వ వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం బోరుభద్రలో కుంకుమ పూజలు 108 మంది మహిళలచే అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఉదయం అమ్మవారికి గ్రామస్తులు ముగ్రాటలు వేసి చీరలు చూపించే కార్యక్రమం జరిగింది. పూజలు చేసిన తరువాత ప్రతి ఇంటి నుండి వండిన పిండి వంటలు తల్లికి సమర్పించడం జరిగింది. చివరి రోజు మహాన్నదాన కార్యక్రమం అతి బారి స్థాయిలో జరుగుతుందని ప్రతి ఒక్కరు కార్యక్రమంలో పాల్గొని దేవి ఆశీర్వాదం పొందుతారని వినయపూర్వకంగా కోరుచున్నాం.

శ్రీకాకుళం వార్త



## శాంతి ఆయుధంగా పోరాడిన మహాత్ముడు



**కోటబొమ్మాళి, జనవరి 30 (ప్రభాతవార్త);** శాంతియుత పోరాటం ద్వారా బ్రిటిష్ వారి నుంచి స్వాతంత్రం సాధించిన మహాత్ముడు గాంధీజీ అని రోటరాక్ట్ క్లబ్ ప్రతినిధులు సకలభక్తుల శ్రీనివాస్, టిడిపి సీనియర్ నేత నౌగాపు నాగరాజు సంయుక్తంగా పేర్కొన్నారు. శుక్రవారం కోటబొమ్మాళిలో గాంధీజీ వర్ధంతి సందర్భంగా స్థానిక పాత బస్టాండ్ వద్ద గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోటబొమ్మాళి పట్టణ టిడిపి సీనియర్ నేత నౌగాపు నాగరాజు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా భారతదేశం నలుమూలల తిరిగి ప్రజా చైతన్యం తీసుకువచ్చిన గాంధీజీ ఆదర్శంగా తీసుకొని యువత నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఎటువంటి హింసకు తావు లేకుండా అహింస తోనే శాంతియుతంగా పోరాటం చేస్తూ బ్రిటిష్ వారిని గడగడలాడించిన వ్యక్తిగా గాంధీ మహాత్ముడు చరిత్రలో నిలిచారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తలగాపు ఝాన్సీ మెమోరియల్ వ్యవస్థాపకులు తలగాపు వెంకటరమణ, కొత్తమ్మ తల్లి దేవస్థానం పాలకమండలి మాజీ సభ్యులు కోరాడ రత్న సుబుద్ధి, సూరి మహేష్, సుసరాపు సూరిబాబు, శిరసాన శ్రీనివాసరావు, సకలభక్తులు త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## విషం తాగిన పోర్టు సూపర్ వైజర్



**సంతబొమ్మాళి, జనవరి 30 ప్రభాతవార్త** సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టులో సూపర్ వైజర్‌గా పని చేస్తున్న బోర మల్లేష్ అనే యువకుడు శుక్రవారం విషం తాగి ఆత్మహత్యకు పాలపడ్డాడు. నరసన్నపేట మండలం శివరాంపురం గ్రామానికి చెందిన బోర మల్లేష్ అనే యువకుడు విషం తాగి నౌపడలో శుక్రవారం పడి ఉన్నారు. వివరాల్లోకి వెళ్తే మూలపేట పోర్టులో సూపర్వైజర్‌గా పనిచేస్తున్న బోర మల్లేష్ విధులు ముగించుకుని వచ్చి పాయిజన్ తాగి నౌపడలో గిలగిలా కొట్టుకుంటున్నాడు. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఆశ పద్మ తక్షణమే 108కు కాల్ చేసి సమాచారం అందించారు. వెంటనే స్థానిక పీహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ పరిమళతోపాటు గోవిందపురం పీహెచ్సీ డాక్టర్ వినయ్ కుమార్, ఫార్మాసిస్ట్ సుబ్రమణ్యం కలిసి చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడనుండి శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. అయితే ఎందుకు పాయిజన్ తాగారన్నది కుటుంబ సభ్యులకు కూడా తెలియలేదు. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉంది.

## గ్రామీణ రహదారులకు అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన



**ఆమదాలవలస, జనవరి 30 (ప్రభాతవార్త) :** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రహదారులకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతిస్తుందని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం మండలంలో ఇసుకలపేట రోడ్డు, గొల్లపేట రహదారులకు ఒక కోటి పది లక్షల రూపాయలతో బీటీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఏ గ్రామానికి అయినా రోడ్లకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతిస్తుందని తెలిపారు. 2014లో టీడీపీ హయాంలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించామని అన్నారు. గత వైకాపా పాలనలో ఒక్క రోడ్డు కూడా వేయలేదని అన్నారు. ప్రజల ఇబ్బందులను తెలుసుకొని ప్రతి గ్రామానికి పక్కా ప్రణాళికతో సీసీ రహదారులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. నియోజవర్గంలో ఏ గ్రామంలో అయినా ఆయా గ్రామాలకు వెళ్లడానికి రహదారుల సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాళింగా కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, తెలుగు యువత అధ్యక్షుడు తమ్మినేని నాని, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుజాత, నూకరాజు, సనపల ఢిల్లీశ్వరరావు, జనసేన మండల పార్టీ నాయకుడు వీరగొట్టపు బాలమురళి, హనుమంతు బాలకృష్ణ, ఎండ అప్పలనాయుడు, గోండు రమణమూర్తి, శెట్టి పద్మ, నరసింగరావు, గురుగుబెల్లి మోహనరావు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొన్ని వార్డులకే నిధులు కేటాయింపా?..వాడివేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



**ఇచ్ఛాపురం, జనవరి 30 ప్రభాతవార్త:** మున్సిపాలిటీలో ప్రతిసారి కొన్ని వార్డులకే ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నారని వార్డుల మధ్య సమన్యాయం చూడడం లేదని ఎందుకు వివక్ష చూపుతున్నారని వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ మరియు అత్యవసర సమావేశాలు జరిగాయి. 57 లక్షల రూపాయల 15వ ఆర్థిక సంఘం నిధులతో కొన్ని వార్డులకే పనులు కేటాయించడంపై కౌన్సిలర్లు గువ్వాడ ప్రదీప్‌కుమార్, సుగ్గ ప్రేమ్‌కుమార్, బచ్చు జగన్, వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతి దివ్యలు అభ్యంతరం వ్యక్తం చేశారు.



దళిత వార్డులంటే నిధులు కేటాయింపు చూపడం లేదని గతంలో తెలుగుదేశం వార్డులకే నిధులు కేటాయించగా ప్రస్తుతం కూడా అదే వార్డులకు నిధులు కేటాయించి మిగతా వార్డుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని గువ్వాడ ప్రదీప్‌కుమార్ తీవ్ర వాగ్వివాదం చేశారు. అధికారుల తీరు పట్ల ధ్వజమెత్తారు. 11వ వార్డు కౌన్సిలర్ ఆశి లీలారాణి మాట్లాడుతూ గత నాలుగేళ్లలో కొన్ని వార్డులు అభివృద్ధి చెందగా ప్రస్తుతం తమ ప్రభుత్వం అధికారంలోకి రావడం వల్ల తెలుగుదేశం వార్డులకే కేటాయించడం తప్పేమిటని ఎదురు దాడికి దిగారు. అన్ని వార్డులకు సమానంగా నిధులు పంచితే ఏ వార్డులో కూడా ఒక్క రోడ్డు కాలువ పూర్తి కాదని కౌన్సిలర్ కాళ్ల దిలీప్ యాదవ్ అన్నారు. ఇదే విషయమై తెలుగుదేశం కౌన్సిలర్లు పత్రి తవిటయ్య, గేదెల శేఖర్, నారాయణ బెహరాలు వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లుపై వాగ్వివాదానికి దిగడంతో నిరసనల మధ్యే అంశాన్ని ఆమోదిస్తున్నట్లు చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి ప్రకటించారు. మున్సిపాలిటీలో 200 వీధి కుక్కలకు వ్యాక్సినేషన్ చేయుటకు 3.50లక్షల రూపాయలు నిధులు కేటాయిస్తూ కౌన్సిల్ ఆమోదించింది. దీనిపై 8 వార్డు కౌన్సిలర్ పల్లంటి మధుమూర్తి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా కుక్కల వ్యవహారంపై కోర్టులు కొన్ని సూచనలు చేశాయని ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కుక్కలకు షెల్టర్ ఏర్పాటు చేయాలని 3 ఎకరాల వరకు స్థలం కావల్సి ఉంటుందని కమిషనర్ రమేష్ చెప్పారు. కోతుల బెడదపై అటవీశాఖ అనుమతి తీసుకుని ఎందుకు పట్టుకోవడం లేదని వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, మధుమూర్తిలు ప్రశ్నించారు. పశువుల సంచారంపై పదే పదే ప్రశ్నిస్తున్నా చర్యలు తీసుకోవడం లేదని 6వ వార్డు కౌన్సిలర్ పరపటి మంజులత, వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణిలు నిలదీశారు. కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తుంటే రెట్టింపు కుక్కలు ఎలా పెరుగుతున్నాయని పరపటి మంజులత అధికారులను నిలదీశారు. 5లక్షల రూపాయలతో గుంతలు పూడ్చే బదులు కొత్త రోడ్డు నిర్మాణం జరపవచ్చునని కప్పిన గుంతలకే మళ్లీ నిధులు ఖర్చు చూపిస్తున్నారని కౌన్సిలర్ బచ్చుజగన్ ప్రశ్నించారు.

## పాతపట్నం సబ్ జైలును సందర్శించిన జూనియర్ సివిల్ జడ్జి వాణి

**పాతపట్నం, జనవరి 30 ప్రభాతవార్త:**



పాతపట్నం లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్‌పర్సన్, జూనియర్ సివిల్ జడ్జి ఎస్.వాణి సబ్ జైల్‌ను శుక్రవారం సందర్శించారు. జైల్లో ఉన్న ఖైదీలతో మాట్లాడి వారిలో ఎవరికైనా అడ్వకేట్ లేకపోతే గవర్నమెంట్ అడ్వకేట్‌ను నియమిస్తామని సూచించారు. ఖైదీల బేరక్‌లను, వాష్ రూమ్, స్టోర్ రూమ్‌ని పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీపి బిఈ సత్యనారాయణ, జైలు సూపరింటెండ్ ఉన్నారు. అనంతరం స్థానిక కోర్టు హాలులో పాతపట్నం బార్ అసోసియేషన్ న్యాయవాదులతో జడ్జి వాణి సమావేశం నిర్వహించారు. మార్చి 14వ తేదీన జరగనున్న లోక్ అదాలత్‌లో రాజీ పడదగ్గ సివిల్ మరియు క్రిమినల్ కేసులను రాజీ చేసుకునేలా కక్షిదారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిపి రఘునాదన్, బార్ ప్రెసిడెంట్ గేదెల సూర్యం, మెట్ట రామారావు,గొంటి రామ్మోహన్ రావు, పడ్డ అప్పల నాయుడు, ఇతర బార్ మెంబర్స్ పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ 78 వర్ధంతి ... నివాళులర్పించిన ఆర్యవైశ్య సంఘ సభ్యులు



ఎలమంచిలి జనవరి 30, ప్రభాతవార్త:

జాతిపిత మహాత్మా గాంధీ 70వ వర్ధంతి పురస్కరించుకొని పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డు వద్ద గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త, ఆర్యవైశ్య సంఘ సభ్యులు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం రావడానికి ఈరోజు మనం జీవించడానికి గల కారణం మహాత్మా గాంధీ అని ఆయన పోరాటమే దేశానికి స్వతంత్రం వచ్చిందని అన్నారు. ఆయన కలలను సాకారం చేసేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు కట్టుమూరి బసవరాజు, వాసవి కళ్యాణమండపం సంఘ అధ్యక్షుడు కట్ట శ్రీనివాస్, వైయస్సార్ నాయకులు పిల్లా త్రినాథ్, 15వ వార్డు కౌన్సిలర్ గణేష్, కట్టుమూరీ కిషోర్, కట్టా పెద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి నివాళులు అర్పించిన న్యాయవాదులు

అనకాపల్లి రూరల్ జనవరి 30 ప్రభాతవార్త



బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు గాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కోర్టు ఆవరణలో ఉన్న గాంధీజీ విగ్రహానికి నివాళులు అర్పించారు. సభ్యులందరూ కాసేపు మౌనం పాటించారు. పలువురు మాట్లాడుతూ దేశానికి మహాత్మా గాంధీ చేసిన సేవలను కొనియాడారు. అధ్యక్షులు పిల్లా హరి శ్రీనివాసరావు, సెక్రటరీ బంధం రమణ, ఉపాధ్యక్షులు సుంకర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పౌర సేవా సంఘం ఆధ్వర్యంలో గాంధీజీకి నివాళులు...



ఎలమంచిలి, జనవరి 30, ప్రభాతవార్త:

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల ఆవరణలో పూర్వ విద్యార్థులు, పౌర సేవా సంఘ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పౌర సేవా సంఘ అధ్యక్షుడు పుల్లా వెంకటరావు గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పుల్ల వెంకటరావు మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం రాడానికి గాంధీజీ స్వతంత్ర పోరాటంలో ఉద్యమంలో వారి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం రైల్వే స్టేషన్ రోడ్ లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన వాళ్ళు నడిపించారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి అప్పారావు, పాపారావు, పౌర సేవా సంఘ సభ్యులు సత్యారావు, సూరిబాబు, నరసింహమూర్తి, నాగేశ్వరరావు, బి ఏ రావు, అచ్చిబాబు, మూర్తి పాల్గొన్నారు.

## పెద్దపల్లి రిజర్వ్ అటవీ ప్రాంతం ప్రవేశం నిషేధం... అటవీ శాఖ అధికారులు

ఎలమంచిలి జనవరి 30 ప్రభాతవార్త:




మున్సిపాలిటీ పరిధిలోని పెద్దపల్లి శివారు ప్రజలు అటవీ ప్రాంతం లోనికి ఎటువంటి అనుమతులు లేవని అటవీశాఖ అనుమతి లేకుండా ఇతరులు వాహనములో అక్రమంగా ప్రవేశించిన అమలలో గల అటవీ చట్టం వన్యప్రాణి సంరక్షణ చట్టం నియమ నిబంధనలు ఉల్లంఘన గా తీవ్రమైన చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ అధికారులు తెలిపారు. రెండు రోజుల క్రితం పెద్దపల్లి రిజర్వాడ్వీ ప్రాంతం రహదారిని జెసిబి తోని అక్కడక్కడ తవ్వి వేశారు. ఈ ప్రాంతం గుండా ఎటువంటి వాహనములు వెళ్ళిన చర్యలు కఠినంగా ఉంటాయని అధికారులు తెలిపారు.

## పాఠశాలలను సందర్శించిన జిల్లా అకడమిక్ మోనిటరింగు బృందం



పాయకరావుపేట, జనవరి 30, ప్రభాతవార్త

మండలంలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు జిల్లా అకాడమిక్ మానిటరింగ్ బృందం ఆకస్మికంగా సందర్శించారు. జిల్లా అకడమిక్ ఫోరం సభ్యులు, కే నరేష్, ఆధ్వర్యంలో టీం సభ్యులు పరిశీలించారు పాఠశాలలో ముఖ్యంగా పదవ తరగతి వందరోజుల కార్యాచరణ ప్రణాళిక ఎలా అమలు జరుగుతుందో వారు పరిశీలించారు. రైజింగ్ స్టార్స్ షైనింగ్ స్టార్స్ల ప్రగతిని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు అందించారు. వ్రాత అంశాలను పరిశీలించారు.పదవతరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థులకు మెలకువలను తెలియజేశారు.విద్యార్థుల మూల్యాంకన సమాధాన పత్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.మధ్యాహ్న భోజన పథకం అమలు జరుగుతున్న తీరు చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలవిద్యాశాఖాధికారి రమేష్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.భవాని, జిల్లా అకడమిక్ ఫోరం సభ్యులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు,కోడి నానాజీ,రమేష్, రాజేష్, అబ్దుల్ ఖాదర్, మృత్యుంజయరావు,వై శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

## స్పర్శ లెప్రసిపై అవగాహన ర్యాలీ

గొలుగొండ జనవరి 30 ప్రభాతవార్త



శరీరంపై ఏర్పడే స్పర్శ లేని మచ్చలను సకాలంలో గుర్తించి వైద్యం పొందాలని వైద్యాధికారి డాక్టర్ శ్యామ్ కుమార్ అన్నారు. జాతీయ లేప్రసి దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. శరీరంపై ఏర్పడే కొన్ని రకాలైన మచ్చలు స్పర్శ కలిగి ఉండవని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమం జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు చర్మవ్యాధులపై గ్రామాల్లో అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఆరోగ్య శాఖ సిబ్బంది ద్వారా అవగాహన కార్యక్రమాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయించి స్పర్శ లేని మచ్చలు చర్మవ్యాధులపై పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో హెచ్ వి, స్టాఫ్ నర్స్ మలేరియా సూపర్వైజర్, ఏఎన్ఎంలు, ఇబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన హోంగార్డు కుటుంబానికి బాసట

### రూ.4.06 లక్షల ఆర్థిక సాయం అందజేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



అనకాపల్లి రూరల్ జనవరి 30 ప్రభాతవార్త

విధి నిర్వహణలో ఉంటూ అనారోగ్యంతో ప్రాణాలు కోల్పోయిన హోంగార్డు కుటుంబానికి తోటి సిబ్బంది అండగా నిలిచారు. నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన హోంగార్డు పంచద వెంకటరమణ కుటుంబాన్ని ఆదుకునేందుకు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా చొరవ తీసుకున్నారు. మృతుడి భార్య భవానికి రూ.4,06,535 నగదు చెక్కును ఎస్పీ తన కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు తమ ఒక రోజు డ్యూటీ అలవెన్స్ను స్వచ్ఛందంగా విరాళంగా ఇచ్చారు. తోటి సిబ్బంది ఆపదలో ఉన్నప్పుడు ఆదుకునే సంప్రదాయాన్ని పాటిస్తూ ఈ ఆర్థిక సహాయాన్ని సమకూర్చారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హోంగార్డులు విధి నిర్వహణలో మృతి చెందినా లేదా పదవీ విరమణ పొందినా వారి కుటుంబాలకు భరోసా కల్పించడం పోలీస్ శాఖ బాధ్యత అని పేర్కొన్నారు. తోటి ఉద్యోగులు చూపిన ఈ చొరవ అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు ఏవో సి.హెచ్.తిలక్ బాబు, జూనియర్ అసిస్టెంట్ టి.రమేష్ ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## నేడు ఉపమాక వెంకన్న ఆలయంలో వైకాపా ప్రత్యేక పూజలు

నక్కపల్లి, ప్రభాతవార్త



తిరుమల లడ్డూపై ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘోర అపచారాలు - పరిహార పూజలు అనే నినాదం పై మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు శనివారం నిర్వహిస్తున్నామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ పార్టీ శ్రేణులకు శుక్రవారం పిలుపునిచ్చారు. పాయకరావుపేట నియోజకవర్గం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తునలో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి నేతలు చేసిన నీచమైన విష ప్రచారం పూర్తిగా అసత్యమని కోర్టుకు సమర్పించిన చార్జీషీట్లో స్పష్టం చేయడం జరిగిందని చెప్పారు. కోర్టులో నిజాలు తెలిసినప్పటికీ ఇంకా అసత్య ప్రచారాలతో భక్తుల మనోభావాలను గాయపరుస్తున్నారని దేవుడు క్షమించడని రామకృష్ణ అన్నారు. ఈ నేపథ్యంలో దేవాలయం లో జరిగే పూజ కార్యక్రమానికి నియోజకవర్గంసమన్వయ కర్త, మాజీ ఎమ్ ఎల్ ఏ కంబాల జోగులు పాల్గొంటారని ఎంపీపీ, జడ్ పీటీసీలు, రాష్ట్ర, జిల్లా నియోజకవర్గ అనుబంధ సంఘాల నాయకులు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, సీనియర్ నాయకులు పాల్గొనాలని కోరారు.

## పదవతరగతిపై ప్రత్యేక దృష్టి: ఎంఈవో నరేష్



నక్కపల్లి, ప్రభాతవార్త

మార్చి నెలలో నిర్వహించబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధులను చేయడంలో మండలంలో ఉపాధ్యాయులు మరింత ప్రత్యేక దృష్టి స్తున్నారు దీనిలో భాగంగా శుక్రవారం దేవవరం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిర్వహించిన 100 రోజుల ప్రణాళిక గణిత పరీక్ష ను స్థానిక మండల విద్యాశాఖ అధికారి కె. నరేష్ పరిశీలించగా స్థానిక కేజీబీవీ ఉన్నత పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ సలీమా ఆధ్వర్యంలో నిర్వహించిన గణిత పరీక్షను సాయంత్రం ఐదు గంటలకు మండల అదనపు విద్యాశాఖ అధికారి రుత్తల నాగన్న దొర పరిశీలించారు. పరీక్షలకు అతి తక్కువ సమయం ఉండడంతో అధికారుల పరిశీలనలతో పాటు మెరుగైన ఫలితాల సాధన కోసం ఉపాధ్యాయులు మరింత కృషి చేస్తున్నారు. ప్రతిరోజు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు తరగతుల సమయంలో పాఠశాలలు సందర్శించి విద్యార్థుల ప్రగతిని పరిశీలించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు అధికారులు సమిష్టిగా పనిచేసే మంచి ఫలితాలు సాధించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు.

## ఘనంగా వాసవి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

చోడవరం, జనవరి 30, ప్రభాతవార్త



చోడవరంలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ 49వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటలకు నగర సంకీర్తన, అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, దేవాలయంలో ఉన్న దేవత మూర్తులకి విశిష్ట అలంకరణ, ప్రసాద వితరణ, సాయంత్రం అమ్మవారికి 49 కేజీల లాడు, 108 మంది భక్తులచే అందించబడిన సారి ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా నగరేశ్వర, కోనక కోమల జనార్ధన స్వామికి కళ్యాణ ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం వాసవి యూత్ క్లబ్, వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ అందరి సహకారంతో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం చైర్మన్ కలగర్ల శేషగిరిరావు, కార్యదర్శి పూసర్ల వెంకటరమణమూర్తి, క్యాబినెట్ సెక్రటరీ పసుమర్తి మల్లిక్, క్యాబినెట్ ట్రెజరర్ సత్యవరపు శ్రీనివాసరావు, ఆర్ చిన్న రాజలింగం గుప్తా,డిస్ట్రిక్ట్ ఇన్చార్జ్ కొల్లూరు మణికుమార్,ఆర్ ఎస్ నాలం మూర్తి, యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కేతవరపు రామకృష్ణ, సెక్రెటరీ పచ్చిగోళ్ళ నాగేశ్వరరావు, ట్రెజరర్ఆన్ హరికుమార్, వికేఎస్పి ఇంచార్జ్ బత్తుల శ్రీనివాసరావు,ఫాస్ట్ ప్రెసిడెంట్స్, డైరెక్టర్లు క్లబ్ మెంబర్స్, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం కమిటీ, మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## వాసవి యూత్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి వేడుకలు



చోడవరం, జనవరి 30, ప్రభాతవార్త:

గాంధీజీ వర్ధంతి సందర్భంగా చోడవరం వాసవి భవన్ (చిన్న సత్రం)లో గాంధీజీ వర్ధంతి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గవర్నర్ పూసర్ల వెంకటరమణమూర్తి పాల్గొనగా పసుమర్తి మల్లికార్జున రావు, ఆర్సి పెన్నం రాజా, జెడ్సి పూసర్ల కిరణ్, ప్రెసిడెంట్ కేతవరపు రామకృష్ణ, సెక్రటరీ పచ్చిగొల్ల నాగేశ్వరరావు, ట్రెజరర్ ఏం హరికుమార్, వైస్ ప్రెసిడెంట్ ఉప్పల కిరణ్, వీకేఎస్పి ఇన్చార్జ్ బత్తుల శ్రీనివాస్ డైరెక్టర్స్, పాస్ట్ ప్రెసిడెంట్, సభ్యులు పాల్గొన్నారు.

## చాగంటి కోటేశ్వరరావుని కలిసిన మంత్రి "అనిత"!

(నక్కపల్లి, ప్రభాతవార్త)



భారతీయ సనాతన ధర్మం, మతసామరస్యం, నైతిక విలువలపై సమాజాన్ని మేల్కొలిపే దిశగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు చేస్తున్న కృషి మరువలేనిదని హోం మంత్రి అనిత అన్నారు.శుక్రవారం విశాఖపట్నం లో ప్రభుత్వ సలహాదారు (నైతిక విలువలు), ఆధ్యాత్మిక ప్రవచన చక్రవర్తి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుని మంత్రి అనిత మర్యాదపూర్వకంగా కలిశారు. పాయక రావుపేట నియోజకవర్గ ప్రజలకు చాగంటి ప్రవచనాలు అందేలా చేయాలని, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉపమాక శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకోవాలని ఆయనను కోరారు. ఈ విన్నపానికి స్పందించిన చాగంటి కోటేశ్వరరావు, ఫిబ్రవరి నెలలో పాయకరావుపేట నియోజకవర్గానికి విచ్చేస్తానని హామీ ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని మంత్రి అనిత తెలిపారు. ఆధ్యాత్మిక ప్రవచనాల ద్వారా ప్రజల్లో నైతిక విలువలు మరింత బలపడతాయని ఆమె ఆకాంక్షించారు.

## దేశవ్యాప్త సమ్మెకు పిలుపు - రాంబిల్లి పరిధి పరిశ్రమలకు సిఐటియు నోటీసులు



(రాంబిల్లి జనవరి 30 ప్రభాతవార్త)

రాంబిల్లి మండలం ఎస్ ఈ జెడ్ పరిధిలో గల పరిశ్రమల యాజమాన్యాలకు సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దేవుడు నాయుడు మండల కన్వీనర్ చంద్ర రామకృష్ణ ఫిబ్రవరి12న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సమ్మె నోటీసులు అందించారు, ఈ సందర్భంగా దేవుడు నాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ను వెనక్కితీసుకోవాలని, కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని, పరిశ్రమలలో కార్మికులకు భద్రత రక్షణ కల్పించాలని, అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కాపాడాలని ఆయన కోరారు, వచ్చేనెల12న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

## జాబ్ మేళా సద్వినియోగపరచుకోండి

### 106 మంది ఎంపిక

చోడవరం, జనవరి 30, ప్రభాతవార్త




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం చోడవరం గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా వివిధ ట్రైనింగ్ కార్యక్రమాలు మెగా జాబ్ మేళాలను నిర్వహించటం వలన స్థానిక నిరుద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ స్థానికంగానే కాకుండా ఎక్కడ జాబ్ వస్తే అక్కడ జాయిన్ అయి ఆ ఆదాయంతో కుటుంబాన్ని తీర్చిదిద్దగలరని నిరుద్యోగ యువతీ యువకులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లేసెమెంట్ అధికారి శ్రీనివాస రావు మాట్లాడుతూ ఈరోజు జరిగిన జాబ్ మేళాకు సుమారుగా 11 ఎమ్మెన్సీ కంపెనీలు హాజరయ్యాయని, అలాగే 1100 ఖాళీలు వివిధ కంపెనీలో ఉన్నాయన్నారు. ఈ జాబ్ మేళాకు 10వ తరగతి నుండి పీజీ వరకు, అలాగే ఐటి డిప్లమో బీటెక్ బిబిఏ ఎంబిఏ బిఏ బీకాం బీఎస్సీకి సంబంధించి ప్రతి ఒక్క నిరుద్యోగి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానికంగా కానీ మరియు ఇతర ప్రదేశాల్లో కూడా ఉద్యోగ అవకాసం పొందినటువంటి వారు నియామకం పత్రం తీసుకున్న ప్రతి వ్యక్తి ఆ కంపెనీలో జాయిన్ అవ్వాలని,అది దూరమా దగ్గరని చూడకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. ఈ జాబ్ మేళలో 11 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనగా 265 మంది నిరోద్యోగ యువతీ, యువకులు హాజరువ్వగా వారిలో106 మంది వివిధ కంపెనీ లకు ఎంపికయ్యారు.ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతుల కష్టానికి ఊరట.. శారదా నదిపై పడవ ఏర్పాటు

(రాంబిల్లి జనవరి 30 ప్రభాతవార్త)



రాంబిల్లి మండలం మూలజంప గ్రామం లో రైతులు పొలాలకు వెళ్ళటానికి పడవను ఏర్పాటు చేస్తామని ఇరిగేషన్ ఏఈ శివాజీ అన్నారు, మూలజంప గ్రామ రైతులు సరదా నది అవతల ఉన్న పొలాలకు వెళ్లాలంటే సరైన సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నా రని పిజిఆర్ఎస్లో కోరగా ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ సూచనలు మేరకు ఏఈ వచ్చి సరదా నది వద్ద పరిశీలించి నదిని దాటడానికి సరైన సౌకర్యం లేని కారణంగా ప్రస్తుతానికి పడవను ఏర్పాటు చేస్తామని అనంతరం ఫుట్పాత్ బ్రిడ్జి సాధ్యసాధ్యాలని వివరిస్తూ రిపోర్ట్ తయారు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అల్లవరపు నాగేశ్వరరావు (బాబ్జి) యూనిట్ ఇంచార్జ్ అందుకూరి ప్రసాద్, గ్రామ సర్పంచ్ వేగి. అచ్చయ్య నాయుడు, టిడిపి నాయకులు వేగి రామ శంకరరావు మరియు కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## రైతులు అందరూ ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి : జెడిప ఆశాదేవి



(నక్కపల్లి, ప్రభాతవార్త)

రైతులందరూ ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలని జెడిఏ ఆశా దేవి కోరారు. శుక్రవారం మండలంలో పలు కార్యక్రమాలు పాల్గొన్నారు. నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్లో భాగముగా భారత ప్రభుత్వం ప్రారంభించిన రసాయన రహిత, సుస్థిర సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించే ఒక ముఖ్యమైన కేంద్ర ప్రాయోజిత పథకం. దీని ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం రసాయన ఎరువులు లేని వ్యవసాయాన్ని ప్రోత్సహించడం దీని ముఖ్య ఉద్దేశ్యము అని అందులో భాగముగా శుక్రవారం ఆర్ఎస్ కె సిబ్బందికి సహజ వ్యవసాయం సిబ్బంది (ఏపిసిఎన్ఎఫ్)కి సమీక్షా సమావేశంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించి ఆరోగ్య భద్రత పెంపొందించేలా చర్యలు చేయాలి అని ఆదేశించారు. ఈ మేరకు నక్కపల్లి మండలం కాగిత గ్రామంలో ఎస్హెచ్సి యాప్ ద్వారా మట్టి నమూనా సేకరణ మీద ఆర్ఎస్కె ( ప్రకృతి వ్యవసాయ సిబ్బంది) కి శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో జెడిఏ ఆశా దేవి మాట్లాడుతూ మట్టి నమూనా సేకరణకు గల ప్రాముఖ్యత అవసరాన్ని తెలియజేశారు. మొక్క పెరుగుదలకు కావలసిన 16 పోషకాలు భూమిలో ఎంతవరకు అందుతున్నాయో మట్టి నమూనా పరీక్ష ద్వారా తెలుసుకోవచ్చని తెలియజేశారు. వరి అయితే వి. ఆకారంలో 6-9 అంగుళాలు లోతన మరియు పండ్ల తోటలో అయితే 6లి3లి3 కొలత గల గుంతలను తవ్వి మట్టి నమూనాను నాలుగు భాగాలు చేసి 500 గ్రాములు సరాసరి మట్టి వచ్చేవరకు సేకరించాలని అన్నారు. రైతులకు ఈ-పంట ఈ కేవైసి, ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఏపీ ఎయిమ్స్ రైతుల నమోదు త్వరతగతిన చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, వ్యవసాయ సహాయ సంచాలకులు వసంత కుమారి, వ్యవసాయ అధికారి ఉమాప్రసాద్, వ్యవసాయ సహాయకులు ధనరాజు, ఆర్ ఎస్ కె సిబ్బంది ఏపీ సీ ఎన్ ఎఫ్ సిబ్బంది, రైతు కొండలరావు పాల్గొన్నారు.

## సీఐ మురళికి సెల్యూట్ చెప్పిన విద్యార్థినిలు

(నక్కపల్లి, ప్రభాతవార్త)



జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీలు చేస్తున్న సిఐ జూరెడ్డి మురళికి పరిమితి నుంచి ఎక్కువ మంది విద్యార్థులతో వెళుతున్న ఆటో కంటపడింది ఒక్కసారిగా సీఐ ఆటో ఆపి ముందుగా ఆటో డ్రైవర్ కు స్నేహపూర్వకంగా మాట్లాడి కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం రోడ్డు ప్రమాదాలు నివారణ విషయమై సిఐ జూరెడ్డి మురళి విద్యార్థినులతో కొంతసేపు ముఖాముఖిగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఇన్ని రోజులుగా జాతీయ రహదారిపై ప్రయాణం చేస్తున్న మమ్మల్ని ఎవరు కూడా నిలుపుదల చేసి ఇటువంటి విలువైన మాటలు చెప్పలేదని మీలాంటి ఆఫీసర్ మాలాంటి వారికి ఇటువంటి గొప్ప విషయాలు తెలియజేయడం పట్ల సంతోషంగా ఉందంటూ సెల్యూట్ చెప్పారు. ఆ సందర్భంలో ఆ విద్యార్థినిలతో మాట్లాడిన ఆయన చదువుల విషయంలో ఏ విధంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు అనేది వారికి అవగాహన కల్పించారు. మీరు జాతీయ రహదారిపై ప్రయాణం చేసేటప్పుడు మీ గ్రామంలో ఎటువంటి సమస్యలు ఎదురైనా మా పోలీసులు దృష్టికి తీసుకురావచ్చు అని వారికి సూచించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు ఎదగాలని ఆశీర్వదించారు. పరిమితుని మించి ఏమాత్రం కూడా వాహనంలో ఎవరిని ఎక్కించకూడదని ఇది చాలా ప్రమాదకరమని చెబుతూ ఆ సమయంలో వస్తున్న ట్రావెల్ బస్సును నిలుపుదల చేసి ఆటోలో నుంచి దించిన ఆ విద్యార్థినులను వారి గమ్యస్థానాలకు చేరే విధంగా ఏర్పాటు చేసి వారి ఇళ్లకు పంపించారు. ఈ విషయం అంత గమనించిన జాతీయ రహదారి ప్రయాణికులు పోలీసులు చేసిన పనితీరును చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఘనంగా కేశవ స్వామి కళ్యాణ మహోత్సవం



చోడవరం, జనవరి 30, ప్రభాతవార్త

చోడవరంలో గల పురాతన శ్రీదేవి భూదేవి సమేత శ్రీశ్రీశ్రీ కేశవస్వామి 753వ వార్షిక కళ్యాణోత్సవశీ గురువారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గురువారం స్వామి వారికి ప్రత్యేక పూజలు, నిత్య ఆరాధనలు, హోమంలు, బలిహరణ, తిరువీధి ఉత్సవాలు కోలాటాలతో నిర్వహించారు. అనంతరం కళ్యాణోత్సవం నిర్వహించారు. అర్ధరాత్రి వరకు జరిగిన ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తొలగించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం ఋగ్వేద పారాయణం, సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు. ఫిబ్రవరి నాలుగో తేదీ వరకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు.

## తహశీల్దార్ ఆర్.నరసింహమూర్తి సత్కారం

(నక్కపల్లి/ అడ్డరోడ్డు ,ప్రభాతవార్త)



అందరి ప్రశంసలు అందుకొని శనివారం పదవి విరమణ చేస్తున్న నక్కపల్లి మండల తహసిల్దార్ ఆర్. నరసింహమూర్తిని పూర్తిస్థాయిలో అభినందిస్తూ మీలాంటి అధికారి పదవి విరమణ చేయడం బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తూ మండలంలోని రాజయ్యపేట, బోయపాడు గ్రామాలకు చెందిన కూటమి నాయకులు మర్యాదపూర్వ కలిసి ఘనంగా సత్కరించారు. బాధ్యతలు నిర్వహించిన అప్పుడు నుండి నక్కపల్లి మండల ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ఎనలేని సేవలు అందించి కీర్తి ప్రతిష్టలు సంపాదించుకున్న మంచి మనిషి నిస్వార్ధపరుడు ఎన్. నరసింహమూర్తి అని కొనియాడారు. ఆయనను సత్కరించిన వారిలో ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, జనసేన పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పిక్కి కోదండరావు (బుజ్జి) సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు, యూనిట్ ఇంచార్జ్ వాసుపల్లి శివాజీ, మాజీ ఉపాధ్యక్షులు సిరిపల్లి అప్పలరాజు, పిక్కి దేముడు, పిక్కి చిన్నారి, కోవిరి వెంకటేష్, పిక్కి కిరణ్, వాసుపల్లి రాము, బొంది దార్ల, తండేల అప్పలరాజు, వాసుపల్లి అప్పలరాజు, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బాలికల హాస్టల్కు స్థలం పరిశీలన

గొలుగొండ జనవరి 30 ప్రభాతవార్త



ఏఎల్ పురంలో ప్రభుత్వం నిర్మించబోతున్న బాలికల హాస్టల్కు శుక్రవారం కేటాయించిన స్థలంలో హద్దులను నిర్దేశించారు. డిప్యూటీ తహసిల్దార్ వెంకటచైన్లు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ కి ఎదురుగా ఉన్న మాజీ మలేరియా శిక్షణ కేంద్రం స్థలంలో బాలికల హాస్టల్ నిర్మాణానికి గతంలోనే 33 సెంట్లు కేటాయించడం జరిగింది. ఈ స్థలంపై అప్పట్లోనే నివేదిక కూడా అందించినప్పటికీ మరొక మార్ సెల్తో కొలతలు నిర్వహించి 33 సెంట్లు తగిన హద్దులు నిర్దేశించినట్లు తెలిపారు. నివేదిక తయారు చేసి సంబంధిత శాఖ అధికారులకు అందజేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో సర్వేలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలను ఆదుకోవాలి : సిపిఎం కేంద్ర నాయకులు 'లోకనాథం'

(నక్కపల్లి, ప్రభాతవార్త)



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని, ఉపాధి కూలీలకు ఏడాదికి 200 రోజులు పని దినాలు కల్పించి, రోజుకు 600 కూలి చెల్లించాలని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని నక్కపల్లి మండలం గునుపూడి గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక, పేదల వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గ్రామీణ పేదలకు జీవనాధారంగా నిలుస్తున్నదని, అలాంటి చట్టాన్ని నిర్వీర్యం చేసేలా బడ్జెట్ కేటాయింపులు తగ్గించడం, పని దినాలు కల్పించకపోవడం అన్యాయమని ఆయన అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీల జీవన వ్యయం విపరీతంగా పెరిగిందని, అందువల్ల కనీసం రోజుకు 600 కూలి చెల్లించాల్సిందేనని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ ఆశయాలకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరుస్తోందని విమర్శించారు. గ్రామీణ నిరుద్యోగాన్ని నిర్మూలించాలంటే ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని, కూలీల హక్కుల కోసం సిపిఎం పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని లోకనాథం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మనబాల రాజేష్,నాయకులు అప్పారావు, జోగారావు, నాగేశ్వరరావు, శ్రీను రాజు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.